# ప్రజాభూమి

ఇది ప్రజల వెలుగు

Prajabhoomi Telugu Daily

www.prajabhoomi.com






అంగరంగ వైభవముగా శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామివారి రథోత్సవం..!


అనంతపురము | సంపుటి:02 | సంచిక:170 | బుధవారం | ఫిబ్రవరి 26, 2025 | ఎడిటర్: కె.పురుషోత్తమకుమార్ | పేజీలు :8 | వెల:రూ 5/-

published from Ananthapuramu, Eluru, Kadapa, Kakinada, Vijayawada, Circulated at AndhraPradesh & Telangana

# రాష్ట్ర పునర్ నిర్మాణమే మా లక్ష్యం

- మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం
- డబుల్ ఇంజిన్ సర్కార్ లేకుంటే రాష్ట్రాన్ని పునర్నిర్మాణం చేయలేమని భావించాం
- రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు
- సీఎం చంద్రబాబు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

రాష్ట్ర పునర్ నిర్మాణమే మా లక్ష్యం అని సీఎం చంద్రబాబు తెలిపారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా అసెంబ్లీలో సీఎం మాట్లాడారు. వైసీపీ సభ్యులకు సభను గౌరవించే సంస్కృతి లేదు. గత ఐదేళ్లలో ఆర్థిక వ్యవస్థ నిర్వీర్యం చేశారు. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామనడం విడ్డూరం అన్నారు. స్వార్థ ప్రయోజనాల కోసం మేము కూటమిగా ఏర్పడలేదు.. రాష్ట్ర ప్రయోజనాల కోసం అని తెలిపారు. గతంలో కౌరవ సభ.. ఇప్పుడు గౌరవ సభ అన్నారు సీఎం చంద్రబాబు. చిత్తశుద్దితో పని చేస్తాం.. ఇచ్చిన హామీలను నెరవేరుస్తామని తెలిపారు. 11 మంది వైసీపీ సభ్యులు.. సభలో కేవలం 11 నిమిషాలే ఉన్నారని తెలిపారు. అసెంబ్లీ అంటే దేవాలయంతో సమానం. ప్రతిపక్ష హోదా ఇస్తేనే అసెంబ్లీకి వస్తామన్న వ్యక్తిని నా రాజకీయ జీవితంలో చూడటం ఇదే మొదటిసారి అని తెలిపారు. రాష్ట్ర ప్రజల శ్రేయస్సు కోసమే కూటమి అన్నారు. డబుల్ ఇంజిన్ సర్కార్ తోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని తెలిపారు. . రాష్ట్రాభివృద్ధికి అన్ని విధాలుగా సహకరిస్తున్న కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేశారు.

మిగతా 2లో



# గవర్నర్ కి గౌరవం ఇవ్వని వ్యక్తులు సభలోకి అడుగుపెట్టకూడదు

- రాష్ట్రంలో ప్రతిపక్షం అనేది లేదు
- ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదు
- వైఎస్సార్సీపీని ఐదేళ్లు తట్టుకొని నిలబడిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్
- డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

గవర్నర్ కి గౌరవం ఇవ్వని వ్యక్తులు సభలోకి అడుగుపెట్టకూడదు అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ పేర్కొన్నారు. అసెంబ్లీలో మాట్లాడారు. ఎన్ని ఇబ్బందులు వచ్చినా కలిసే ఉంటామని స్పష్టం చేశారు. ప్రజా ప్రయోజనాలే మా ప్రాధాన్యం అన్నారు. శాసన సభ్యులు ప్రజలకు ఆదర్శంగా ఉండాలి. గొడవలు, బూతులకు పర్యాయ పదం వైసీపీ. వైసీపీ నేతలు అసెంబ్లీలోనే ఇలా ప్రవర్తిస్తే.. బయట ఇంకేలా ప్రవర్తిస్తారో..? అని ప్రశ్నించారు.200కి పైగా ఆలయాల ధ్వంసం గుర్తుకొచ్చింది. చంద్రబాబు అరెస్ట్ గుర్తుకొచ్చింది. వైసీపీ పాలనలో ఏపీ సంక్షోభంలో కూరుకుపోయింది. గత ప్రభుత్వంలో శాంతి భద్రతలు క్షీణించాయి. కూటమి ప్రభుత్వం సీసీ రోడ్లు నిర్మించామని తెలిపారు. పదిహేనేళ్ల పాటు కలిసే అధికారంలో ఉంటామని తెలిపారు. ప్రతిపక్ష హోదా కావాలని జర్మనీ వెళ్లాలని సూచించారు. ప్రజలకు మాట ఇస్తున్నాం.. 15 ఏళ్లు ఎన్డీఏ పాలన ఉంటుందని తెలిపారు. మేము కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్టే అని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ తెలిపారు . శాసనసభ్యులు పౌరులకు ఆదర్శంగా ఉండాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. గవర్నర్ ప్రసంగిస్తుంటే వైఎస్సార్సీపీ నేతలు అలా ప్రవర్తించవచ్చా? అని ప్రశ్నించారు. ఆ పార్టీ నాయకులు గొడవ, బూతులకు పర్యాయపదాలుగా మారారని విమర్శించారు. చట్టాలు చేయాల్సిన వాళ్లే నియమాలు ఉల్లంఘిస్తే ఎలా అని నిలదీశారు. అసెంబ్లీలో వైఎస్సార్సీపీ విధ్వంసం చూస్తే వివేకా హత్యే గుర్తొచ్చిందని వ్యాఖ్యానించారు.వైఎస్సార్సీపీని ఐదేళ్లు తట్టుకొని నిలబడిన చంద్రబాబుకు హ్యాట్సాఫ్ అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు.

మిగతా 2లో



# జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

- చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంపై దాడి కేసులపై సుప్రీం విచారణ
- జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకుముందస్తు బెయిల్ మంజూరు
- దేశం దాటి పోవద్దని సుప్రీంకోర్టు ఆదేశాలు

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

సీఎం చంద్రబాబు నివాసం, టీడీపీ కేంద్ర కార్యాలయంలపై దాడి కేసులపై సుప్రీంకోర్టులో విచారణ జరిగింది. వైసీపీ నేతలు జోగి రమేశ్, దేవినేని అవినాశ్ సహా 20 మంది దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై సుప్రీం విచారించింది. వీరందరికీ సుప్రీం ధర్మాసనం ముందస్తు బెయిల్ మంజూరు చేసింది. పోలీసుల దర్యాప్తుకు సహకరించాలని, దేశం విడిచి వెళ్లవద్దని రమేశ్, అవినాశ్ లను ఆదేశించింది. వాదనల సందర్భంగా ప్రభుత్వం తరపు న్యాయవాది తన వాదనలు వినిపిస్తూ... నిందితులు మూడేళ్లుగా ముందస్తు బెయిల్ కానీ, బెయిల్ కానీ కోరలేదని... ఏపీలో ప్రభుత్వం మారిన తర్వాతే కోర్టు మెట్లు ఎక్కారని తెలిపారు. ప్రభుత్వం మారడంతో తమ తప్పు బయట పడుతుందనే ఉద్దేశంతోనే కోర్టును ఆశ్రయించారని చెప్పారు.

మిగతా 2లో

- సవాళ్లు, ప్రతిసవాళ్లతో వాడీవేడీ చర్చ
- వీసీలను ప్రభుత్వం బెదిరించి రాజీనామా చేయించారని వైఎస్సార్సీపీ సభ్యుల ఆరోపణ
- వైఎస్సార్సీపీకి సవాల్ విసిరిన మంత్రి నారా లోకేశ్



- రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా మద్దతు ఇస్తున్నాం
- స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తెచ్చుకున్నాం

# మండలిలో వైసీపీ Vs కూటమి

- అమరావతి, పోలవరం ప్రాజెక్టులకు నిధులు సాధించాం
- శాసనమండలిలో వైసిపి సభ్యుల వ్యాఖ్యలకు లోకేశ్ సమాధానం

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-


రాష్ట్ర ప్రయోజనాల కోసం బేషరతుగా చంద్రబాబు, పవన్ కళ్యాణ్ కేంద్రానికి మద్దతు ఇస్తున్నారని రాష్ట్ర విద్య, ఐటి, ఎలక్ట్రానిక్స్ శాఖల మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు. గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు చెప్పే తీర్మానంపై ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి చేసిన వ్యాఖ్యలకు మంత్రి నారా లోకేష్ తీవ్రంగా అభ్యంతరం వ్యక్తంచేస్తూ... మేం పదవులు అడగలేదు, రాష్ట్రాన్ని కాపాడా లని మాత్రమే కోరాం. విశాఖ ఉక్కు పరిరక్షణకు రూ.13వేల కోట్లు తెచ్చాం, స్టీల్ ప్లాంట్ ను కాపాడుకున్నాం, రైల్వే జోన్ తీసుకువచ్చాం, పోలవరం, అమరావతికి నిధులు తెచ్చాం, పోలవరాన్ని గాలికివదిలేస్తే నిధులు తెచ్చాం, ఇదీ మా చిత్తశుద్ధి. ఇప్పుడు డబుల్ ఇంజన్ సర్కార్ వచ్చింది, కేంద్ర ప్రభుత్వ సహకారం ఎపికి చాలా అవసరం. మేం అన్ కండీషనల్ గా ఎన్ డిఎలో చేరాం. అయిదేళ్లలో మీరు తీసుకురాలేని నిధులు మేం 9నెలల్లో తెచ్చాం. రాష్ట్ర సర్వతో ముఖాభివృద్ధికి చిత్తశుద్ధితో కృషిచేస్తున్నామని మంత్రి లోకేష్ స్పష్టంచేశారు. కూటమి ప్రభుత్వం వచ్చాక 6.5లక్షల కోట్లపెట్టుబడులు పెట్టడా నికి ఒప్పందాలు కుదుర్చుకున్నాం, ప్రాజెక్టులు గ్రౌండ్ అవుతున్నాయి. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు వచ్చేసరికి రెండు,మూడు సంవ త్సరాలు పడుతుంది. ఉద్యోగావకాశాలు కల్పించామని మాత్రమే మేం చెప్పాం, ఉద్యో గాలి చ్చామని ఇచ్చామని మేం చెప్పలేదని వివరణ ఇచ్చారు. దళితుల గొంతు నొక్కుతున్నారని వైసిపి సభ్యులు చేసిన ఆరోపణలకు మంత్రి లోకేష్ తీవ్రం గా స్పందిస్తూ... దళితుల పై దాడులు చేసింది ఎవరో, చంపి డోర్ డెలివరీలు చేసిన వారు ఎవరో ప్రజలందరికీ తెలుసునని లోకేష్ అన్నారు.

శాసన మండలిలో ఎన్డీఏ, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. ఎన్నికల హామీలు, ఉద్యోగాలపై, వీసీల నియామకాలపై పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. తొలుత మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చను ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రారంభించారు.శాసనమండలిలో ఎన్నికల హామీలపై చర్చకు వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి చైర్మన్ మోషేను రాజు తెలిపారు. తరువాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలిలో చర్చ జరిగింది. టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు మండలిలో చర్చ ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అసత్యాలే చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలు చేశారు. వరుదు కల్యాణి వ్యాఖ్యలను మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు.

2లో

# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ గా హైదరాబాద్

తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి



ప్రజాభూమిప్రతినిధి,హైదరాబాద్:-

గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. మంగళవారం హైదరాబాద్ వేదికగా బయో ఆసియా సదస్సు-2025 ను నిర్వహించారు. ఈ సదస్సును సిఎం రేవంత్ ప్రారంభించారు. వేదికపై సిఎం రేవంత్ మాట్లాడుతూ .... గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్‌గా హైదరాబాద్ మారిందన్నారు. ఈ రంగానికి సంబంధించి నగరంలో గొప్ప నిపుణులున్నారన్నారు. హైదరాబాద్‌లో ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ రాబోతున్నాయని.. భారత్‌లోనే అతిపెద్ద ఎలక్ట్రిక్ వాహనాల కేంద్రంగా నగరం మారిందన్నారు. హైదరాబాద్‌ను సరికొత్త ఆవిష్కరణల కేంద్రంగా మారుస్తామన్నారు. రాష్ట్రాన్ని 1 ట్రిలియన్ ఎకానమీగా మార్చాలనేదే ప్రభుత్వ లక్ష్యమని చెప్పారు. హైదరాబాద్ శివారు ప్రాంతాల్లో మౌలిక వసతులు కల్పిస్తున్నామన్నారు. లైఫ్ సైన్సెస్ రంగంలో క్వీన్స్ లాండ్ యూనివర్సిటీకి మంచి పేరుందని చెప్పారు. విదేశీ వర్సిటీల నిపుణులు.. ఫార్మా రంగం అభివృద్ధికి ఎంతో కృషి చేస్తున్నారని తెలిపారు. ఫార్మా రంగం అభివృద్ధి కోసం తెలంగాణ ప్రభుత్వం ఎంఎస్ఎంఈలను ప్రోత్సహిస్తోందన్నారు. ఏఐ, క్వాంటమ్, రోబోటిక్స్ సాయంతో వైద్య రంగం రూపురేఖలు మారుతున్నాయని వెల్లడించారు. ఇక్కడి ఎకో సిస్టమ్ అంతర్జాతీయ కంపెనీలను ఆహ్వానిస్తోందన్నారు. తమ ప్రభుత్వ విధానాలు చూసి అంతర్జాతీయ కంపెనీలు వస్తున్నాయని అన్నారు.

మిగతా 2లో

1984 సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో

# కాంగ్రెస్ నేత సజ్జన్ కుమార్ కు జీవితఖైదు



న్యూఢిల్లీ:దేశ రాజధాని దిల్లీలో 1984లో జరిగిన సిక్కు వ్యతిరేక అల్లర్ల కేసులో ఢిల్లీలోని ఓ కోర్టు మంగళవారం సంచలన తీర్పును వెలువరించింది. ఆ మారణకాండ సందర్భంగా జరిగిన ఓ హత్య కేసులో ఈనెల (ఫిబ్రవరి) 12వ తేదీనే దోషిగా తేలిన కాంగ్రెస్ మాజీ ఎంపీ సజ్జన్ కుమార్‌కు జీవిత ఖైదు శిక్షను విధించింది. స్పెషల్ జడ్జి కావేరీ బవేజా ఈమేరకు తీర్పు ఇచ్చారు. అయితే సజ్జన్ కుమార్ వయోభారం, ఆరోగ్య సమస్యలను ఎదుర్కొంటున్నందున, ఆయనకు మరణశిక్షకు బదులుగా జీవితఖైదు శిక్షను విధించినట్లు దిల్లీ కోర్టు వెల్లడించింది."సజ్జన్ కుమార్ చేసిన నేరాలు నిస్సందేహంగా క్రూరమైనవే. ఖండించదగినవే. అయితే సజ్జన్ వయసు ఇప్పుడు 80 ఏళ్లు. ఆయనకు ఆరోగ్య సమస్యలు ఉన్నాయి. అందుకే మరణశిక్షకు బదులుగా జీవిత ఖైదును విధించాల్సి వచ్చింది" అని కోర్టు ధర్మాసనం తెలిపింది. ఢిల్లీలో 1984 నవంబరు 1న జస్వంత్ సింగ్ అనే వ్యక్తితో పాటు, అతడి కుమారుడు తరుణ్ దీప్‌సింగ్ హత్య జరిగింది. ఇందులో సజ్జన్ కుమార్ ప్రమేయం ఉందని విచారణలో తేలింది. ప్రస్తుతం ఢిల్లీలోని తిహాడ్ జైలులో ఆయన ఉన్నారు. ఈనెల 12న సజ్జన్‌ను దోషిగా నిర్ధరించిన వెంటనే తిహాడ్ జైలుకు ఢిల్లీ కోర్టు కీలక ఆదేశాలు ఇచ్చింది.

మిగతా 2లో

ప్రజాభూమి

## జోగి రమేశ్, దేవినేని అవినాశ్ లకు సుప్రీంకోర్టులో భారీ ఊరట

మొదటిపేజీ తరువాయి

జెడ్ ప్లస్ సెక్యూరిటీ ఉన్న చంద్రబాబు ఇంటిపై దాడి చేయడమే కాక, ఆయనపై ఎస్సీ, ఎస్టీ కేసు పెట్టించారని తెలిపారు. టీడీపీ కార్యాలయంపై దాడి కేసులో అవినాశ్ ప్రధాన సూత్రధారి, పాత్రధారి అని చెప్పారు. అవినాశ్ దర్యాప్తుకు సహకరించడం లేదని తెలిపారు. ఈ సందర్భంగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. మూడేళ్లుగా దర్యాప్తు చేయకుండా తాత్సారం చేశారని... తద్వారా క్రిమినల్ ప్రొసీజర్ కోడ్ ను ఉల్లంఘించారని వ్యాఖ్యానించింది. హైకోర్టు ఉత్తర్వులను సవాల్ చేస్తూ నిందితులు పిటిషన్లు దాఖలు చేశారని... అయితే, ఇందులో కల్పించుకోవడానికి తమకు ఎలాంటి కారణాలు కనిపించడం లేదని చెప్పింది. నిందితులకు ముందస్తు బెయిల్ మంజూరు చేస్తూ... దర్యాప్తుకు సహకరించాలని ఆదేశించింది.

# రాష్ట్ర పునర్ నిర్మాణమే మా లక్ష్యం : సీఎం చంద్రబాబు

మొదటిపేజీ తరువాయి

వెంటిలేటర్‌పై ఉన్న ఆంధ్రప్రదేశ్‌ను ఇప్పుడిప్పుడే బయటకు తెస్తున్నామని వ్యాఖ్యానించారు. 'మే నెలలో తల్లికి వందనం పథకం అమలు చేస్తాం. ఎంత మంది పిల్లలున్నా తల్లికి వందనం ఇస్తాం. త్వరలో రైతు భరోసా అమలు చేయనున్నాం. రైతు భరోసా కింద కేంద్రం, రాష్ట్రం కలిసి రూ.20,000లు ఇస్తాం. మత్స్యకారులకు ఇచ్చిన హామీ మేరకు రూ.20,000లు అందిస్తాం. అభివృద్ధి చేస్తే ఆదాయం పెరుగుతుంది. పెరిగిన ఆదాయాన్ని ప్రజల సంక్షేమం కోసం వినియోగిస్తాం. వచ్చే ఏడాది 16,384 టీచర్ పోస్టులు భర్తీ చేస్తాం' అని చంద్రబాబు తెలిపారు.గత ప్రభుత్వం కేంద్ర పథకాలకు మ్యాచింగ్ గ్రాంట్ ఇవ్వలేదని చంద్రబాబు పేర్కొన్నారు. కేంద్ర పథకాలకు ఇచ్చిన గ్రాంట్‌ను కూడా వైఎస్సార్సీపీ వాడేసిందని ఆరోపించారు. జల్‌జీవన్ కోసం రూ.80,000ల కోట్లు కావాల్సి ఉంటే అప్పటి సర్కార్ కేవలం రూ.20,000ల కోట్లు అడిగిందని విమర్శించారు. అందరూ గర్వపడేలా రాజధాని నిర్మిస్తామని స్పష్టం చేశారు. పేదరికం లేని సమాజాన్ని తయారు చేయడమే తమ లక్ష్యమని చంద్రబాబు వెల్లడించారు.

# గవర్నర్ కి గౌరవం ఇవ్వని వ్యక్తులు సభలోకి అడుగుపెట్టకూడదు

మొదటిపేజీ తరువాయి

ఆ పార్టీ నేతలు అసెంబ్లీలోనే ఇలా ప్రవర్తిస్తే బయట ఇంకెలా ప్రవర్తిస్తారోనని ప్రశ్నించారు. తమ ప్రభుత్వం మినిమం గవర్నమెంట్ మ్యాక్సిమం గవర్నెన్స్ అని తెలిపారు. గవర్నర్ సందేశాన్ని వైఎస్సార్సీపీ నాయకులు బాయ్‌కాట్ చేయడం దురదృష్టకరమన్నారు. వారు ఇబ్బంది పెడుతున్నా గవర్నర్ విజయవంతంగా ప్రసంగం పూర్తిచేశారని అందుకు ఆయనకు ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు చెప్పారు.'గత ప్రభుత్వంలో అటవీశాఖ మంత్రి 77 ఎకరాల అటవీభూమి ఆక్రమించారు. రాష్ట్రంలో ఎర్రచందనం కొట్టి తరలిస్తుంటే కర్ణాటక అటవీ అధికారులు పట్టుకొన్నారు. కర్ణాటక అధికారులు పట్టుకొన్న ఎర్రచందనం వేల వేస్తే వారికి రూ.185 కోట్లు వచ్చింది. పొలంగూడ గిరిజన గ్రామానికి రోడ్డు వేయడం వల్ల డోలి మోతలు తప్పాయి. అక్కడికి అంబులెన్స్‌లు వెళ్లి ప్రాణాలు కాపాడుతున్నాయి. సీఎం కృషి వల్లే విశాఖ ఉక్కు పరిశ్రమను రక్షించుకున్నాం. గత ప్రభుత్వం విశాఖ స్టీల్ ప్లాంట్‌లో ప్లాట్లు వేసేందుకు సిద్ధపడింది' అని పవన్ కల్యాణ్ వ్యాఖ్యానించారు. సంకీర్ణ ప్రభుత్వం సవాళ్లతో కూడుకున్నదని పవన్ కల్యాణ్ అన్నారు. ఎన్ని సమస్యలున్నా ప్రజల కోసం కలిసే ఉంటామని స్పష్టంచేశారు. తాము కలిసి లేకుంటే ప్రజలకు ద్రోహం చేసినట్లేనని చెప్పారు. తమను అగౌరవపరిచేలా మాట్లాడినా కలిసే ఉండనున్నట్లు తెలిపారు. 15 ఏళ్లపాటు కలిసే అధికారంలో ఉంటామని వివరించారు. ఏపీలో ప్రతిపక్షం అనేది లేదని ప్రజలు ఆ అవకాశం ఇవ్వలేదని పేర్కొన్నారు. ప్రాణం ఉన్నంతవరకు రాష్ట్రాభివృద్ధికి కట్టుబడి ఉన్నామని పవన్ కల్యాణ్ వెల్లడించారు.

# గ్లోబల్ లైఫ్ సైన్సెస్ హబ్ గా హైదరాబాద్



మొదటిపేజీ తరువాయి

దేశంలోనే ఎక్కువ పెట్టుబడులు ఆకర్షించే రాష్ట్రంగా తెలంగాణ మారిందని చెప్పారు. ఉద్యోగాలు, ఉపాధి కల్పనలో మిగతా రాష్ట్రాలకంటే ముందున్నామన్నారు. హైదరాబాద్‌కు వచ్చే కంపెనీల ద్వారా 5 లక్షల ఉద్యోగాలు వస్తున్నాయని సీఎం రేవంత్ రెడ్డి తెలిపారు.

## ఏపీలోని నౌకాశ్రయాన్ని కలిసేలా రోడ్డు మార్గాలు

ఆంధ్రప్రదేశ్ నౌకాశ్రయాన్ని ప్రత్యేక రైలు, రోడ్డు మార్గాలతో అనుసంధానం చేయడానికి చర్యలు తీసుకుంటున్నట్లు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెల్లడించారు.హైదరాబాద్ ప్రపంచ స్థాయిలో ఫార్మా, హెల్త్ కేర్, లైఫ్ సైన్సెస్, బయోటెక్ పరిశ్రమలకు కేంద్రంగా మారిందని సీఎం అన్నారు. నగరంలో ఇప్పటికే పలు ప్రముఖ కంపెనీలు కార్యకలాపాలు నిర్వహిస్తున్నాయని, కొత్తగా మరిన్ని పెట్టుబడులు రాబోతున్నాయని తెలిపారు. జీనోమ్ వ్యాలీ, ఫార్మా సిటీ, గ్రీన్ ఇండస్ట్రియల్ పార్క్ వంటి ప్రాజెక్టులు వేగంగా అభివృద్ధి చెందుతున్నాయని పేర్కొన్నారు.తెలంగాణ పెట్టుబడుల ఆకర్షణలో దేశంలో నెంబర్ వన్‌గా నిలుస్తోందని రేవంత్ రెడ్డి తెలిపారు.

గత ఏడాది లైఫ్ సైన్సెస్ రంగంలో రూ.40 వేల కోట్లకు పైగా పెట్టుబడులు వచ్చాయని, మొత్తం 150కి పైగా ప్రాజెక్టుల్లో పెట్టుబడులు ప్రవేశించాయని వివరించారు.దావోస్ వేదికగా రాష్ట్ర ప్రభుత్వం రూ.1.8 లక్షల కోట్ల పెట్టుబడులను సమకూర్చిందని, తద్వారా 50,000 కొత్త ఉద్యోగాలు ఏర్పడనున్నాయని సీఎం వెల్లడించారు. హైదరాబాద్ లోని ఫ్యూచర్ సిటీ, ఏఐ సిటీ వంటి భారీ ప్రాజెక్టుల ద్వారా ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ దిశగా అడుగులు వేస్తున్నామని తెలిపారు.తెలంగాణ ప్రభుత్వం పరిశోధనలను ప్రోత్సహిస్తూ ప్రపంచ స్థాయి సాంకేతిక నిపుణులను, ఇంజినీర్లను తయారు చేయడానికి ప్రణాళికలు రూపొందిస్తున్నదని సీఎం వివరించారు. ఏఐ, ఫార్మా, బయోటెక్నాలజీ వంటి రంగాల్లో పరిశోధనల దిశగా వేగంగా అభివృద్ధి జరుగుతోందన్నారు.హైదరాబాద్ పరిధిలోని ఓఆర్ఆర్ (ఔటర్ రింగ్ రోడ్) నుంచి ఆర్ఆర్ఆర్ (రీజనల్ రింగ్ రోడ్) వరకు అనుసంధానిస్తూ భారీ మౌలిక వసతులను అభివృద్ధి చేస్తున్నట్లు సీఎం వెల్లడించారు.

రేడియల్ రోడ్ల నిర్మాణం, ఫార్మా గ్రామాల అభివృద్ధి, మెగా డ్రై పోర్ట్ స్థాపన తదితర ప్రాజెక్టులు రాష్ట్రాన్ని దేశంలోనే అతిపెద్ద తయారీ కేంద్రంగా మార్చనున్నాయని తెలిపారు.పర్యావరణ పరిరక్షణలో భాగంగా తెలంగాణ ఆర్టీసీకి 3,000 ఎలక్ట్రిక్ బస్సులను తీసుకురాబోతున్నట్లు సీఎం తెలిపారు. దేశవ్యాప్తంగా హైదరాబాద్ ఎలక్ట్రిక్ వాహన రాజధానిగా మారుతోందని, రాష్ట్రంలో ఎలక్ట్రిక్ వాహన పరిశ్రమ వేగంగా అభివృద్ధి చెందుతోందని వివరించారు.తెలంగాణ ప్రపంచ స్థాయి పెట్టుబడులను ఆకర్షిస్తూ, సాంకేతిక నిపుణులను తయారు చేస్తూ, లైఫ్ సైన్సెస్, ఫార్మా, ఏఐ రంగాల్లో అగ్రగామిగా మారుతున్నదని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం తీసుకుంటున్న చర్యలు తెలంగాణను భారతదేశంలో అతిపెద్ద పరిశ్రమా హబ్‌గా మారుస్తాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు.

# మండలిలో కూటమి Vs వైఎస్సార్సీపీ

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-

శాసనమండలిలో ఎన్డీఏ, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాడీవేడీ చర్చ జరిగింది. ఎన్నికల హామీలు, ఉద్యోగాలపై, వీసీల నియామకాలపై పరస్పరం విమర్శలు గుప్పించుకున్నారు. తొలుత మండలిలో గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాల తీర్మానంపై చర్చను ఎమ్మెల్సీ బీటీ నాయుడు ప్రారంభించారు.శాసనమండలిలో ఎన్నికల హామీలపై చర్చకు వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానం ప్రవేశపెట్టింది. వైఎస్సార్సీపీ వాయిదా తీర్మానాన్ని తిరస్కరిస్తున్నట్లు మండలి ఛైర్మన్ మోషేను రాజు తెలిపారు.

తరువాత గవర్నర్ ప్రసంగంపై ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై మండలిలో చర్చ జరిగింది. టీడీపీ ఎమ్మెల్సీ బీటీ నాయుడు మండలిలో చర్చ ప్రారంభించారు. గవర్నర్ ప్రసంగంలో అన్నీ అసత్యాలే చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణి ఆరోపణలు చేశారు. వరుదు కల్యాణి వ్యాఖ్యలను మంత్రి నారా లోకేశ్ తీవ్రంగా అభ్యంతరం తెలిపారు.రాష్ట్రంలో దళితులపై దాడులు చేసింది ఎవరో అందరికీ తెలుసని ఎద్దేవా చేశారు. గత ప్రభుత్వంలో ఓ ఎమ్మెల్సీ దళితులకు గుండు కొట్టించారని, మరొక ఎమ్మెల్సీ శవాన్ని డోర్ డెలివరీ చేశారని ఆరోపించారు. దళితుల పట్ల దారుణాలు చేసిన వారంతా కౌన్సిల్‌లోనే ఉన్నారని మండిపడ్డారు. గత ప్రభుత్వ విధానం వల్ల రాష్ట్ర ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని స్పష్టం చేశారు.

బెదిరించలేదు: ఏపీపీఎస్సీ ఛైర్మన్‌ను బెదిరించారంటూ వరుదు కల్యాణి చేసిన అవాస్తవ స్టేట్‌మెంట్‌ను వెనక్కి తీసుకోవాలని లోకేశ్ కోరారు. సభ్యురాలి వ్యాఖ్యలను రికార్డుల నుంచి తొలగించాలని డిమాండ్ చేశారు.

వైఎస్సార్సీపీ సభ్యురాలు వరుదు కల్యాణి ఎగతాళిగా మాట్లాడటం సరైంది కాదన్న లోకేశ్, గత ఐదేళ్లతో వైఎస్సార్సీపీ తీసుకురాలేని నిధులను 5 నెల్లలోనే తీసుకువచ్చామని వెల్లడించారు. రాష్ట్రంలో ఉన్న వాలంటీర్లతో రాజీనామా చేయించింది వైఎస్సార్సీపీ సర్కారే అని, ఇప్పుడు మాపై నిందలు మోపడం సరైంది కాదని నారా లోకేశ్ అన్నారు.

గత వైఎస్సార్సీపీ పాలనలో రెవెన్యూ వ్యవస్థ ధ్వంసమైందని, రీసర్వే పేరుతో రికార్డులు తారుమారు చేసి తగాదాలు సృష్టించారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు ఆరోపించారు. వైఎస్సార్సీపీ ప్రభుత్వం గత ఐదేళ్లలో 10 లక్షల కోట్లు అప్పులు చేసిందని, నిధులన్నీ దారి మళ్లించి వైఎస్సార్సీపీ నేతల జల్సాలకు వెచ్చించారని మండిపడ్డారు. ధ్వంసమైన వ్యవస్థలను కూటమి ప్రభుత్వం సరిచేస్తోందని, జగన్ నిర్వాకం చూసి ప్రజలు 11 సీట్లకే పరిమితం చేశారని ఎమ్మెల్సీ బీటీ నాయుడు అన్నారు.

ఆంగ్ల మాధ్యమంపై వాగ్వాదం: ఈ సమయంలో ఆంగ్ల మాధ్యమం అంశంపై కూటమి సభ్యులు, వైఎస్సార్సీపీ సభ్యుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. అదే విధంగా 4 లక్షల మందికి ఉద్యోగావకాశాలు కల్పించామని గవర్నర్ ప్రసంగంలో ముందే ఎలా చెప్పారంటూ వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ వరుదు కల్యాణ్ ప్రశ్నించారు. దీనిపై మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. ఉద్యోగాలు కల్పిస్తామని అన్నారని తెలిపారు. రాష్ట్రంలో పెట్టుబడులకు చాలా ఒప్పందాలు జరిగాయని, కొత్త ప్రాజెక్టుల వల్ల ఉపాధి అవకాశాలు పెరుగుతాయని మంత్రి లోకేశ్ అన్నారు. పెట్టుబడులు పెట్టగానే ఉద్యోగాలు వస్తాయని చెప్పట్లేదని, పరిశ్రమలు వచ్చిన తర్వాత ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని పేర్కొన్నారు.


రాష్ట్ర ప్రయోజనాల కోసమే ఎన్నికల ముందే ఎన్డీయేకు మద్దతు తెలిపామని, మేం పదవులు ఏమీ కోరలేదని, రాష్ట్రానికి నిధులివ్వాలని అడిగామన్నారు. తమపైనే కేంద్ర ప్రభుత్వం ఆధారపడినట్లు మేము చెప్పినట్లు వక్రీకరిస్తున్నారని మండిపడ్డారు. మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానని జగన్ అన్నారని, ఆ విషయం ఏమైందని నిలదీశారు. టీడీపీ, జనసేన రెండూ కలిసి ఎన్డీయేకు మద్దతు తెలిపాయని, డబుల్ ఇంజిన్ సర్కారు వస్తుందని ముందుగానే చెప్పామన్నారు. కేంద్రం నుంచి పెద్దఎత్తున నిధులు తీసుకువస్తున్నామని, విశాఖ ఉక్కు ప్రైవేటీకరణను ఆపామని, నిధులు తెచ్చామని గుర్తు చేశారు. రైల్వే జోన్‌ను తీసుకువచ్చింది తామే అనే విషయాన్ని తెలుసుకోవాలని స్పష్టం చేశారు. కేంద్రం నుంచి అవరావతికి, పోలవరంకు నిధులు తెచ్చామని తెలిపారు. కేంద్రం మెడలు వంచి ప్రత్యేక హోదా తెస్తానన్న పులివెందుల ఎమ్మెల్యే ఐదేళ్లు ఏం చేశారని ప్రశ్నించారు. గత ఐదేళ్లలో కేంద్రంలో అన్ని బిల్లులకూ సపోర్టు చేశారని, ఐదేళ్లలో ఏం చేశారో, ఎం తెచ్చారో చెప్పాలని లోకేశ్ నిలదీశారు.

తాము అధికారంలోకి రాగానే రూ.13 వేల కోట్లు రాష్ట్రానికి తీసుకొచ్చామని గుర్తుచేశారు. గత ఐదేళ్లు వైఎస్సార్సీపీ ప్రభుత్వం రాష్ట్రానికి ఏం తెచ్చిందన్న లోకేశ్, అమరావతి, పోలవరానికి కేంద్రం నుంచి నిధులు తీసుకొచ్చామని లోకేశ్ తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వానికి కేంద్ర సహకారం చాలా అవసరమని అన్నారు. ఇప్పుడు పెట్టుబడులు పెడితే ఉద్యోగాలు కల్పించేందుకు 2-3 ఏళ్లు పడతాయన్నారు. ఇప్పటి వరకు రాష్ట్రంలో 6.5 లక్షల కోట్లు పెట్టుబడులు పెట్టారని, 4 లక్షల మందికి ఉపాధి అవకాశాలు కల్పిస్తామని గవర్నర్ ప్రసంగంలో తెలిపారని లోకేశ్ స్పష్టం చేశారు.

వీసీల నియామకాలపై విమర్శలు: రాష్ట్రంలో ఒకేసారి 17 మంది వీసీలు రాజీనామా చేశారని, వారిని బెదిరించి మూకుమ్మడిగా రాజీనామా చేయించారంటూ వైఎస్సార్సీపీ సభ్యులు ఆరోపించారు. వీసీలను ఎవరూ బెదిరించలేదు, వాళ్ల రాజీనామాకు ప్రభుత్వానికి సంబంధం లేదని మంత్రి లోకేశ్ వివరణ ఇచ్చారు. విశ్వవిద్యాలయాలు గవర్నర్ ఆధ్వర్యంలో నడుస్తాయని అన్నారు. ఆధారాలు లేకుండా ఆరోపణలు చేయొద్దని మండిపడ్డారు. విపక్ష సభ్యులు గవర్నర్‌ను అవమానించేలా మాట్లాడుతున్నారన్న లోకేశ్, వీసీలను ఎవరూ బెదిరించారో నిరూపించి మాట్లాడాలని సవాల్ విసిరారు.

ఆధారాలు లేకుండా పెద్దల సభలో అసత్యాలు మాట్లాడవద్దన్న లోకేశ్, వర్సిటీల్లో 2019 నుంచి జరిగిన అవకతవకలపై విచారణ జరిపిస్తామని అన్నారు. ఆధారాలు సమర్పిస్తే విచారణ జరిపించేందుకు మేం సిద్ధంగా ఉన్నామని తెలిపారు. చట్టాన్ని ఉల్లంఘించిన ఎవరినీ వదిలిపెట్టేది లేదన్న లోకేశ్, చర్యలు తీసుకుంటున్నాం కాబట్టే ఇప్పటికే ఒకరు జైల్లో ఉన్నారని వ్యాఖ్యానించారు. దీనికి స్పందిస్తూ, ఎలాంటి విచారణైనా చేయించుకోండని, ఎవరూ భయపడట్లేదని వైఎస్సార్సీపీ ఎమ్మెల్సీ బొత్స సత్యనారాయణ అన్నారు. గవర్నర్ ప్రసంగానికి, సభలో పరిణామాలు వేరుగా ఉన్నాయని, దీనికి నిరసనగా వాకౌట్ చేస్తున్నట్లు బొత్స తెలిపారు.

# కాంగ్రెస్ నేత సజ్జన్ కుమార్‌కు జీవితఖైదు



మొదటిపేజీ తరువాయి

సజ్జన్ మానసిక స్థితిగతుల వివరాలతో తమకు నివేదికను సమర్పించాలని నిర్దేశించింది. ఏదైనా కేసులో దోషులకు గరిష్ఠ స్థాయి కఠిన శిక్షను విధించే ముందు, వారి మానసిక స్థితిగతులను పరిగణనలోకి తీసుకోవాలని కోర్టులకు గతంలో సుప్రీంకోర్టు మార్గదర్శకాలు ఇచ్చింది. వాటిని పాటించే క్రమంలోనే సజ్జన్ కుమార్ మానసిక ఆరోగ్యంపై తిహాడ్ జైలు నుంచి నివేదికను దిల్లీ కోర్టు తెప్పించుకుంది. సజ్జన్ కుమార్ వల్ల హత్యకు గురైన జస్వంత్ భార్య తరపు న్యాయవాది కోర్టులో బలంగా వాదనలు వినిపించారు. సజ్జన్‌కు మరణశిక్ష విధించాలని డిమాండ్ చేశారు. హత్య కేసుల్లో దోషులుగా తేలే వారికి గరిష్ఠంగా మరణశిక్ష, కనిష్ఠంగా జీవితఖైదు శిక్షను విధిస్తుంటారు.

జస్వంత్, అతడి కుమారుడు తరుణ్ దీప్ సింగ్ హత్య వ్యవహారంలో తొలుత దిల్లీలోని పంజాబీ బాఘ్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. తదుపరిగా దీనిపై ప్రత్యేక దర్యాప్తు బృందం(సిట్) విచారణను చేపట్టింది. 1984 నవంబరు 1న జరిగిన ఈ హత్య కేసులో ప్రాథమిక ఆధారాలు లభించడం వల్ల ఎట్టకేలకు 2021 డిసెంబరు 16న సజ్జన్ కుమార్‌పై కోర్టులో అభియోగాలను నమోదు చేశారు. "1984 నవంబరు 1న జస్వంత్ ఇంటిపై పెద్దసంఖ్యలో అల్లరిమూకలు దాడి చేశారు. ఆ గుంపునకు సజ్జన్ కుమార్ సారథ్యం వహించారు. జస్వంత్ ఇంట్లోని వారిపై దాడి చేసేలా అల్లరి మూకలను సజ్జన్ రెచ్చగొట్టారు" అని అభియోగాల్లో ప్రస్తావించారు. ఈ ఘటనలో జస్వంత్ ఇంటిని అల్లరి మూకలు లూటీ చేసి నిప్పుపెట్టారు. ఈ విషయంలో ఇప్పటి వరకు జస్వంత్ భార్య ఏ మాత్రం వెనక్కి తగ్గకుండా సుదీర్ఘ న్యాయపోరాటాన్ని కొనసాగించారు.సిక్కు వ్యతిరేక అల్లర్లు, తదనంతర పరిణామాలపై విచారణ కోసం నానావతి కమిషన్‌ను ఏర్పాటు చేశారు. అది ఒక నివేదికను రూపొందించింది. దాని ప్రకారం, సిక్కు వ్యతిరేక అల్లర్లలో 2,733 మంది చనిపోయారు. ఈ మారణహోమం జరిగిన తర్వాత దిల్లీలోని ఎంతో మంది బాధితుల ఫిర్యాదు మేరకు 587 ఎఫ్ఐఆర్‌లను నమోదు చేశారు. వీటిలో సరైన సమాచారం లేదంటూ 240 ఎఫ్ఐఆర్‌లను మూసేశారు. 250 కేసుల్లో నిందితులు నిర్దోషులుగా విడుదలయ్యారు. కేవలం 28 కేసుల్లోని 400 మంది నిందితులకు మాత్రమే శిక్షలు పడ్డాయి.సజ్జన్ కుమార్ సహా దాదాపు 50 మంది మాత్రమే హత్య కేసుల్లో దోషులుగా తేలారు. అప్పట్లో దిల్లీ కాంగ్రెస్ పార్టీలో ప్రభావవంతమైన నేతగా సజ్జన్ వ్యవహరించేవారు. దిల్లీలోని పాలం కాలనీలో 1984 నవంబరు 1, 2 తేదీల్లో జరిగిన ఐదుగురి హత్యల వ్యవహారంలో నిందితుడిగా సజ్జన్ కుమార్ ఉన్నారు. ఆ కేసులో దిల్లీ హైకోర్టు కూడా గతంలో ఆయనకు జీవిత ఖైదు శిక్షను విధించింది. దీన్ని సవాల్ చేస్తూ ఆయన సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. ఇప్పుడది దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పెండింగ్‌లో ఉంది. దిల్లీ హైకోర్టులోనూ ఆయన మరో అప్పీల్ పిటిషన్ వేశారు.



## సూది కొండ అక్రమాలపై తాసిల్దార్ కు వినతి పత్రాన్ని అందజేసిన టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గౌతు శిరీష

ప్రజాభూమి పలాస:

సూదికొండసర్వే నంబర్ 51 బాధితుల బాధలకి గత ప్రభుత్వమే పెద్ద నాయకులు ఆ హాయంలో ఉన్న అధికారులదే తప్పిదం .రేపు పెంటిబద్ర డి-పట్టా( సర్వే నెంబర్S 298/1)లో కొనుగోలు చేసిన బాధితులకి ఇలాంటి కష్టాలకి కారణం కూడా గత ప్రభుత్వ తప్పిదలే కరణం అవుతాయి..గత పాలనలో, ఇతర ప్రతిపక్ష పార్టీలతో పాటు, జనసేన నుండి మేము కుడా కొన్నీ100 సార్లు చెప్పం, కొంతమంది వ్యక్తుల ఉచ్చులో పడి, సరైన పత్రాలు లేకుండా ప్రభుత్వ భూములను కొనుగోలు చేస్తున్న అమాయక ప్రజలను రక్షించడానికి అధికారులు అధికార నాయకులు చోరవ చూపాలి అని దురదృష్టవశాత్తు అక్కడ నాయకులు లేదా అధికారులు అక్రమ విక్రయాలు మరియు తవ్వకాలను అరికట్టడానికి పట్టించుకోలేదు. పలాస-కాశీబుగ్గ ప్రతిష్టాత్మకమైన కొండపై మైనింగ్‌కు ఒత్తిడితో అనుమతి ఇవ్వడం మొదటి తప్పు, రెండవది ప్రజా తిరుగుబాటు అప్పటి ప్రతిపక్ష పార్టీలు తిరుగుబాటుతో తరువత మైనింగ్ అగింధి అనుకుంటే. రాత్రి అక్రమ తవ్వకాలు మరియు ఆక్రమణలు ప్రారంభించిన తర్వాత మళ్లీ అధికారులు మరియు నాయకుల దృష్టికి తీసుకువెళ్లినప్పటికి మౌనం వహించారు. ఇప్పుడు కొనసాగుతున్న సామాన్య ప్రజలు బాధలు పడుతున్నారని చూస్తే, పేద అమాయక ప్రజలకు జరిగిన నష్టానికి గత ప్రభుత్వం మరియు



అప్పటి ప్రభుత్వ వ్యవస్థ అలసత్వానికి ప్రజలకి ఇంత కష్టం తెచ్చింది అనటములో అతిశయుక్తి లెధు. నాటి ప్రతిపక్షాల పోరాటం నేడు ముఖ్యంగ 48 గంటల్లో క్లియర్ చేయమని కఠినమైన ఆదేశాలు జిల్లా కలెక్టర్‌కు జారీ చేశారు.

## ఏపీ ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య

ప్రజాభూమిప్రతినిధి,అమరావతి:-



ఏపీ ఫైబర్‌నెట్ నూతన ఎండీగా ప్రవీణ్ ఆదిత్య నియమితులయ్యారు. ఈమేరకు ఏపీ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. సోమవారం ఫైబర్ నెట్ ఛైర్మన్ పదవికి జీవీ రెడ్డి రాజీనామా చేసిన విషయం తెలిసిందే. ఆ తర్వాత ఫైబర్ నెట్ ఎండీ దినేష్‌కుమార్‌ను ప్రభుత్వం బదిలీ చేసి.. కొత్త ఎండీగా ప్రవీణ్ ఆదిత్యను నియమించింది.

అక్టోబర్,



ప్రజాభూమి



# ఎమ్మెల్సీ పోలింగ్ రోజున స్పెషల్ క్యాజువల్ లీవ్

## - ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈ నెల 27న కృష్ణా-గుంటూరు జిల్లాల శాసన మండలి పట్టభద్రుల నియోజకవర్గం ఎన్నికల పోలింగ్ జరగనున్న నేపథ్యంలో ఆ రోజు ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా ఓటు హక్కు ఉన్న కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు స్పెషల్ క్యాజువల్ లీవ్‌ను భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) ప్రకటించినట్లు ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఉదయం 8 గంటల నుంచి సాయంత్రం 4 గంటల వరకు పోలింగ్ జరగనున్న దృష్ట్యా ప్రైవేటు, వ్యాపార, వాణిజ్య, పారిశ్రామిక, ఇతర సంస్థలు కూడా ఓటరుగా నమోదు చేసుకున్న తమ ఉద్యోగులు, కార్మికులు ఓటు హక్కును వినియోగించుకునేందుకు విధుల సమయాన్ని తగ్గించడం లేదా షిఫ్ట్‌లను సర్దుబాటు చేయడం వంటి వెసులుబాట్లు కల్పించాలని కలెక్టర్ లక్ష్మీశ సూచించారు.

# ఈవీఎం గోదాముకు పటిష్ట భద్రత..

## - పోలీసు సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలి- జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ



ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:

ఈవీఎం, వీవీప్యాట్ గోదాముకు పటిష్ట భద్రతా ఏర్పాట్లు చేయడం జరిగిందని.. పోలీసు సిబ్బంది 24%శ%7 అప్రమత్తంగా ఉండాలని కలెక్టర్ డా. జి.లక్ష్మీశ ఆదేశించారు.సాధారణ తనిఖీల్లో భాగంగా గొల్లపూడిలోని ఈవీఎం, వీవీప్యాట్ గోదామును జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ అధికారులు, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి మంగళవారం పరిశీలించారు. సీసీ కెమెరాల పనితీరు, అగ్నిమాపక దళ పరికరాలు తదితరాలను పరిశీలించారు. అనంతరం పర్యవేక్షణ రిజిస్టర్‌లో సంతకం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ లక్ష్మీశ మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) మార్గదర్శకాలకు అనుగుణంగా ఈవీఎం, వీవీప్యాట్ గోదామును ఎప్పటికప్పుడు క్షుణ్ణంగా తనిఖీ చేసి సమగ్ర నివేదికను సమర్పిస్తున్నట్లు వెల్లడించారు. గోదాము వద్ద విధులు నిర్వహిస్తున్న సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ సీసీ కెమెరాల పర్యవేక్షణతో గట్టి నిఘా ఉంచాలన్నారు. తనిఖీ ప్రక్రియలో కలెక్టర్ వెంట డీఆర్‌వో ఎం.లక్ష్మీనరసింహం, కలెక్టరేట్ ఎలక్షన్ సెల్ సిబ్బంది తదితరులు ఉన్నారు.

# హిందు స్మశాన వాటిక ను శుభ్రం చేయండి - బిజెపి డిమాండ్



ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

స్థానిక ఎర్రగుంట్ల బైపాస్ రోడ్డులోని హిందు స్మశాన వాటిక చుట్టూ పక్కల వ్యర్థ పదార్థాలతో, అధ్వాన్నంగా ఉందని, దానిని వెంటనే శుభ్రం చేయాలని భారతీయ జనతా పార్టీ నాయకులు కోరారు. మంగళవారం వారు ఈ విషయమై ప్రొద్దుటూరు మునిసిపల్ కమిషనర్ మల్లికార్జున కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా బిజెపి రాష్ట్ర మహిళ మోర్చా కోశాధికారి సి.వి. జయలక్ష్మి, బిజెపి ఉపాధ్యక్షులు భూమిరెడ్డి భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ త్వరలో రాబోతున్న మహా శివరాత్రి పర్వదినాన భక్తులు పెద్ద సంఖ్యలో ఆ రోడ్డు గుండా వెళ్లాల్సి ఉందని, ఈ పండగ సందర్భంగా ఈ శుభ్రపరిచే కార్యక్రమాన్ని వెంటనే చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి పట్టణ అధ్యక్షుడు నరేంద్ర, కిరణ్, హెచ్ జి పరమేశ్వర రావు, శ్రీశ్రీ , వెంకటేష్, శివశంకర్ రెడ్డి, బాలాజీ తదితరులు పాల్గొన్నారు.

# 27వ తేదీ వరకు శ్రీ శేషాచలలింగేశ్వరస్వామివారి ఆలయంలో మహాశివరాత్రి ఉత్సవాలు!

ప్రజాభూమి, చంద్రగిరి:

చంద్రగిరి మండలం కందులవారిపల్లిలోని శ్రీ శేషాచల లింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఈ నెల 25 నుండి 27వ తేదీ వరకు మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగనున్నాయి. మంగళవారం సాయంత్రం 4.30 గంటలకు కలశ స్థాపన, గణపతి, నవగ్రహ, రుద్ర దుర్గ హెూమాలు నిర్వహిస్తారు. ఫిబ్రవరి 26న మహాశివరాత్రి సందర్భంగా తెల్లవారుజామున 4.30 నుండి 5.30 గంటల వరకు శ్రీ విఘ్నేశ్వరస్వామి, శ్రీ సుబ్రమణ్యస్వామి, శ్రీ ఆంజనేయస్వామి,శ్రీఉమామహేశ్వరస్వామివారికి అభిషేకం జరుగనుంది. ఉదయం 5.30 నుండి 7 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వరస్వామివారికి ఏకాదశ రుద్రాభిషేకం నిర్వహిస్తారు. సాయంత్రం 5 నుండి 6.30 గంటల వరకు శ్రీ శేషాచల లింగేశ్వరస్వామి వారికి, శ్రీ నందీశ్వరస్వామి వారికి అభిషేకం చేస్తారు. రాత్రి 7 నుండి 12 గంటల వరకు హరికథ, భక్తి సంగీత కార్యక్రమాలు నిర్వహిస్తారు.ఫిబ్రవరి 27న తెల్లవారుజామున 12.10 నుండి ఉదయం 4 గంటల వరకు మహన్యాసపూర్వక రుద్రాభిషేకం నిర్వహిస్తారు. ఆ తరువాత ఉదయం 9.30గంటలకుస్వామివారి కల్యాణోత్సవంప్రారంభమవుతుంది. సాయంత్రం 6 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తారు.

# జిల్లా ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు షేక్ సైదా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా ప్రకాశం జిల్లా ప్రజలందరికీ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు షేక్ సైదా శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆ మహా శివుని అనుగ్రహం , కరుణ,కటాక్షాలు, శుభాశీస్సులు ఎల్లవేళలా మీ ,మీ కుటుంబాలకు ఉండాలని ఆయన ఆకాంక్షించారు. అలాగే శ్రీశైలం మల్లన్న దర్శనానికి జిల్లా కేంద్రం ఒంగోలు నుండి చీమకుర్తి ,పొదిలి, మార్కాపురం, దోర్నాల మీదుగా శ్రీశైలం మల్లన్న దేవస్థానం వరకు రైలు మార్గం నిర్మించాలని తద్వారా దేశంలో ఉన్న కోట్లాదిమంది శివ భక్తులకుమల్లన్నునుదర్శించుకోవడానికి మార్గమవుతుందని అలాగే జిల్లాలోని ప్రముఖ శివాలయా ల అభివృద్ధికి దేవాదాయ శాఖ, టూరిజం శాఖ ఆధ్వర్యంలో టెంపుల్ టూరిజం ద్వారా అభివృద్ధి పనులు చేపట్టాలని డబుల్ ఇంజన్ ప్రభుత్వాన్ని కోరారు. ఈ విషయమై జిల్లాకుచెందినమంత్రులు,శాసనసభ్యులు, ఇతర ప్రజా ప్రతినిధులు కృషి చేయాలని ఆయన కోరారు

# అంబేద్కర్ కాలనీలో మౌలిక సదుపాయాలు కల్పించాలి

## -కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ



ప్రజాభూమి, హిందూపురం టౌన్

పట్టణంలో ఎక్కువగా దళితులు నివాసం ఉంటున్న అంబేద్కర్ కాలనీలో ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక సదుపాయాలను కల్పించాలని కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి రమణ కోరారు. మంగళవారం కెవిపిఎస్ నాయకులు అంబేద్కర్ కాలనీలో పర్యటించి, అక్కడ ఉన్న మహిళలతో సమావేశం నిర్వహించి స్థానికంగా ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రమమణ మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వానికి దళిత కాలనీల అభివృద్ధి ఏ మాత్రం పట్టడం లేదన్నారు. 20 రోజులకు ఒక సారి ఉప్పు నీటిని ఇస్తే ఎలా జీవనం చేయాలన్నారు. అన్ని ప్రాంతాల్లో మంచి నీటిని అందించి, ఇక్కడ మాత్రం ఉప్పు నీటి ఎలా ఇస్తారన్నారు. మున్సిపల్ అధికారులు రెండు రోజులకు ఒక సారి మంచి నీటిని కాలనీకి ఇవ్వడంతో పాటు వీధి దీపాలు, మురుగు కాలు వలు, రోడ్లు ఏర్పాటు చేయాలన్నారు. లేని పక్షంలో కాలనీ వాసులను కలుపుకుని కెవిపిఎస్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడుతామన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ అంబేద్కర్ కాలనీ నాయకులు విమలమ్మ, రమణమ్మ, పార్వతమ్మ, లక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి పుణ్య స్నానాలకు పటిష్ట ఏర్పాట్లు..

- భక్తులకు ఇబ్బంది లేకుండా సీనియర్ అధికారుల పర్యవేక్షణ
- ఘాట్లలో జల్లు స్నానాలు, డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌ల ఏర్పాటు
- ఎన్టీర్ జిల్లా కలెక్టర్ డా. జి.లక్ష్మీశ

ప్రజాభూమి ప్రతినిధి,విజయవాడ:



ఈ నెల 26న మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దసంఖ్యలో భక్తులు కృష్ణానదిలో పుణ్య స్నానాలు ఆచరించి, శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్లను దర్శించుకోనున్న నేపథ్యంలో ఆలయంతో పాటు ముఖ్య ప్రాంతాల్లో పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ డా. జి.లక్ష్మీశ మంగళవారం తెలిపారు.శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం అధికారులతో పాటు రెవెన్యూ, పోలీస్, వీఎంసీ, మత్స్య, ఇరిగేషన్ తదితర శాఖల అధికారులకు ఏర్పాట్లపై మార్గనిర్దేశనం చేసిన అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ దుర్గా ఘాట్, పిండ ప్రదానం ఘాట్, పున్నమి ఘాట్, భవానీ ఘాట్, వీఐపీ ఘాట్ తదితరాల వద్ద భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ప్రత్యేక చర్యలు తీసుకున్నట్లు వెల్లడించారు. ఎక్కడా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలకు తావులేకుండా పోలీసు శాఖ ఆధ్వర్యంలో బందోబస్తు ఉంటుందన్నారు. నిరంతర గస్తీతో పాటు క్యూలైన్లు, బ్యారికేడింగ్ పైనా ప్రత్యేకంగా దృష్టిసారించినట్లు తెలిపారు. ముఖ్యమైన ప్రాంతాల్లో పోలీస్ పికెట్లతో పాటు సూచిక బోర్డులు ఏర్పాటు చేసినట్లు వెల్లడించారు. ముఖ్యమైన పున్నమి, భవానీ ఘాట్లు తదితరాల వద్ద జల్లు స్నానాలు, డ్రెస్ ఛేంజింగ్ రూమ్‌లను కూడా ఏర్పాటు చేసినట్లు తెలిపారు. విజయవాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలో తాగునీరు, మొబైల్ టాయిలెట్లు, నిరంతర పారిశుద్ధ్యం ఏర్పాట్లు ఉంటాయన్నారు. వైద్యఆరోగ్య శాఖ ఆధ్వర్యం లో వైద్య శిబిరాలతో పాటు అవసరమైన మందులు అందుబాటులో ఉంటాయని వివరించారు. ఘాట్ల వద్ద వెలు తురు సరైన విధంగా ఉండేలా విద్యుత్ దీపాలను ఏర్పాటు చేయడంతో పాటు నిరంతర విద్యుత్ సరఫరాకు చర్యలు తీసుకున్నట్లు తెలిపారు. అన్ని ఘాట్ల వద్ద సుశిక్షితులైన గజ ఈతగాళ్లు అందుబాటులో ఉంటారని వెల్లడించారు. గొల్లపూడి, సూరయపాలెం, పవిత్ర సంగమం వద్ద కూడా ఎలాంటి ఇబ్బంది లేకుండా భక్తులు పవిత్ర స్నానాలు ఆచరించేందుకు సంబంధిత పంచాయతీ కార్యదర్శులు, పంచాయతీ రాజ్ విస్తరణ అధికారులకు ఇప్పటికే ఆదేశాలిచ్చినట్లు కలెక్టర్ లక్ష్మీశ తెలిపారు.

# బెలూన్ ,గుహల సందర్శకుల ద్రాహం తీర్చిన ఏస్.యం.ఏస్ కంపెనీ

-వాటర్ ప్లాంట్ నుప్రారంభించిన ఏస్.యం.ఏస్ కంపెనీ సి వి ఓ,మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్,

ప్రజాభూమి,వేముల



గ్రామం లో నిత్యం వేల సంఖ్యలో సందర్శకులు,చుట్టు పక్కల గ్రామాల నుంచి కాకుండా పక్క రాష్ట్రాల నుంచి కూడా ఆ గ్రామం లో ఉన్న గుహలను చూడటానికి వేల సంఖ్యలో ప్రజానీకం నిత్యం బెలూన్ ,గుహల కు వస్తూ ఉంటారు అందులో భాగంగా వేముల మండలం తుమ్మల పల్లి వద్ద ఉన్నటువంటి, యు సి ఐ ఎల్ ప్రాజెక్టు పరిధిలో ఉన్నటువంటి ఏస్.యం.ఏస్ లిమిటెడ్ కంపెనీ బృందం ఒక రోజు నంద్యాల జిల్లా కొలిమిగుండ్ల మండలం , వద్ద ఉన్న బెలూన్ గుహలను సందర్శించి అక్కడ సందర్శకుల దాహం కష్టాలు చూసి చలించిపోయిన ఏస్.యం.ఏస్ కంపెనీ డైరెక్టర్ కె రామచంద్ర రావు తమ కంపెనీ తరుపున సందర్శకుల దాహం తీర్చడానికి కూల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేయాలని నిర్ణయం తీసుకొని నేడు అందులో భాగంగా దాదాపు ఒక లక్ష రూపాయల వ్యయం తో కూల్ వాటర్ ప్లాంట్ ను ఏర్పాటు చేశారు.ఈ కూల్ వాటర్ ప్లాంట్ ను మంగళవారం ఉదయం ఏస్.యం.ఏస్ కంపెనీ సి వి ఓ,మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్, డి జి యం సురేష్ బాబు,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్,కంపెనీ సిబ్బంది సురేష్ రెడ్డి , ఏ పి టూరిజం బెలూన్, గుహలు మేనేజర్ అమర్నాథ్ రెడ్డి,వెంకట రెడ్డి,గిరి,నిజాముద్దీన్,శ్రీను,చేతుల మీదుగా ప్రారంభించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏస్.యం. ఏస్ కంపెనీ ఆధ్వర్యం లో రాబోయే కాలంలో మరిన్ని మంచి కార్యక్రమాలు చేపడతాము అని అన్నారు.ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కూల్ వాటర్ ప్లాంట్ ద్వారా వేసవి కాలం లో చల్లటి నీరు త్రాగుతూ ఏస్.యం.ఏస్ కంపెనీ కూల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేయడం తో సందర్శకులు హర్షం వ్యక్తం చేశారు.అంతకముందు ఏస్.యం.ఏస్ కంపెనీ సి వి ఓ,మాజీ ఏ ఎస్పీ ఖలీల్ సౌదాగర్,డి జి యం సురేష్ బాబు,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమారును టూరిజం సిబ్బంది దుశ్యాలువా బొకే పూలమాల తో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమం లో ఏస్.యం.ఏస్ సిబ్బంది సురేష్ రెడ్డి,ఆంధ్ర ప్రదేశ్ పత్రా సంక్షేమ సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ చల్లా సునీల్ కుమార్ ,శివ శంకర్ రెడ్డితో పాటు స్థానికులు ప్రజలు సందర్శకులు టూరిజం సిబ్బంది ఉన్నారు.

# కార్మికులను రెగ్యులర్ చేస్తే ఆప్కాస్ రద్దును స్వాగతిస్తాం

-గుత్తేదారులకు అప్పగిస్తే ఆందోళనలు
-పోస్ట్ కార్డులో ఉద్యమంతో కార్మికుల నిరసన

ప్రజాభూమి, హిందూపురం టౌన్



ఎన్నో సంవత్సరాలుగా పురపాలక సంఘంలో విధులు నిర్వహిస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ కార్మికులను పర్మినెంట్ చేసిన తర్వాతే ఆప్కాస్ రద్దు చేయాలని, అలా చేయకుండా ఆప్కాస్ ను రద్దుచేసి గుత్తేదారులకు అప్పగించాలని ప్రభుత్వం చూస్తే రాష్ట్రవ్యాప్తంగా మున్సిపల్ పారిశుద్ధ్య కార్మికులతో పాటు ఇతర విభాగాల్లో పనిచేస్తున్న కార్మికులందరిని కలుపుకుని పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని సిఐటియు నాయకులు పేర్కొన్నారు. ఆప్కాస్ రద్దు చేయడాన్ని నిరసిస్తూ సిఐటియు ఆధ్వర్యంలో ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ నేతృత్వంలో పారిశుద్ధ్య కార్మికులు మంగళవారం కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ పోస్ట్ కార్డు ఉద్యమాన్ని చేపట్టారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ చాంబర్ ముందు కొద్దిసేపు ఆందోళన చేసి, మున్సిపల్ ఆరోగ్య అధికారి శోభన్ రెడ్డికి వివిధ డిమాండ్లతో కూడిన వినతిని ఇచ్చారు. అనంతరం అక్కడి నుంచి తపాలా కార్యాలయం వరకు కార్మికులు ర్యాలీగా వచ్చి మున్సిపల్ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని పోస్ట్ కార్డు ద్వారా ముఖ్యమంత్రి కి పంపారు.ఈ ఆందోళనల సందర్భంగా సిఐటియు పట్టణ కన్వీనర్ రాము, ఏపీ మున్సిపల్ వర్కర్స్ ఎంప్లాయిస్ యూనియన్ కార్యదర్శి జగదీష్ లు మాట్లాడుతూ, పురపాలక సంఘంతో పాటు వివిధ శాఖల్లో లక్షలాదిమంది కార్మికులు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ పద్ధతిలో విధులు నిర్వహిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం కార్మికులను పర్మినెంట్ చేయకపోయినా ఆప్కాస్ విధానాన్ని తీసుకుని వచ్చి కాస్త ఉప శమనం ఇచ్చిందన్నారు. అధికారంలోకి వస్తే కార్మికులకు అన్ని విధాలా న్యాయం చేస్తామని హామీలపై హామీ ఇచ్చి అధికారాన్ని చేపట్టిన చంద్రబాబు నాయుడు ఆప్కాస్ ను రద్దుచేసి ప్రైవేట్ ఏజెన్సీలకు పొరుగు సేవల సిబ్బందిని నియమించుకునే అధికారం కల్పిస్తూ మంత్రివర్గంలో నిర్ణయం తీసుకోవడం లక్షలాదిమంది కార్మికులకు అన్యాయం చేయడమేనన్నారు. వెంటనే మంత్రివర్గ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. ప్రైవేట్ ఏజెన్సీలకు అప్పగిస్తే కార్మికులకు ఉద్యోగ భద్రత ఉండదన్నారు. దళారులే ఇష్టారాజ్యంగా మారి వారి చేతుల్లో కార్మికులు నిత్యం వేధింపులు, అక్రమ తొలగింపులు వంటి సమస్యలను ఎదుర్కోవాల్సి ఉంటుందన్నారు. పట్టణం పరిశుభ్రంగా ఉండాలంటే కార్మికుల శ్రమతోనే సాధ్యమవుతుందన్న విషయాన్ని మంత్రులు గ్రహించాలన్నారు. కార్మికుల సమస్యలను పరిష్కరించి వారి కుటుంబాలు వెలుగు నింపాలని కోరారు. లేదంటే రాష్ట్రవ్యాప్తంగా పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపట్టాల్సి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మల్లికార్జున, ఆనంద్, రామచంద్ర, గుర్నాథ్, మూర్తి, లక్ష్మమ్మ, కృష్ణమూర్తి, చంద్రశేఖర్, నాగలక్ష్మి, శంకర్ తో పాటు పెద్ద ఎత్తున కార్మికులు పాల్గొన్నారు.

# నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి-లీకేజిలు లేకుండా దృష్టి సారించాలి

## -మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్



రానున్న వేసవిని దృష్టిలో ఉంచుకొని పట్టణవ్యాప్తంగా ఎక్కడా నీటి సమస్య తలెత్తకుండా ముందస్తు చర్యలను చేపట్టాలని నీటి సరఫరా విభాగం ఇంజనీర్ జనార్ధన్, సిబ్బందికి మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్ సూచించారు. మంగళవారం నీటి సరఫరా విభాగం హాజరును మున్సిపల్ చైర్మన్ రమేష్ కుమార్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంతమంది వాటర్ మ్యాన్లు పనిచే స్తున్నారు, ఫిట్టర్లు ఇతర సిబ్బంది గురించి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా సిబ్బందితో చైర్మన్ మాట్లాడుతూ, తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో గొల్లపల్లి నుంచి హిందూపురంకు ప్రత్యేక పైప్ లైన్ ద్వారా నీటిని తీసుకురావడం జరిగిందన్నారు. పూర్తిస్థాయిలో నీటి సరఫరా జరుగుతున్నప్పటికీ కొంతమంది సిబ్బంది నిర్లక్ష్యం వల్ల పలు వార్డుల్లో నీటి సరఫరాలో అంతరాయం ఏర్పడుతోందన్నారు. నీటి సరఫరా విషయంలో సిబ్బంది నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తీసుకోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. ముఖ్యంగా ఫిట్టర్ లు ఎక్కడా లీకేజిలు కాకుండా చూసుకోవాలన్నారు. లీకేజులు జరిగితే ఫిట్టర్ తో పాటు వాటర్ మ్యాన్లపై శాఖాపరమైన చర్యలను తీసుకోవాల్సి ఉంటుంద న్నారు. అదేవిధంగా సంబంధిత ఇంజనీర్ కు వేసవి దృష్ట్యా నీటి సమస్య ఎక్క డ తలెత్తకుండా అవసరమైన చర్యలను తీసుకోవాలన్నారు. పైప్ లైన్ లేని ప్రాంతాలను గుర్తించి ఆయా ప్రాంతాలకు ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పారిశుద్ధ్యంతో పాటు నీటి సరఫరాకు ఎక్కువ ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు దుర్గా నవీన్, మున్సిపల్ ఇంజనీయర్ జనర్ధాన్, ఫిట్టర్లు, వాటర్ మ్యాన్లు పాల్గొన్నారు.

# మాజీ ఎమ్మెల్యే సతీమణి మృతి

## -నివాళులర్పించిన రాజకీయ నాయకులు

ప్రజాభూమి, హిందూపురం టౌన్

హిందూపురం మాజీ ఎమ్మెల్యే పామిశెట్టి రంగనాయకులు సతీమణి పామిశెట్టి ఈశ్వరమ్మ (55) సోమవారం రాత్రి మృతి చెందారు. క్యాన్సర్ వ్యాధితో బాధపడుతున్న ఆమెను కుటుంబ సభ్యులు పలు ఆసుపత్రుల్లో చికిత్సలు చేయించిన ప్రయోజనం లేకపోగా ఆమె మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. ఈశ్వరమ్మ మృతి చెందిన విషయం తెలిసిన వెంటనే మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బండారు బాలాజీ, పామిశెట్టి శేఖర్, టిడిపి నాయకులు నెట్టప్ప, అమర్నాథ్, హరీష్, నాగేంద్ర తదితరులు మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అదేవిధంగా ఈశ్వరమ్మ మృతి పట్ల శ్రీ సత్యసాయి జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు కొల్లగుంట అంజనప్ప తన సంతాపం వ్యక్తం చేశారు. దీనికి తోడు వైకాపా నేతలు వేణు రెడ్డి, కొండూరు వేణుగోపాల్ రెడ్డి తదితరులు



మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించి కుటుంబ సభ్యులను పరామర్శించారు.

ప్రజాభూమి



## రాజశేఖరం ఎన్నిక ప్రతిష్టాత్మకంగా తీసుకొని అఖండ మెజారిటీతో గెలిపించాలి

### రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పిలుపు

ప్రజా భూమి, కామవరపుకోట



రాజశేఖరం ఎన్నిక ప్రతిష్టాత్మకంగా తీసుకొని అఖండ మెజారిటీతో గెలిపించాలని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి పిలుపునిచ్చారుచింతలపూడి నియోజకవర్గ కామవరపుకోటలో కార్యకర్తల అవగాహన సదస్సులో రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్ధసారధి ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. యువ శాసనసభ్యులు రోషన్ కుమార్ ఆధ్వర్యంలో నియోజకవర్గం పరుగులు పెడుతోంది అని, యువత మరింత తోడ్పాటు అందించి అభివృద్ధికి దోహదపడాలని పిలుపునిచ్చారు. అదోగతి పాలైన రాష్ట్రాన్ని,అస్తవ్యస్తమైన వ్యవస్థలను గాడిలో పెట్టిన ఘనత సీఎం చంద్రబాబు కు దక్కుతుందన్నారు. ఓటర్ల నమోదులో, బాట్ కాంపెయిన్లో 90% పైగా ప్రగతి సాధించామని, ఓటింగ్ లో కూడా 90 శాతానికి పైగా ఫలితాలు సాధించడానికి కేడర్ కృషి చేయాలని శాసనసభ్యులు సొంగా రోషన్ కుమార్ పిలుపునిచ్చారు. కూటమి బలపరిచిన ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖరం గెలుపు తథ్యం అని జిల్లా టిడిపి అధ్యక్షులు గన్ని వీరాంజనేయులు పేర్కొన్నారు. గడచిన 8 మాసాల్లో కుటమి ప్రభుత్వం సాధించిన ప్రగతిని ప్రజలకు తెలియ చేయాలని గన్ని కోరారు. రాజశేఖరం గెలిపించడం ద్వారా చింతలపూడి నియోజకవర్గ అభివృద్ధికి దోహద పడాలనీ మాజీ డిసిసిబి చైర్మన్ కరాటం రాంబాబు పిలుపునిచ్చారు. కేడర్ సమిష్టిగా కృషి చేసి రాజశేఖరం గెలుపుకు సహకరించాలని మాజీ శాసనసభ్యులకు ఘంటా మురళీ రామకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ కు హాజరైన జిలుగుమిల్లి బిజెపి నాయకులు

ప్రజాభూమి, జీలుగుమిల్లి



కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కు రాష్ట్ర స్థాయి నాయకులు పాల్గొన్న సమావేశానికి జిల్లా స్థాయిలో కూడా చర్చి జరిపి తీసుకునే అవకాశాలు ఈ ఏడాది బిజెపి పార్టీ ప్రవేశపెట్టింది. ఏలూరు జిల్లాలోకి ఏర్పాటుచేసిన ఈ సమావేశానికి జీలుగుమిల్లి మండలం గౌరవ అధ్యక్షులు కొండపల్లి ప్రసాద్, మండల అధ్యక్షులుగుడ్ల రాంబాబు, మండల ప్రధాన కార్యదర్శిలు పులగం సుబ్బారెడ్డి, నల్లమోతుల లక్ష్మణ్, మండల ఉపాధ్యక్షులుభీమిరెడ్డి సత్య వర ప్రసాద్ రెడ్డి లు పాల్గొన్నారు.

## ప్రతి రైతు విశిష్ట సంఖ్య నమోదును చేయించుకోవాలి.

### మండల వ్యవసాయ అధికారి డి.ముత్యాలరావు

ప్రజాభూమి,బుట్టాయగూడెం..




మండలంలో ప్రతి రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదును చేయించుకోవాలని మండల వ్యవసాయ అధికారి డి. ముత్యాలరావు తెలిపారు. మండలంలోని అచ్చయ్యపాలెం, నూతి రామన్నపాలెంలలో మంగళవారం వ్యవసాయ మరియు అనుబంధ శాఖల విస్తరణ కార్యక్రమం పొలం పిలుస్తుంది కార్యక్రమం మండల వ్యవసాయ అధికారి డి ముత్యాలరావు ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి ముత్యాలరావు రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ ప్రస్తుతం వ్యవసాయ శాఖకు సంబంధించి రైతులకు రైతు విశిష్ట సంఖ్య నమోదు కార్యక్రమం జరుగుతుందని, ఈ విశిష్ట సంఖ్యను తప్పనిసరిగా సొంత వ్యవసాయ సాగు భూమి కలిగిన ప్రతి రైతు కూడా నమోదు చేయించుకోవాలని చెప్పారు. ఈ విశిష్ట సంఖ్య నమోదు ద్వారా రైతుకు పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ వంటి పథకాలతో పాటుగా, వ్యవసాయ మరియు ఉద్యానవన శాఖ అందించే వివిధ రకాల రాయితీలు పొందవచ్చని తెలిపారు. ఇప్పటివరకు 5340 మంది రైతులను నమోదు చేయడం జరిగిందని, ఇంకా మిగిలిన రైతులకు కూడా త్వరలోనే నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. అదేవిధంగా డి- పట్టా సాగు భూమి మరియు అటవీ పట్టా సాగు భూములు కలిగిన రైతులను కూడా త్వరలోనే (అనుమతి ఇచ్చిన తర్వాత ) నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రతి సొంత భూమి కలిగిన రైతు తప్పనిసరిగా విశిష్ట సంఖ్య నమోదు చేయించుకోవలసినదిగా సూచించారు. మరింత సమాచారం కోసం ఆయా గ్రామాలలో గల రైతు సేవ కేంద్రాలను సంప్రదించాలని మరియు మండల వ్యవసాయ అధికారి ని ఫోన్ నెంబర్ 8331056714 నందు సంప్రదించవచ్చని చెప్పారు.

## ఈవీఎంలుకు భద్రతకు చర్యలు..-జిల్లా కలెక్టర్ షణ్మోహన్.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



ఈవీఎం, వీవీపాట్స్ (ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్) భద్రతకు తగు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ షణ్మోహన్ అధికారులను ఆదేశించారు మంగళవారం కాకినాడ కలెక్టర్ కార్యాలయం వద్దనున్న ఈవీఎం గోదామును జిల్లా కలెక్టర్ షణ్మోహన్.. రెవిన్యూ, ఎన్నికలు అగ్నిమాపక, పోలీస్ శాఖల అధికారులతో కలిసి తనిఖీ చేశారు. ఈవీఎం గోదాము భద్రతకు చేపడుతున్న చర్యలను జిల్లా కలెక్టర్ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈవీఎం, వీవీపాట్స్ భద్రతకు చర్యలు చేపట్టాలని రెవెన్యూ,ఎన్నికల శాఖల అధికారులను ఆదేశించారు. భారత ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రతి నెల ఈవీఎం గోదామును పరిశీలించి నివేదిక పంపిస్తున్నట్లు జిల్లా కలెక్టర్ వెల్లడించారు. ఈ పరిశీలనలో జిల్లా కలెక్టర్ వెంట కాకినాడ అర్బన్ తహసీల్దార్ వీ. జితేంద్ర, కలెక్టరేట్ ఎన్నికల విభాగం డీటి ఎం. జగన్నాథం ఇతర అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## దుకాణాల వద్ద మద్యపాన నిషేధంఅమలుచేయాలి..

### డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు శిక్షలు జరిమానాలు అమలవుతున్నా మద్యం సేవించి వాహనాలు నడిపే సంఖ్య తగ్గడం లేదు!! పౌరసంక్షేమ సంఘం

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ



వైన్ షాపుల వద్ద మద్యం సేవించే ప్రక్రియకు యధేచ్ఛగా స్వచ్ఛ అవకాశం ఇవ్వడం వలన మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ఎక్కువయ్యారని పౌర సంక్షేమ సంఘం పేర్కొంది. జిల్లా కేంద్రం కాకినాడ నగరంలో రెండు ట్రాఫిక్ పోలీస్ అధికారుల పరిధిలో రోడ్ యాక్సిడెంట్లు తగ్గించే ఉద్దేశ్యంతో మద్యం తాగి వాహనం నడుపుతున్న వారిని డ్రంక్ అండ్ డ్రైవ్ లో గుర్తించి ప్రమాదాలకు తావు లేకుండా కేసులు నమోదు చేసి థర్డ్ క్లాస్ అడిషనల్ జ్యూడిషియల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ కోర్టుకు హాజరు పర్చడం ద్వారా విధించబడుతున్న జరిమానాలు శిక్షలు ఇందుకు ఉదాహరణగా పేర్కొన్నారు. ప్రధానం గా అందుబాటులో వుంటున్న మద్యం దుకాణాల వద్ద తాగి మోటారు సైకిళ్ల మీద ప్రయాణించడం ఎక్కువయ్యిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా డ్రంక్ అండ్ డ్రైవ్ కేసుల్లో రోజుకు రెండుకోట్ల రూపాయలకు పైగా జరిమానాలు సగటున 900 మంది కేసులకు శిక్షలకు గురవుతున్నా మద్యం సేవించి వాహనాలు నడిపే ప్రక్రియ ఆగడం లేదన్నారు. కాకినాడ నగరంలో మద్యం సేవించి వాహనాలు నడిపే వారు ఎక్కువ కావడం వలన రోజుకు 25మందికి పైగా కేసులు రూ.2లక్షల జరిమానాలు పలు శిక్షలు అమలవుతున్న రికార్డులు అధికం అవుతున్న డ్రంక్ అండ్ డ్రైవ్ తగ్గడం లేదన్నారు. వైన్ షాపుల వద్ద మద్యం సేవించే ప్రక్రియను కఠినంగా నియంత్రణ చేయక పోవడమే ఇందుకు గల ప్రధాన కారణమన్నారు. వైన్ షాపుల వద్ద సి సి కెమెరాలు ఏర్పాటు చేయించి కమాండింగ్ సెంటర్ ద్వారా బహిరంగ మద్యపానం నిలువరించే చర్యలు ప్రభుత్వం వహించాలని పౌర సంఘం కన్వీనర్ సామాజిక వేత్త దూసర్ల పూడి రమణరాజు డిమాండ్ చేశారు. పటిష్టంగా డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహణ చేస్తున్న పోలీస్ అధికారులను ప్రత్యేకంగా అభినందించారు. బహిరంగ ప్రదేశాల్లో స్వేచ్ఛగా మద్యం సేవించే ప్రక్రియను పూర్తిగా నిషేధించే చర్యలు వహిస్తేనే రోడ్డు ప్రమాదాలు తగ్గుతాయ న్నారు.

## పొగాకు సాగులో ఆధునిక పద్ధతులు అవలంబించాలి: డైరెక్టర్ డా. మాగంటి శేషు మాధవ్

ప్రజాభూమి, జీలుగుమిల్లి

జాతీయ వాణిజ్య పంటల పరిశోధన కేంద్రం జీలుగు మిల్లి ఆధ్వర్యంలో క్షేత్ర దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన డైరెక్టర్ డాక్టర్. మాగంటి శేషు మాధవ్ మాట్లాడుతూ పొగాకు సాగులో ఉత్తమ నాణ్యత, అధిక దిగుబడికి ఆధునిక రసాయన ఎరువుల వాడకం, పురుగుమందుల వాడ కం, ఉత్తమ యాజమాన్య పద్ధతిలో నిర్వహణ గురించి రైతులకు వివరించారు. ఈ సందర్భంగా జీలుగు మిల్లిలోని కాకర్ల వెంకటేశ్వరరావు పొగాకు క్షేత్రము మరియు కొడవటి సూరిబాబు పొగాకు క్షేత్రము నందు సంయుక్తంగా అభివృద్ధి చేసిన పిలక మందు పని చేయు విధానాన్ని రైతులకు వివరించారు. గత



30 సంవత్సరాలుగా పొగాకు రైతులు పొగాకు మొక్కలలో అధికంగా వచ్చే పిలకల వల్ల దిగుబడి నాణ్యత తగ్గుతూ వస్తూ ఉన్నది. పిలకలు రాకుండా సమర్థవంతంగా పనిచేస్తూ రైతు లకు అధిక దిగుబడి, నాణ్యత మరియు రసాయనాలు లేని పొగాకు పండించుటకు అనుకూలముగా ఉన్నది. దీని వాడకం వలన రైతులకు కూలీల శ్రమ, రెండు మూడు సార్లు పిలకలు తీయవలసిన శ్రమ తగ్గుతుంది. ఈ కార్యక్రమంలో రైతులు డైరెక్టర్ కృషిని కొని యాడారు. ఆవిష్కరణకు కృషి చేసినందుకు ధన్య వాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సంస్థ మోహన్ రాజు, ప్రధాన శాస్త్ర వేత్తలు డాక్టర్ సుబ్బయ్య, ప్రసాద్, సరళ, రాజశేఖర్ రావు, ఐ టి సి ప్రతినిధి కొట్రేశ్ , పీసీఎస్ ప్రతినిధి రఘు , పొగాకు బోర్డ్ అధికారులు, ట్రేడ్ ప్రతినిధులు, శాస్త్రవేత్తలు, సిబ్బంది, రైతు సంఘం నాయకులు అధిక సంఖ్యలో పొగాకు రైతులు పాల్గొన్నారు.

## ఉభయగోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్స్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరభత్తులను అఖండ మెజార్టీతో గెలిపించండి

### ప్రత్తిపాడు ఎమ్మెల్యే వరుపుల

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం

ప్రత్తిపాడు (మండలం) ప్రముఖ విద్యా సంస్థలలో ఎమ్మెల్యే వరుపుల సత్య ప్రభ రాజా గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేయుచున్న పేరాబత్తుల రాజశేఖరము కి మద్దతుగా ఎమ్మెల్యే నిర్వహించిన ఈ ఎన్నికల ప్రచారంలో నియోజవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు మరియు పెద్ద ఎత్తున ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు.. స్థానిక ప్రవేట్ కళాశాలల లో మరియు పాఠశాలల్లో ఉపాధ్యాయుల పని చేస్తున్న గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఓటర్లను కలిసి కరపత్రాలు పంపిణీ చేస్తూ ఓట్లు అభ్యర్థించారు... ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ విద్యావేత్తలు, ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు కూడా అభివృద్ధికి ఓటేయాలని కోరారు. గత పాలన, ప్రస్తుత ప్రస్తుత పాలనను అంచనా వేసుకోవాలని అభివృద్ధివైపు, భావితరాల భవిష్యత్తు వైపు నడుస్తున్న ఎన్డీఏ కూటమి ప్రభుత్వమునకు అండగా



ఉండాలని, ఎమ్మెల్యే కోరారు.. శాసనసభకు ఏ విధంగా అయితే మెజార్టీ ఇచ్చారో, శాసన మండల కి కూడా అదే మెజార్టీ ఇవ్వాలని ఓటర్లను ఎమ్మెల్యే కోరారు.. గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థిగా ఎన్డీఏ కూటమి తరపున పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖరము కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.. పరిశీలకులు మెట్ల రమణ బాబు మాట్లాడుతూ ప్రతిపాడు నియోజకవర్గము ఎన్డీఏ కూటంకి కూటమి కి మద్దతుగా నిలవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో ఎన్డీఏ శ్రేణులు పాల్గొన్నారు..

## ఎన్నికల ప్రక్రియ సజావుగా నిర్వహించాలి.డి.ఆర్.ఒ. జె.వెంకటరావు.

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

తూర్పు - పశ్చిమ గోదావరి జిల్లా గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి పోలింగ్ మెటీరియల్ పంపిణీ కేంద్రమైన మెక్లారిన్ హై స్కూల్ విజిట్ చేసిన కాకినాడ డి.ఆర్.ఒ. జె.వెంకటరావు. కాకినాడ డివిజన్ నందు గ్రాడ్యుయేట్ ఎన్నికలకు సంబందించి 67 పోలింగు కేంద్రాలు ఉన్నాయని ఈనెల 27 తారీఖున గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నిక నిర్వహించే పోలింగ్ మెటీరియల్ అందరికీ సక్రమంగా చేరే విధంగా కౌంటర్లను ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులను ఆయన



ఆదేశించారు. మెటీరియల్ అందరికీ సక్రమంగా అందిస్తున్నది లేనిది చూడడానికి సూపర్వైజింగ్ అధికారులను నియమించి పోలింగ్ మెటీరియల్ తీసుకునే సిబ్బందికి ఎటువంటి ఇబ్బంది లేకుండా చూడాలని డిఆర్ఓ సంబంధిత అధికారులను ఆదేశిం చారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ వెంట కాకినాడ ఆర్డిఓ ఎస్. మల్లిబాబు, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరం

ప్రజా భూమి ప్రతినిధి ఏలేశ్వరం



ఏలేశ్వరం మండలంలోని మర్రివీడు గ్రామంలో ఆంధ్రప్రదేశ్ పశు గణాభివృద్ధిశాఖ,పశుసంవర్ధక శాఖల ఆధ్వర్యంలో ఉచిత పశు గర్భకోశ వ్యాధుల చికిత్స శిబిరాన్ని ఏలేశ్వరం మండలం పశు వైద్యాధికారి డాక్టర్ ఎస్.వరలక్ష్మి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్.వరలక్ష్మి మాట్లాడుతూ రాష్ట్రీయ గోకుల్ మిషన్ లో భాగంగా నిర్వహించిన ఈ శిబిరంలో 42 పశువులకు చూడి పరీక్ష నిర్వహించామని,ఎదుకురాని పశువులకు గర్భకోశ వ్యాధులకు చికిత్స నిర్వహించామని,20 పేయి దూడలకు బ్రూసెల్లా వ్యాక్సిన్ వేశామని,300 పశువులకు గాలికుంటూ వ్యాధి నిరోధక టీకాలు వేశామని ఆమె తెలిపారు.ప్రత్తిపాడు సహాయ సంచాలకులు డాక్టర్.చిక్కం బాలచంద్ర యోగేశ్వర్ మాట్లాడుతూ రైతులందరూ ప్రభుత్వం సబ్సిడీపై ఇస్తున్న పశు బీమా పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శస్త్ర చికిత్స సహాయకులు డాక్టర్.మంజూష,పశు వైద్య సిబ్బంది జీవివి సత్యనారాయణ,ఏ.లలిత,బాదం ఆనందకుమార్,ఝాన్సీ,గంగాధరం, సీతారాం,కృష్ణ,కామేష్ తదితరులు పాల్గొన్నారు

## మీ ఓటు - మీ భవిష్యత్తు! అభివృద్ధి, ప్రజా సంక్షేమానికి ఓటేయండి! మీ ఓటే మీ ఆయుధం!

### కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించండి : నులుకుర్తి వెంకటేశ్వరరావు

ప్రజా భూమి ప్రతినిధి కాకినాడ

కాకినాడ రూరల్ మండలంలోని సర్పవరం, గైగులపాడు, రమణయ్యపేట ప్రాంతాల్లో మంగళవారం పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించబడింది. ఈ ప్రచార కార్యక్రమాన్ని మాజీ జెడ్పిటిసి, టిడిపి ఎన్నికల సమన్వయకర్త నులుకుర్తి వెంకటేశ్వరరావు గారు ఆధ్వర్యంలో నిర్వహించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు మన హక్కు మాత్రమే కాదు, భవిష్యత్తును తీర్చిదిద్దే శక్తివంతమైన ఆయుధమని పేర్కొన్నారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారిని భారీ మెజారిటీతో గెలిపించేందుకు ప్రతి ఓటరు కృషి చేయాలని ఆయన కోరారు. కూటమి ప్రభుత్వం సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తుందని, ముఖ్యంగా విద్య, ఆరోగ్యం, ఉపాధి అవకాశాలు, గ్రామీణాభివృద్ధి వంటి కీలక రంగాల్లో మరింత పురోగతి సాధించేందుకు ప్రజల మద్దతు అత్యవసరమని తెలిపారు. ఈనెల 27వ తేదీన (గురువారం) ఉదయం 8:00 గంటల నుండి



సాయంత్రం 4:00 గంటల వరకు జరగనున్న పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో, కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కి మీ విలువైన ఓటును వేసి అఖండ విజయాన్ని సాధించేలా చేయాలని నులుకుర్తి వెంకటేశ్వరరావు ప్రజలను అభ్యర్థించారు.

## అభ్యంతరం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణ కు దరఖాస్తుల స్వీకరణ

### మీ సేవ కేంద్రాలు, గ్రామ, వార్డు సచివాలయాల ద్వారా దరఖాస్తు

ప్రజాభూమి, పులివెందుల

పులివెందుల రెవెన్యూ డివిజన్ పరిధిలో అభ్యంత రం లేని ప్రభుత్వ భూముల క్రమబద్ధీకరణకు సంబంధించి ప్రభుత్వ క్రమబద్ధీకరణ చేసుకునేందు కు అవకాశం ఇచ్చిందని ఆర్డీవో చెన్నయ్య ఒక ప్రకటనలో తెలియజేశారు. ఈ పథకానికి సంబంధించి మీ సేవ కేంద్రాలు,గ్రామ,వార్డు సచివాలయా ల ద్వారా దరఖాస్తు చేసుకునే విధానాన్ని ప్రభు త్వం అందుబాటులోకి తెచ్చిందన్నారు. జిఓ నెంబర్ 30ని అనుసరించి ల్యాండ్ రెగ్యులరైజేషన్ స్కీం 2025 పంట భూముల క్రమబద్ధీకరణ చేపడతా మని, ఈ సంవత్సరం డిసెంబరు 31 వరకు గ్రామ, వార్డు సచివాలయాల్లో దరఖాస్తులు స్వీకరిస్తామని ఆర్డీవో తెలిపారు. క్రమబద్ధీకరణ పట్టాలను మహి ళల పేరిట మాత్రమే జారీ చేస్తామన్నారు. క్రమబద్ధీ కరణకు మేరకు లబ్దిదారులకు పట్టా కన్వేయన్స్ డీడ్ అందజేసిన రెండేళ్ల తర్వాత యాజమాన్య హక్కులు జారీ చేస్తామని తెలియజేశారు. తను పూర్తి వివరాలను నిర్దేశించిన ధృవీకరణ పత్రాలతో మీసేవ ద్వారా అప్ లోడ్ చేయవలసి ఉంటుంద న్నారు. 2019 అక్టోబరు 15ను ప్రమాణిక



తేదీగా తీసుకుని ఆ తేదీ కంటే ముందు అక్రమణలలో ఉన్న భూములను నిబంధనలు అనుసరించి క్రమబద్ధీకరిస్తామన్నారు. గరిష్టంగా గ్రామాల్లో నెలకు రూ.10,000, పట్టణాల్లో నెలకు రూ.12,000 ఆదాయం ఉన్నవారు,నెలకు రూ.300లోపు విద్యుత్తు ఛార్జీల చెల్లింపుదారులు, వ్యవసాయ భూమి 10 ఎకరములు మెట్ట లేదా 3 ఎకరములు మాగాణి లేదా రెండు కలిపి 10 ఎకరాల మించ కుండా ఉన్నవారు అర్హులన్నారు అలాగే లబ్దిదారు లు, కుటుంబసభ్యులు ఐటీ చెల్లింపుదారై ఉండ కూడదు అని,నాలుగు చక్రాల వాహనం ఉండ కూడదన్నారు . టాక్సీ, ఆటో మరియు ట్రాక్టర్లకు మినహాయింపు ఉంటుందన్నారు. కుటుంబ సభ్యు లు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులై ఉండకూడద న్నారు. కావున క్రమబద్ధీకరణ కోసం దరఖాస్తు చేసుకోవాలని ఆయన కోరారు.

ప్రజాభూమి


## వైకాపాకు మరో ఎదురు దెబ్బ వైస్ చైర్మన్ వికెట్ డౌన్

### ఎమ్మెల్యే సమక్షంలో టీడీపీలో చేరిన వైస్ చైర్మన్

ప్రజా భూమి తుని



తుని మున్సిపాల్టీలో కౌన్సిలర్లను తొక్కిపెట్టిన మాజీ ఎమ్మెల్యే దాడిశెట్టి రాజా,ప్రియ నేస్తం పై కౌన్సిలర్లు ప్రతీకార జ్వాలతో రగిలిపోతున్నారు. దాడిశట్టి చెంత బందీలుగా ఉన్న కౌన్సిలర్లకు చెర నుంచి విముక్తి లభించడంతో మేము సైతం అంటూ తెలుగు దేశం పార్టీలో చేరికల పరంపర కొన సాగుతోంది. వైసీపీలో మరో వికెట్ పడింది. వైస్ చైర్మెన్ కుచ్చర్లపాటి రూపాదేవి జగన్ బండి నుంచి దిగేశారు.ప్రభుత్వ విఫ్ యనమల దివ్య సమక్షంలో టీడీపీలో చేరారు.యనమల దివ్య వైస్ చైర్మన్ ను సాదరంగా టీడీపీ లోకి ఆహ్వానించారు

## జగ్గంపేటలో వెన్ కాబ్ చికెన్ ఆధ్వర్యంలో ఉచిత కోడి మాంసం అండ్ కోడిగుడ్డు మేళ

ప్రజా భూమి జగ్గంపేట




స్థానిక పాత పోలీస్ స్టేషన్ ఆవరణలో వెంకటేశ్వర హేచరీస్ వెన్ కాబ్ చికెన్ అందించిన ఉచిత కోడి మాంసం, కోడిగుడ్డు మేళ, లక్ష్మీ బాయిలర్స్ అధినేత కోలా నాగేశ్వరరావు (చికెన్ చౌదరి) గంగా చికెన్ సెంటర్ అధినేత పల్లెబోయిన రాజేష్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి జగ్గంపేట మండల టిడిపి అధ్యక్షులు మారిశెట్టి భద్రం ముఖ్యఅతిథిగా హాజరై ఉడికించిన కోడి మాంసం ఫ్రై, ఉడికించిన కోడిగుడ్లు ఉచిత పంపిణీ నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రపంచ ఆరోగ్య సంస్థ వారి ఆదేశాల 70°C డిగ్రీల సెల్సియస్ కంటే ఎక్కువ వేడిలో చికెన్ మరియు గుడ్లు వండడం వల్ల బర్డ్ ఫ్లూ వైరస్ చనిపోతుందని కావున ప్రజలందరూ ఎక్కువ వేడిలో చికెన్, గుడ్లు ఉడికించుకుని తినాలని అవగాహన కోసమే ఈ ఉచిత చికెన్ అండ్ ఎగ్ మేళా నిర్వహించామని తెలియజేశారు. మేళ ప్రారంభించిన గంటలోనే చికెను గుడ్లు అయిపోయాయి.

## జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్పేస్ టెక్నాలజీ పై సెమినార్

ప్రజా భూమి జగ్గంపేట



స్థానిక జగ్గంపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు నేతృత్వంలో స్పేస్ టెక్నాలజీపై సెమినార్ జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య వక్తగా విచ్చేసిన తుంబా, తిరువనంతపురంలో సుదీర్ఘకాలం పనిచేసిన ఇస్రో విశ్రాంత శాస్త్రవేత్త యాళ్ళ శివప్రసాద్ మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనలో ఇస్రో సాధించిన అనేక ఘన విజయాలు మన భారతదేశాన్ని ప్రపంచదేశాలలో అగ్రగామిగా నిలిపాయని తెలిపారు. ఈ సందర్భంగా చంద్రయాన్ – 3, ఆదిత్య – %ూ%1, టెలీ కమ్యూనికేషన్స్, శాటిలైట్ ప్రయోగాలు వంటి అనేక అంశాలపై విద్యార్థినీ విద్యార్థులకు అవగాహన కల్పించారు. ప్రిన్సిపాల్ డా. దేవరపల్లి చెన్నారావు మాట్లాడుతూ అంతరిక్ష పరిశోధనా రంగంలో విద్యార్థినీ విద్యార్థులు అవగాహన కలిగిఉండాలని ఇస్రో వీరికి అనేక అవకాశాలను కల్పిస్తోందని అన్నారు. ఈ కార్యక్రమంలో, వైస్ ప్రిన్సిపాల్ బాలరాజు, ఐక్యూఏసీ కో ఆర్డినేటర్ డా. పి. వి. వి. సత్యనారాయణ, సెమినార్ కన్వీనర్ లు గోపాలకృష్ణ, వారణాసి మల్లికార్జునశర్మ, అకడెమిక్ కో ఆర్డినేటర్ విశ్వేశ్వర్, డా. సత్యలత, దేవీప్రసన్న, పద్మశేఖర్, వెంకట్రావు మరియు ఇతర అధ్యాపకులు పాల్గొన్నారు.

## పేరాబత్తుల రాజశేఖర్ ని గెలిపించమని కోరిన జనసైనికులు



ప్రజా భూమి జగ్గంపేట

ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి శ్రీ కొణిదల పవన్ కళ్యాణ్ గారి ఆదేశాల మేరకు మరియు జగ్గంపేట జనసేన పార్టీ ఇన్చార్జి తుమ్మలపల్లి రమేష్ గారి ఆదేశాల మేరకు జగ్గంపేట నియోజకవర్గం కిర్లంపూడి మండలం రామచంద్రపురం గ్రామం లో ఉభయ గోదావరి జిల్లాల గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గారి కీ గ్రాడ్యుయేట్స్ మొదటి ప్రాధాన్యతను ఓటుని వేసి గెలిపించాలని జనసైనికులు గ్రామం లో ఉన్న గ్రాడ్యుయేట్ ని కలిసి కోరడం జరిగింది .ఈ కార్యక్రమంలో రేవూరి శ్రీనివాస్, కొలమూరు భద్ర ఇతర జనసేన నాయకులు పాల్గొన్నారు.

## కూటమి ప్రభుత్వంలో అభివృద్ధి పరుగులు.

### ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ ను గెలిపించండి.

### రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త కొండబాబు

ప్రజా భూమి జగ్గంపేట




ముఖ్యమంత్రి చంద్రబాబు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం అధికార పగ్గాలు చేపట్టిన నాటి నుంచి రాజధాని అమరావతి, ఆంధ్రుల జీవనాడి పోలవరం ప్రాజెక్టు వంటి అభివృద్ధి పనులు పరుగులు తీస్తున్నాయని రాష్ట్ర ఆర్యవైశ్య వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) తెలిపారు. జగ్గంపేట శాసనసభ్యులు టిటిడి బోర్డు మెంబర్ జ్యోతుల నెహ్రూ, కాకినాడ జిల్లా టిడిపి అధ్యక్షులు జ్యోతుల నవీన్ ఆదేశాలతో ఉమ్మడి ఉభయగోదావరి జిల్లాల పట్టభద్రుల నియోజకవర్గం నుంచి కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఇంటింటికి వెళ్లి పట్టభద్రులను కలిసి మొదటి ప్రాధాన్యత ఓటు రాజశేఖరం కు వెయ్యాలని ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా కొండబాబు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, యువనేతనారాలోకేష్,ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ రాష్ట్ర అభివృద్ధి కోసం, జగ్గంపేట నియోజకవర్గం అభివృద్ధి కోసం అహర్నిశలు శ్రమిస్తున్నారని తెలిపారు. మంత్రి నారా లోకేష్ కృషి ఫలితంగా 8 నెలల కాలంలో రాష్ట్రానికి నాలుగు లక్షల ఉద్యోగాలు వచ్చాయని తద్వారా యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగుపడ్డాయని కొండబాబు వెల్లడించారు. ఎమ్మెల్సీ అభ్యర్థి రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన ఎమ్మెల్సీ ఓటర్లను కోరారు. అనంతరం నమూనా బ్యాలెట్ పత్రాలను పంపిణీ చేసి ఓటు వేసే విధానంపై అవగాహన కల్పించారు.

## కనులు పండుగ కుక్కుటేశ్వర స్వామి కళ్యాణం

ప్రజా భూమి ప్రతినిధి పిఠాపురం

కాకినాడ జిల్లా పిఠాపురం పట్టణంలో పాతుగయ్య క్షేత్రంలో రాజరాజేశ్వరి సమీప ఉమా కుక్టేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవం ప్రారంభమయ్యాయి. స్వామి అమ్మవార్లకు పంచ మృతి స్థానం నిర్వహించారు. ఉత్సవాలకు అంకురార్పణ పూజలు జరిగాయి. ఆలయ ఈవో కాటన్ జగన్మోహన్ శ్రీనివాస్ దంపతులు పూజలో పాల్గొన్నారు. అనంతరం దోశ రోహిణి జరిగింది కుక్కుటేశ్వర స్వామికి 1, రాజరాజేశ్వరి దేవికి లక్ష కుంకుమర్చిన నిర్వహించారు. ఆలయం వద్ద మహిళ భక్తులు పసుపు పోటు వేశారు కల్యాణోత్సవంలో భాగంగా స్వామి అమ్మవార్లకు వెళ్లి పెండ్లి అలంకరణ జరిగింది సాయంత్రం కేతవపల్లి శ్యామసుందర్ శర్మ మరాయి సోదరులు దంపతులు స్వామిని పెళ్లి కుమారుని అమ్మవారిని పెళ్లి కుమార్తెగా అలంకరించారు గజ వాహనంపై గ్రామం ఉత్సవం అనంతరం రామకృష్ణ వాసవి కళ్యాణ కళ్యాణ పరమేశ్వరి కళ్యాణమండపం వద్ద ఆర్యవైశ్య భక్త బృందం సభ్యులు ఎదురు సన్నాయిలు నిర్వహించారు..అంగరంగ వైభవంగా పిఠాపురం కుక్కుటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం దక్షిణ కాశీగా విరాజిల్లుతున్న పిఠాపురం పట్టణం పాదగయ క్షేత్రంలో



కొలువై ఉన్న శ్రీ రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి వారి దివ్య కళ్యాణం సోమవారం రాత్రి అంగరంగ వైభవంగా మంగళ వాయిద్యాలు, వేదమంత్రాలు సాక్షిగా కళ్యాణం జరిగింది. భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పాత గేయ క్షేత్రంలో రాజరాజేశ్వరి సమేత ఉమా కుక్కుటేశ్వర స్వామి కళ్యాణ మహోత్సవాలు భాగంగా రెండో రోజు మంగళవారం ఉదయం 6 గంటలకు కుక్కుటేశ్వర స్వామికి అభిషేకం రాజరాజేశ్వరి దేవికి కుంకుమార్చన సహస్ర చామంతి అచ్చిన ఉదయం 8గంటలకు గ్రామోత్సవం. రాత్రి 7 గంటలకు సాంస్కృతి కార్యక్రమములు జరుగుతాయి.

### మహాశివరాత్రి ఉత్సవాలకు విచిత్ర ఏర్పాట్లు

పాత గేయ క్షేత్రంలో నాలుగు క్యూలైన్లు ఏర్పాట్లు. కలెక్టర్



సన్ మోహన్ 26 న జరిగే మహా శివరాత్రి ఉత్సవాలను పురస్కరించుకుని పిఠాపురం శ్రీ కుక్కుటేశ్వర స్వామి దేవస్థానం దర్శనం నిమిత్తం వచ్చే భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా పటిష్ట ఏర్పాట్లు చేసినట్లు కాకినాడ జిల్లా కలెక్టర్ షణ్మోహన్ సగిలి ఒక ప్రకటనలో తెలిపారు. పిఠాపురం లోని పాద గయాలోగత అనుభవాలు, ప్రజలు సూచనలు, పిఠాపురం పుర ప్రముఖుల సూచనలు మేరకు ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని కాకినాడ జిల్లా కలెక్టర్ షన్మోహన్ సగిలి తెలిపారు.పిఠాపురం పాదగయ క్షేత్రంలో ఇప్పటికి పలుమార్లు కో ఆర్డినేషన్ సమావేశాలు నిర్వహించడం జరిగిందని జిల్లా కలెక్టర్ తెలిపారు.శివరాత్రి నేపథ్యంలో సామాన్య భక్తుల భద్రత సౌకర్యమే లక్ష్యంగా పలు ఏర్పాట్లు చేయడం జరిగిదన్నారు.

ఇతర రాష్ట్రాల నుండి వచ్చే భక్తుల లకు పాదగయా క్షేత్రంలో అందుబాటులో వసతి గృహం వున్నది. ఏసీ డార్మెట్రీ సైతం వినియోగంలో వుంది.

## ఇర్రిపాకలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్న జగ్గంపేట ఎమ్మెల్యే, టిటిడి బోర్డు సభ్యులు జ్యోతుల నెహ్రూ

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట మండలంలోని ఇర్రిపాక గ్రామంలో ఏలేరు నది తీరాన వేంచేసి ఉన్న శ్రీభ్రమరాంబికా సమేత మల్లికార్జున స్వామి, శ్రీదేవి భూదేవి సమేత ప్రసన్న వెంకటేశ్వర స్వామి కొలువైన శివ కేశవుల ఆలయం వద్ద, ద్వాదశ జ్యోతిర్లింగాలు ఏర్పాటు చేసిన ప్రాంతంలో మహాశివరాత్రి పర్వదిన వేడుకలకు ముస్తాబయ్యాయి. జగ్గంపేట శాసనసభ్యులు, తిరుమల తిరుపతి దేవస్థానం పాలకమండలి సభ్యులు, ఇ ర్రిపాక శివ కేశవుల ఆలయ అభివృద్ధి కమిటీ చైర్మన్ జ్యోతుల నెహ్రూ అన్ని ఏర్పాట్లు చేశారు.భక్తుల సౌకర్యార్థం సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దుతున్నారు. భ్రమరాంబిక సమేత మల్లికార్జున ఆలయం అన్ని హంగులు పూర్తి చేసుకుని భక్తుల దర్శనార్థం వేచి ఉంది. ప్రత్యేక ఆకర్షణగా శివ కేశవులు కొలువైన కోటి లింగేశ్వరుడు, ప్రసన్న వెంకటేశ్వర స్వామి వాయు ప్రతిష్ట ద్వారా భక్తులకు దర్శనమిస్తున్నారు. ద్వాదశ జ్యోతిర్లింగాలతో ప్రకృతిలో నిద్రాణమై ఉన్న శివశక్తిని పూజ, భజన, లీల, శ్రవణాదులతో మేల్కొలిపి తాను శివుడై సర్వాన్ని శివ స్వరూపంగా భావించి దర్శించడమే నిజమైన జాగరణ. ఆధ్యాత్మిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టారు. ఆలయంలో తెల్లవారుజాము నుంచే రుద్రాభిషేకం, బిల్వార్చనలు, అభిషేకం, అఖండ హారతి, సర్వ దర్శనం, సాయంత్రం భ్రమరాంబ మల్లికార్జున కల్యాణోత్సవం, లింగోద్భవ పూజలు కనుల పండువగా నిర్వహించేలా ఆలయ నిర్వహణ ఏర్పాట్లు ఆలయ కమిటీ చేశారు. ద్వాదశ జ్యోతిర్లింగాలు, శివ కేశవుల దర్శనార్థం వచ్చే భక్తులందరికీ తీర్థ ప్రసాదాలు అందిస్తారు.

## పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో డొక్కా సీతమ్మ క్యాంటీన్లో అన్నదానం

### తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో జగ్గంపేట లో డొక్కా సీతమ్మ క్యాంటీన్

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట నియోజకవర్గ కేంద్రమైన జగ్గంపేటలో పాత పోలీస్ స్టేషన్ వద్ద సార్వత్రిక ఎన్నికల అనంతరం ప్రతీ మంగళవారం జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ మరియు తుమ్మలపల్లి సత్యనారాయణ భూపతి చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ తుమ్మలపల్లి రమేష్ ఆధ్వర్యంలో డొక్కా సీతమ్మ ఉచిత క్యాంటీన్ ను నిర్వహిస్తున్నారు .ఈ డొక్కా సీతమ్మ క్యాంటీన్ ప్రతి మంగళవారం ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం వరకు ఈ అన్నదానం జరుగుతుంది. ప్రతివారం పేదలు, ఇతర ప్రాంతాల నుంచి జగ్గంపేట పని మీద వచ్చే వారు ఇక్కడ అన్నం స్వీకరించడం జరుగుతుంది. ఈ సందర్భంగా జనసేన నాయకులు మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదల పవన్ కళ్యాణ్ గారు స్ఫూర్తితో గత ఎన్నికల అనంతరం నుండి జగ్గంపేట జనసేన పార్టీ ఇంచార్జ్ తుమ్మలపల్లి రమేష్ తన సొంత ఖర్చులతో ఈ డొక్కా సీతమ్మ అన్నదానం కార్యక్రమం నిర్వహిస్తున్నారు అని అన్నారు.ఈ కార్యక్రమం లో రాజనాల శ్రీను,సూరపురెడ్డి నరేష్,మాదారపు వీరబాబు ,గోన శివ,గంధం శ్రీనివాస్, మొగిలి గంగాధర్, మండపాక బాపన్నదొర,గంధం రమేష్,సలాది కనకరాజు,గనుకుల నాగార్జున ఇతర నాయకులు పాల్గొన్నారు.

## ఘనంగా వివేకానంద 17 వ వార్షికోత్సవం :సాంస్కృతిక కార్యక్రమాలతో అలరించిన విద్యార్థులు

ప్రజా భూమి జగ్గంపేట



జగ్గంపేట శ్రీ స్వామి వివేకానంద విద్యా సంస్థల 17 వ వార్షికోత్సవం విద్యా సంస్థ ప్రాంగణంలో ప్రిన్సిపాల్ అండ్ కరెస్పాండెంట్ ఒమ్మి రఘురామ్ అధ్యక్షతన విద్యా సంస్థ ప్రాంగణంలో జరిగింది. ఈ వేడుకకు జగ్గంపేట ప్రభుత్వ మోడల్ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డి చెన్నారావు ముఖ్య అతిథిగాను, జగ్గంపేట జడ్పీటీసి ఒమ్మి బిందుమాధవి గౌరవ అతిథిగా పాల్గొన్నారు.జ్యోతి ప్రజ్వలన తో కార్యక్రమం ప్రారంభించారు.కార్యక్రమంలో ముఖ్య అతిథిగా చెన్నారావు మాట్లాడుతూ ప్రస్తుతం పిల్లలు సెల్ ఫోన్ కి బానిసలు అయ్యారని.మారుతున్న టెక్నాలజీ అందరికీ అవసరమే అని కానీ టెక్నాలజీ కి మనం బానిసలు కాకూడదని అన్నారు. తల్లిదండ్రులు పిల్లలు సెల్ ఫోన్ చదువుకే వాడుతున్నారా లేదా తప్పుడు మార్గాలకు వాడుతున్నారా పరిశీలించాలి అన్నారు.తప్పు చేసిన పిల్లలను తల్లిదండ్రులు వెనకేసుకు రాకూడదని, గురువుకి ప్రాధాన్యత ఇచ్చి పిల్లల ఎదుగుదలకు సహకరించాలి అన్నారు. రఘురామ్ మాట్లాడుతూ వివేకానంద విద్యా సంస్థ విలువలతో కూడిన విద్యను అందించడానికి ఏర్పాటు చేశామని, సాధారణ విద్యార్థులతో అసాధారణ ఫలితాలు సాధిస్తున్నామని, వేల సంఖ్యలో ఈ 17 సంవత్సరాలలో ఉన్నత స్థితికి చేరుకుని దేశ విదేశాలలో స్థిరపడి వివిధ వృత్తి, ఉద్యోగ వ్యాపారాల్లో రాణించారు అన్నారు. జగ్గంపేట పరిసర ప్రాంతాల్లో అతిపెద్ద సొంత బిల్డింగ్, ఆట స్థలం, వసతులు కల్గిన ప్రయివేటు విద్య సంస్థ వివేకానంద అన్నారు.భవిష్యత్తు లో మరింత కష్ట పనిచేస్తామని దానికి తల్లిదండ్రులు సహకరించాలని అన్నారు. సంస్థ మేనేజింగ్ డైరెక్టర్ ఒమ్మి లక్ష్మీ తేజస్వీ మాట్లాడుతూ నేను ఇదే విద్యా సంస్థల్లో 1 వ తరగతి నుండి ఇంటర్ వరకు చదువు కొని ఇప్పుడు ఇదే సంస్థలో మేనేజింగ్ డైరెక్టర్ గా బాధ్యతలు తీసుకోవడం ఆనందంగా ఉంది అన్నారు. 2025 – 26 సంవత్సరానికి నూతనంగా కిడ్స్ ఆర్ కిడ్స్ స్కూల్ ఇదే ప్రాంగణంలో ప్రారంభిస్తున్నాం అని, అలానే మహిళా జూనియర్ కళాశాల ను కూడా ప్రారంభిస్తున్నామని సహకరించాలి అని కోరారు. ఈ వేడుకలో విద్యార్థులు దేశభక్తి, వెస్టన్, ఫోక్, స్కిట్స్ తదితర పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించారు. పిల్లలు వచ్చిన వారికి బ్లడ్ గ్రూప్ టెస్ట్ లు నిర్వహించారు. పిల్లలు పలు మోడల్స్ తయారు చేసి ప్రదర్శించారు.ఈ వేడుకలో పలువురు పూర్వ విద్యార్థులు, తల్లిదండ్రులు వివేకానంద విద్యాసంస్థ వారికి ఎలా ఉపయోగపడిందో తెలియజేసేలా ప్రసంగాలు చేశారు.కార్యక్రమంలో వివేకానంద సిబ్బంది, తల్లిదండ్రులు,పూర్వ విద్యార్థులు, పెద్ద ఎత్తున జగ్గంపేట పరిసర ప్రాంతాలు నుండి పాల్గొన్నారు.



## 20 ఏళ్లుగా సాగు చేసుకుంటున్నా, భూములపై సాగుదాలకు పట్టాలు మంజూరు చేయాలి

### ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు

ప్రజాభూమి, గోకవరం




శివరాం పట్నం గ్రామంలో గత 20 ఏళ్లుగా పేదలు సాగు చేసుకుంటున్నా సీలింగ్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేస్తూ ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా కమిటీ ఆధ్వర్యంలో గోకవరం మండలం శివరామ పట్నంలో ధర్నా నిర్వహించారు. తమ పేర్లు ఆన్లైన్లో నమోదు చేయాలని, పట్టాలు మంజూరు చేయాలంటూ సాగుదారులు నినదించారు.ఈ సందర్భంగా ఆంధ్రప్రదేశ్ రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ శివరామ పట్నంలో గల సర్వేనెంబర్ 4/1,34/1,35/2c,36/2aలో 36 ఎకరాల 39 సెంట్లు సీలింగ్ భూమిని అదే గ్రామానికి చెందిన నిరుపేదలు గత ఇరవై ఏళ్లుగా సాగు చేసుకుంటూ జీవనోపాధి పొందుతున్నారన్నారు. గత సంవత్సరం జరిగిన రీ సర్వేలో ఆన్లైన్లో వేరే వాళ్ళ పేర్లను నమోదు చేశారని, సర్వేలో తప్పులు తడకలు ఉన్నాయని వారి ఆరోపించారు. తక్షణమే ఈ అవకతవకలపై సమగ్ర విచారణ జరిపించి, 20 ఏళ్లుగా సాగులో ఉన్న నిరుపేదల పేర్లను ఆన్లైన్లో నమోదు చేసి, ఆ భూములపై పట్టాలు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో ఉద్యమం చేపడుతామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఏపీ ఆర్ సి ఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బి రమేష్, సహాయ కార్యదర్శి కడితే సతీష్, డివిజన్ కార్యదర్శి డి సురేష్, కరణం జి బాబు, కొల్లేటి అర్జున్, జోకా పెద్ద తదితరులు నాయకత్వం వహించారు.

## ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్ట భద్రత ఉండాలి

### - ఈవీఎం గోడౌన్లను తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి బ్యూరో, అనంతపురము



ఈవీఎం గోడౌన్ల వద్ద పటిష్టమైన భద్రత ఉండాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. ఆదేశించారు. మంగళ వారం స్థానిక నగరంలోని పాత ఆర్డీఓ కార్యాలయం కాంపౌండ్ పక్కనున్న ఈవీఎం గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేశారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు నెలవారీ తనిఖీల్లో భాగంగా ఈవీఎంలను భద్రపరిచిన గోడౌన్లను జిల్లా కలెక్టర్ తనిఖీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఈవీఎం గోడౌన్ వద్ద భద్రతా చర్యలను, లాక్ బుక్ లను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, ఈవీఎం గోడౌన్ల వద్ద సెక్యూరిటీ లాక్ బుక్ లు అందరికీ అర్థమయ్యేలా నమోదు చేయాలన్నారు. లోటుపాట్లు లేకుండా భద్రతా చర్యలను చేపట్టాలని ఏఎస్ఐని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ ఏ.మలోల, ఆర్డీఓ కేశవనాయుడు, కలెక్టరేట్ కోఆర్డినేషన్ సెక్షన్ సూపరింటెండెంట్ యుగేశ్వరి దేవి, ఎన్నికల విభాగం డిప్యూటీ తహసిల్దార్ కనకరాజ్, తదితరులు పాల్గొన్నారు.

## ఆటపాటల ద్వారా విద్యాబోధన సాగాలి

### -ముగిసిన జ్ఞాన జ్యోతి శిక్షణా కార్యక్రమం

ప్రజాభూమి, హిందూపురం టౌన్



అంగన్వాడీ కేంద్రాల్లో చిన్నారులకు ఆటపాటల ద్వారా విద్యా బోధన సాగించాలని మండల విద్యాశాఖ అధికారి, కోర్సు డైరెక్టర్ గంగప్ప సూచించారు. గత వారం రోజులుగా పట్టణంలోని మహాత్మా గాంధీ మున్సిపల్ ఉన్నత పాఠశాల ఆవరణలో జరుగుతున్న జ్ఞానజ్యోతి శిక్షణా తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ, ఎంజీఎం పాఠశాలలో జరిగిన జ్ఞాన జ్యోతి శిక్షణ పొందిన ఉపాధ్యాయులు క్షేత్రస్థాయిలో విద్యార్థుల స్థాయికి దిగి బోధించాలని సూచించారు. పిల్లలను ఆటల, పాటల ద్వారా ఆకర్షించుకోవాలని, ఎవరిని ఇబ్బంది పెట్టకుండా బోధించాలని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అంగన్వాడీ టీచర్లకు గ్రాట్యూటి ఇచ్చే పథకం గురించి వివరించారు. ఇందుకు గాను అంగన్వాడీ కార్యకర్తలు ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేశారు. అనంతరం శిక్షణ పొందిన అంగన్వాడీలు మాట్లాడుతూ, ఈ శిక్షణ చాలా అద్భుతంగా ఉందని విద్యార్థుల భౌతిక, మానసిక మేధో శక్తికి ఉపయోగపడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ-2 ప్రసన్నలక్ష్మి, ఎంజీఎం హెచ్ఎం సామ్రాజ్యం, సిడిపిఓ శాంతి, ఐసిడిఎస్ సూపర్వైజర్లు జయమ్మ, సరస్వతమ్మ, అనిత హాజరుకాగా రిసోర్స్ పర్సన్లుగా గోపాల్, జనార్దన్, హరిప్రసాద్, శ్రీనివాసులు వ్యవహరించారు.

## బాగా చదువుకొని అందరికీ మంచి పేరు తీసుకురండి

### గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాల విద్యార్థినిలకు ఎంపీ అంబికా సూచన

### అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జామెట్రీ బాక్స్ లు, ఎగ్జామ్ పాడ్స్ పంపిణీ చేస్తే ఎంపీ

ప్రజాభూమి, అనంతపురము



విద్యార్థులు బాగా చదువుకొని తల్లిదండ్రులకు, ఉపాధ్యా యులకు, గ్రామానికి, తద్వారా జిల్లాకు మంచి పేరు తీసుకు రావాలని, ఉన్నత హోదాలో విజయం సాధించాలని అనంతపురం ఎంపీ అంబికా లక్ష్మీనారాయణ సూచించారు. స్థానిక నగరంలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన సంక్షేమ గురుకుల పాఠశాలలో అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో జరుగు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబకా లక్ష్మీనారాయణ పాల్గొన్నారు. అంబికా ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు పరీక్షల్లో ఉపయోగపడు క్వాలిటీ జామెంట్రీ బాక్స్ 55 మంది విద్యార్థులకు, తొమ్మిదో తరగతి విద్యార్థులకు 40 మందికి క్వాలిటీ పరీక్షల అట్టలను ఎంపీ చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు, ప్రిన్సిపల్ పార్వతి, ప్రభుత్వ ఆస్పత్రి అభివృద్ధి కమిటీ సభ్యులు నరసింహులు, గుంతకల్ రైల్వే సభ్యులు శివప్రసాద్, రిటైర్డ్ హెచ్ఎం ఆంజనేయులు, రవికుమార్, బందుక రాజా, టిడిపి నాయకులు చెన్నప్ప, మంజునాథ్, లింగారెడ్డి, పాఠశాల ఉపాధ్యాయులు, పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.


## మహాగణపతి, సుదర్శన హోమం తో ప్రారంభమైన శివరాత్రి బ్రహ్మోత్సవాలు.


### బ్రహ్మోత్సవాలకు తరలిరండి.

### ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్.

ప్రజా భూమి, లేపాక్షి:

ప్రపంచ పర్యాటక క్షేత్రంగా పేరొందిన లేపాక్షి వీరభద్రాలయంలో మహాగణపతి ,సుదర్శన హోమం తో శివరాత్రి బ్రహ్మోత్సవాలు మంగళవారం ప్రారంభమయ్యాయి. ఆలయ ధర్మకర్తల మండలి చైర్మన్ కరణం రమానందన్ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు ప్రారంభమయ్యాయి. ఆలయ ప్రధానార్చకులు లక్ష్మీనరసింహ శర్మ, శ్రీనివాస్ కుమార్ దుర్గాదేవి, వీరభద్ర స్వాములకు అభిషేకార్చనలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజ కార్యక్రమాలు జరిగాయి. ఆగమికులు సునీల్ శర్మ నేతృత్వంలో వేద పండితులు మహాగణపతి పూజలు నిర్వహించారు. అనంతరం సుదర్శన హోమాన్ని నిర్వహించారు. 12 గంటలకు మహా పూర్ణాహుతి కార్యక్రమం జరిగింది. ఈ పూర్ణాహుతి కార్యక్రమాల్లో టిడిపి జిల్లా అధ్యక్షులు అంజినప్ప, దుర్గా నవీన్, నరసింహమూర్తి పాల్గొన్నారు. సాయంత్రం ఐదు గంటలకు శివపార్వతుల గ్రామోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయం నుండి ప్రధాన వీధుల గుండా నంది విగ్రహం వరకు స్వామివారి గ్రామోత్సవ కార్యక్రమం జరిగింది. రాత్రి 7:30 గంటలకు ధ్వజారోహణం, అంకురార్పణ కార్యక్రమాలను ఆగమికులు సునీల్ శర్మ వేదమంత్రాల మధ్యన నిర్వహించారు. అదేవిధంగా బుధవారం ఉదయం ఎనిమిది గంటలకు అభిషేకార్చనలు, 11 గంటలకు వృషభ వాహనోత్సవం,మధ్యాహ్నం 12 గంటలకు రుద్ర హోమం, సాయంత్రం ఐదు గంటలకు స్వామివారి కల్యాణోత్సవం, రాత్రి 8 గంటల నుండి నాలుగు యామముల పూజలు నిర్వహించడం జరుగుతుందని ఆలయ కార్యనిర్వహణాధికారి నరసింహమూర్తి తెలిపారు.





## "అమృత్" పనులను వేగవంతం చేయాలి- జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి.

ప్రజాభూమి, అనంతపురము






జిల్లాలో అమృత్ 1.0, 2.0 పనులను వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి. సంబంధిత అధికారులను ఆదేశించారు. మంగళవారం స్థానిక కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో జిల్లా స్థాయి అడ్వైజరీ మానిటరింగ్ కమిటీ సమావేశాన్ని జిల్లా కలెక్టర్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, అనంతపురం, గుంతకల్లు, తాడిపత్రి, తదితర మున్సిపాలిటీలలో అమృత్ 1.0, 2.0 కింద చేపట్టిన పనులను త్వరితగతిన పూర్తి చేయాలని ఆదేశించారు. పనుల పూర్తిపై క్షేత్రస్థాయి ఇంజనీరింగ్ అధికారులు ప్రత్యేక చొరవ తీసుకుని పని చేయాలని, ఆయా ప్రాజెక్ట్ లను గడువులోపు పూర్తి చేయాలన్నారు. ఎక్కడైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలన్నారు. ప్రాజెక్ట్ లను పూర్తి చేస్తేనే ఇంజనీరింగ్ అధికారులకు విలువ ఉంటుందన్నారు. పూర్తి అయ్యే దశలో ఉన్న వాటిని పూర్తి చేసి ప్రారంభించాలన్నారు. మరోసారి నిర్వహించే అమృత్ సమావేశానికి మున్సిపల్ స్థాయి ఇంజనీరింగ్ అధికారులు కూడా హాజరు కావాలన్నారు. ఈ సమావేశంలో పబ్లిక్ హెల్త్ ఈఈ ఆదినారాయణ, ఏపీఎస్పీడీసీఎల్ ఎస్ఈ శేషాద్రి శేఖర్, ఉద్యాన శాఖ టెక్నికల్ అధికారి పల్లవి, మున్సిపల్ ఈఈలు రాధాకృష్ణ, షాకిల్ హుస్సేన్, మున్సిపల్ కమిషనర్ లు, తదితరులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేసిన ఎంపీ

ప్రజాభూమి, అనంతపురము





స్థానిక హౌసింగ్ బోర్డులో ఉన్న గిరిజన గురుకుల సంక్షేమ పాఠశాలను అనంతపురం పార్లమెంట్ సభ్యులు అంబికా లక్ష్మీనారాయణ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ, పాఠశాలలో భోజన వసతి ఏ విధంగా ఉంది, అన్ని వసతులు కలిపిస్తున్నారా? అంటూ విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ గురుకుల పాఠశాలలో చదివే ప్రతి పేద విద్యార్థికి ప్రభుత్వం నుంచి వచ్చే ప్రతిదీ సరైన సమయంలో అందజేయాలని ప్రిన్సిపల్ కు సూచించారు. అలాగే, ఉపాధ్యాయులతో మాట్లాడుతూ.. పిల్లలకు చక్కటి క్రమశిక్షణ నేర్పించాలని, పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచేటట్ల కృషి చేయాలని తెలియజేశారు. ఈ సందర్భంగా భోజనం బాగున్నదని సంతృప్తిని వ్యక్తం చేశారు. చిన్న చిన్న మార్పులు చేస్తే భోజనం మరింత రుచిగా ఉంటుందని వంట వారికి సూచించారు. తాను ఎప్పుడైనా ఆకస్మికంగా తనిఖీ చేస్తానని అధికారులకు, ఉపాధ్యా యులకు తెలియజేశారు. అనంతరం విద్యార్థులతో కలసి ఎంపీ భోజనం చేశారు. విద్యార్థులు ఏ సమయం అయినా, ఏదైనా అవసరం ఉంటే తనను సంప్రదించవచ్చని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గిరిజన సంక్షేమ అధికారి రామాంజనేయులు, ప్రిన్సిపాల్ పార్వతి, రీటెడ్ హెచ్ఎం ఆంజనేయులు, ఉపాధ్యాయులు, స్థానిక నాయకులు హాజరయ్యారు.

## కృష్ణానది యాజమాన్య బోర్డును కర్నూలులో ఏర్పాటు చేయాలి

### -హంద్రీనీవా కాలువ లైనింగ్ రద్దు చేయాలి

### -రాయలసీమ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయాలి

ప్రజాభూమి, హిందూపురం టౌన్





విభజన చట్టంలో కృష్ణానది యాజమాన్య బోర్డును ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఏర్పాటు చేయాలని పేర్కొనడం జరిగిందని, అందుకు అనుగుణంగా కర్నూలులో కృష్ణానది యాజమాన్య బోర్డును ఏర్పాటు చేయాలని జలసాధన సమితి నేతలు డిమాండ్ చేశారు. మంగళవారం కృష్ణానది యాజమాన్య బోర్డు కర్నూలులో ఏర్పాటు చేయాలని, హంద్రీనీవా కాలువ లైనింగ్ రద్దుచేసి వెడల్పు చేయాలని, రాయలసీమ ప్రాజెక్టులకు ప్రత్యేక బడ్జెట్ విడుదల చేయాలని, మడచ్చురా బ్రాంచ్ కాలువ వెడల్పు చేయాలన్న డిమాండ్లతో జలసాధన సమితి ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జలసాధన సమితి నేతలు, ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షుడు రామ్ కుమార్, ప్రధాన కార్యదర్శి గంగిరెడ్డి, హిందూపురం డివిజన్ అధ్యక్షులు ధనాపురం వెంకట్రామిరెడ్డిలు మాట్లాడుతూ, కృష్ణానది బోర్డును విజయవాడకు తరలించాలన్న ప్రభుత్వ నిర్ణయం వల్ల రాయలసీమ ప్రాజెక్టులకు అన్యాయం జరుగుతుందని ఆందోళన వ్యక్తం చేశారు. కృష్ణా, గుంటూరు జిల్లాలో 31,52,000 ఎకరాల సాగు భూమికిగాను 23,41,395 ఎకరాలకు కృష్ణాజలాలు 324 టిఎంసీలు 74 శాతం అందుతున్నాయని, రాయలసీమలోని 98 లక్షల ఎకరాలకుగాను 144 టీఎంసీలు అంటే 15 శాతానికి, అనంతపురం జిల్లాలో 3 శాతానికి మాత్రమే కృష్ణా జలాలు అందుతున్నాయని పేర్కొన్నారు. అతి తక్కువ వర్షపాతం, అతి తక్కువ నదీజలాలు పారే రాయలసీమలో కృష్ణానది బోర్డు ఏర్పాటు చేయకుండా, వర్షపాతం ఎక్కువ ఉండి అధికశాతం కృష్ణాజలాలు అందే ప్రాంతంలో, ప్రకాశం బ్యారేజ్ నుండి ఏటా వందల టిఎంసీలు సముద్రం పాలయ్యే విజయవాడలో ఏర్పాటు చేయడం అన్యాయమని తెలిపారు. కరువు ప్రాంతమైన రాయలసీమలో కృష్ణానది ప్రవహిస్తున్న కర్నూలు, కృష్ణానది బోర్డు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. అదే విధంగాహంద్రీనీవా ప్రాజెక్టు ద్వారా కర్నూలు, అనంతపురం, కడప, చిత్తూరు జిల్లాలో 6 లక్షల ఎకరాలకు నీరు అందించాల్సి వుండగా కేవలం 150-200 చెరువులకు అరకొరగా నింపుతున్నారని, ఇలాంటి పరిస్థితులలో మల్యాల నుండి జీడిపల్లి వరకు 3850 క్యూసెక్కుల కాలువ వెడల్పు చేయటానికి, జీడిపల్లి నుండి క్రిందకు కాలువ వెడల్పు చేయకుండా కాలువ లైనింగు చేయటానికి ప్రభుత్వం 404-405 జీఓలను విడుదల చేయటం వల్ల రాయలసీమకు ప్రధానంగా ఉమ్మడి అనంతపురం జిల్లాకు తీవ్ర అన్యాయం జరుగుతుందన్నారు. సంబంధిత జీఓలను రద్దు చేసి మల్యాల నుండి జీడిపల్లి వరకు హంద్రీనీవా కాలువను 10వేల క్యూసెక్కులకు, జీడిపల్లి నుండి క్రిందకు 6వేల క్యూసెక్కులకు కాలువ వెడల్పు చేయాలని, పిల్ల కాలువలు ఏర్పాటు చేసి ఉమ్మడి అనంతపురం జిల్లాలో 3,45,000 ఎకరాలకు, రాయలసీమలో 6 లక్షల ఎకరాల కొత్త ఆయకట్టుకు నీరివ్వాలని కోరారు. కాగా రాయలసీమ ప్రాజెక్టు హంద్రీనీవా, గాలేరునగిరి, తెలుగు గంగ ప్రాజెక్టు 35 సంవత్సరాల గడిచినా నేటికీ పూర్తీ కాలేదని, దానికి కారణం రాష్ట్ర బడ్జెట్ లో సరైన నిధులు కేటాయింపులు చేయకపోవటమేనని పేర్కొన్నారు. రాష్ట్ర విభజన జరిగిన నాటి నుండి 10 సంవత్సరాలలో రాష్ట్ర బడ్జెట్ లో 19,26,204 కోట్ల రూపాయలు ఖర్చు చేస్తే అందులో సాగునీటి రంగానికి చేసిన ఖర్చు 1,05,581 కోట్ల రూపాయలు (5.48శాతం), ఇందులో 15వేల కోట్ల రూపాయలు మాత్రమే రాయలసీమ ప్రాజెక్టులకు ఖర్చు చేశారని, అంటే 15 శాతం మాత్రమే మిగతా 85 శాతం కోస్తాంధ్రా ప్రాంతంలో 90వేల కోట్ల రూపాయలు ఖర్చు చేశారని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ భూభాగంలో రాయలసీమ 45 శాతం భూభాగం ఉందని, ఆ లెక్క ప్రకారం సాగునీటి బడ్జెట్ లో రాయలసీమకు 45 శాతం నిధులు కేటాయించాలని, రాయలసీమ ప్రాజెక్టులు ప్రారంభించి 35 సంవత్సరాలు గడిచినా నేటికీ పూర్తీ కాలేదని ఆందోళన వ్యక్తం చేశారు. వచ్చే రెండేళ్లలో రాయలసీమ ప్రాజెక్టులు పూర్తీ చేయటానికి 30వేల కోట్ల రూపాయలు ప్రత్యేక బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. దీనికి తోడు మడకశిర బ్రాంచ్ కెనాల్ సామర్థ్యం తక్కువ వున్నందున 265 చెరువులకు నీళ్లు ఇవ్వాల్సి వుండగా కేవలం 35 నుండి 45 చెరువులకు మాత్రమే నీరు అందిస్తున్నారని, మడకశిర బ్రాంచ్ కెనాల్ ను 1500 క్యూసెక్కులకు వెడల్పు చేసి పెనుకొండ, రొద్దం, సోమందేపల్లి, లేపాక్షి, హిందూపురం, పరిగి, మడకశిర నియోజకవర్గాలలోని 265 చెరువులకు నీరు ఇచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఆయా సమస్యలను పరిష్కరించి రాయలసీమను కరువు, వలస, రైతుల ఆత్మహత్యల నుంచి కాపాడాలని కోరారు. అనంతరం డిప్యూటీ తహసిల్దార్ మైనుద్దీన్ కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఓపిడిఆర్ రాష్ట్ర అధ్యక్షులు శ్రీనివాసులు, జల సాధన సమితి నాయకులు, రచయిత సడ్లపల్లి చిదంబర రెడ్డి, పట్టు రైతు సంఘం అధ్యక్షులు సోంకుమార్, డిసిసి బ్యాంకు మాజీ అధ్యక్షులు ఆనంద రంగారెడ్డి, పర్యావరణవేత్త భాస్కర్ రెడ్డి, తిప్పేస్వామి ,నవీన్, సిద్ధారెడ్డి, ఉమర్ ఫరూక్, న్యాయవాది ఇందాద్, సిపిఐ వినోద్ కుమార్, చౌడప్ప, సిపిఐ నాయకులు శివప్ప, కార్మిక నాయకుల రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టం, ప్రజల చేతిలో వజ్రాయుధం! ప్రభుత్వం చేతిలో కీలుబొమ్మ!

ప్రజాభూమి, అనంతపురం




డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ మహనీయుడు చెప్పినట్లు సమాచార హక్కు చట్టమైనా, భారత రాజ్యాంగమైనా సమర్థవంతుని చేతిలో ఉంటే వజ్రాయుధం, అసమర్థుని చేతిలో చిత్తుకాగితమే. నేడు సమాచార హక్కు చట్టం పరిస్థితి కూడా అంతే. ప్రజల చేతిలో వజ్రాయుధమే, కానీ దానిని అమలు చేసే ప్రభుత్వాల చేతిలో కీలుబొమ్మ అని అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి రమణ ఒక ప్రకటనలో అన్నారు. ఏ అధికార యంత్రాంగం నియంత్రణ కింద ఉన్న సమాచారాన్ని అయినా పొందగలిగే హక్కు, సమాచార హక్కు చట్టానికి ఉన్నది. దాపరిక సమాజాన్ని ఖండ ఖండాలు చేసి, దాపరికం లేని సమాజాన్ని సృష్టించడమే దీని ఉద్దేశం. ఈ చట్టం ద్వారా, మనకు ప్రభుత్వ ఆఫీసులలో కావాల్సిన పత్రాలు, చేసినపనులు, రికార్డులు, వాటి సర్టిఫైడ్ కాపీలు, ఫ్లాపీలు, టేపులు, వీడియో క్యాసెట్లు, కంప్యూటర్ లో నిక్షిప్తమైన ప్రింట్ అవుట్ లు పొందవచ్చును. సమాచార హక్కు చట్టం ద్వారా, గ్రామస్థాయి సమాచారం కొరకు దరఖాస్తుకు రుసుము లేదు, మండల స్థాయిలో ఐదు రూపాయలు, మిగిలిన ప్రభుత్వ యంత్రాంగం దరఖాస్తులకు పది రూపాయలు, క్యాష్, డిడి, చెక్ రూపంలో అకౌంట్ ఆఫీస్, లేదా ఆయా సంబంధిత అధికార యంత్రాంగం సిఫార్సు చేయబడ్డ ఉద్యోగికి ఇచ్చి రసీదు పొందవలెను. ఏ4 లేక ఏ3 సైజులో ప్రింట్ చేసిన మెటీరియల్ 21 రూపాయలు, ఏ4 లేక ఏ3 సైజు కంటే పెద్ద సైజు ప్రింట్ చేయాలంటే వాటికి అయ్యే ఖర్చు చెల్లించాలి. ఎలక్ట్రానిక్ రూపంలో ఫ్లాపీలు కావాలంటే 1.44 ఎంబి ఫ్లాపీకి 50 రూపాయలు,700 ఎంబి సిడి 100 రూపాయలు, సిడి, డివిడి 200 రూపాయలు, శాంపిల్స్ మరియు మోడల్స్ కు అసలైన ఖర్చు, ప్రత్యక్ష రికార్డుల తనిఖీకి మొదటి గంటకు రుసుం లేదు, తర్వాత ప్రతి 15 నిమిషాలకు ఐదు రూపాయలు, పోస్ట్ ద్వారా పంపించవలసిన మెటీరియల్ కు పోస్టేజీ ఖర్చులతో పాటు అదనంగా నియమాల ప్రకారం చెల్లించవలెను. గ్రామస్థాయి సమాచారానికి కార్యదర్శి, మండల స్థాయిలో ఎంపీడీవో ప్రజా సమాచార అధికారులుగా ఉంటారు. సెక్షన్ 7(5)(1) ప్రకారం సమాచారాన్ని పొందే హక్కు, సెక్షన్ 6(3) ప్రకారం పొరపాటు అభ్యర్థనను బదిలీ చేసుకునే హక్కు ఉంటుంది. చట్టసభలు చట్టాలను తయారు చేస్తాయి. అదే సందర్భంలో వాటి నుంచి తప్పించుకునే మార్గాలను కూడా సృశిస్తాయి, అచ్చం అలాగే ప్రజల చేతిలో వజ్రాయుధమని చెప్పుకుంటున్న సమాచార హక్కు చట్టానికి కూడా కమీషనరేట్లను, వాటికి కమిషనర్లను ఏర్పాటు చేశారు. కానీ ఆ నియామకాలను ప్రభుత్వాల చేతిలో పెట్టారు, అందువల్ల వాటికి స్వయం ప్రతిపత్తి ఉండడం లేదు, ఇంకేముంది ప్రభుత్వం చెప్పినట్లే కమిషనర్లు, కమిషనరేట్లు నడుచుకోవాల్సిందే, అందుకే చట్టం వచ్చి 20 సంవత్సరములు గడుస్తున్నా వాటి ప్రయోజనాలు అంతంత మాత్రమే, అందుకే వజ్రాయుధం కాస్త తుప్పు పట్టింది, దీనికి ప్రజా చైతన్యమనే పదును పెట్టడం ఆవశ్యం ఎంతైనా ఉందన్నారు

## ఉత్తమ మార్కులు సాధించాలి

### మున్సిపల్ చైర్మన్ డిఈ రమేష్ కుమార్

ప్రజాభూమి, హిందూపురం టౌన్




విద్యార్థులు కష్టపడి బాగా చదివి ఉత్తమ మార్కులు సాధించి పాఠశాల, తల్లిదండ్రులకు కీర్తి ప్రతిష్టలు తీసుకురావాలని మున్సిపల్ చైర్మన్ డి ఈ రమేష్ కుమార్ సూచించారు. పురపాలక సంఘం పరిధిలో ని 5వ వార్డు అజీజియా ఉర్దూ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మంగళవారం పదవ తరగతి విద్యార్థుల వీడ్కోలు సమావేశ కార్యక్రమం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రంగనాయకులు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ, విద్యార్థులు లక్ష్యసాధనకు అంకితభావంతో కృషి చేయాలన్నారు. క్రమశిక్షణ, పట్టుదలతో శ్రమిస్తే ఏదైనా సాధించవచ్చని తెలిపారు. విద్యార్థి జీవితంలో పదవ తరగతి ఎంతో కీలకమైందని, ఇక్కడ ఉత్తమ మార్కులు సాధిస్తే భవిష్యత్తు బంగారమయంగా ఉంటుందన్నారు. త్వరలో ప్రారంభమయ్యే వార్షిక పరీక్షలకు పూర్తిస్థాయిలో విద్యార్థులు సన్నద్ధం కావాలన్నారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్మన్ ను ఉపాధ్యాయులు ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ ఇర్షాద్ అహమ్మద్, నాయకులు అజ్మతుల్లా, పాఠశాల కమిటీ చైర్మెన్ నూరుల్లా ఖాన్, బోధన, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కలుషిత ఆహారంతో అనారోగ్యానికి గురైన విద్యార్థులు

ప్రజాభూమి అమలాపురం



అమలాపురం శివారు చల్లపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని జగ్గరాజు పేట ప్రభుత్వ పాటశాల లో చదువుతున్న విద్యార్థులు మంగళ వారం కలుషిత ఆహారం తిని అనారోగ్యానికి గురయ్యారు.వెంటనే వీరిని అమలాపురం ప్రభుత్వఏరియా ఆసుపత్రికి తరలించారు. వారంతా అక్కడ చికిత్స పొందుతున్నారు. అస్వస్థకు గురైన విద్యార్థుల తల్లి దండ్రులు ఆందో ళన చెందు తున్నారు. బహుజన సమాజ్ పార్టీ నియోజకవర్గం ఇన్ చార్జి పొలమూరి మోహన్ బాబు వెంటనే ఆసుపత్రికెళ్లి మెరుగైన వైద్య సేవలందించాలని వైద్యాధికారులను కోరారు. కలుషిత ఆహరంనకు బాధ్యులైన వారి పై కఠినమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇదిలా వుండగా సమాచారం తెలుసుకున్న అమలాపురం శాసనసభ్యులు అయితాబత్తుల ఆనందరావు హుటా హుటీన ఆసుపత్రి కి వెళ్లి అస్వస్థకు గురైన విద్యార్థులను పరామర్శించి వారికి మెరగైన వైద్యం అందించాలని వైద్యులను ఆదేశించారు.

## అంతరాష్ట్ర యూత్ ఎక్స్చేంజి ప్రోగ్రాంలో పాల్గొన్న గైట్ ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ వాలంటీర్

ప్రజాభూమి అమలాపురం



కేంద్ర ప్రభుత్వ యువజన వ్యవహారాలు, క్రీడల వ్యవహారాలు మంత్రిత్వ శాఖ ఆధ్వర్యంలో నెహ్రూయువ కేంద్రం, ఆంధ్రప్రదేశ్ సహకారంతో అంతర్ రాష్ట్ర యూత్ ఎక్స్చేంజి కార్యక్రమం ఫిబ్రవరి 17 వ తారీకు నుంచి 21 వ తారీకు వరకు కొచ్చిన్, కేరళ రాష్ట్రంలో నిర్వహించి నట్టు గైట్ స్కూల్ ఆఫ్ ఫార్మసీ ఎన్ ఎస్ ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ షేక్ మీరా తెలిపారు. ఈ యొక్క కార్యక్రమానికి ఆంధ్రప్రదేశ్ తరుపున వివిధ జిల్లాలకు చెందిన 28 మంది యువత పాల్గొన్నారన్నారు. వీరిలో గైట్ ఫార్మసీ %మీరా% వాలంటీర్ కె. షకీనా గిడియాన పాల్గొని కేరళ రాష్ట్ర సంస్కృతి, సంప్రదాయలు, కళలు, వంటకాలు ప్రత్యక్షంగా తెలుసుకోగలిగారు అని, ఇందులో భాగంగా కళరిపయట్టు మార్షల్ ఆర్ట్స్ నేర్చుకొన్నారన్నారు. మేధో కార్యక్రమాలు ద్వారా మాదక ద్రవ్యాలు నివారణ, ఆరోగ్య విషయాలు, ఆహార భద్రత విషయాల గురించి తెలుసుకున్నారని, స్థానిక పర్యాటక ప్రదేశాలు మ్యూజియమ్స్, వాటర్ మెట్రో, మెరైన్ డ్రైవ్, ఫోర్ట్ కొచ్చిన్ సందర్శించారని తెలియజేసారు. 12 కిఎమి ల ట్రెకింగ్ ద్వారా ప్రకృతి సందర్శన ఆరోగ్య మెరుగు కోసం ఉపయోగపడిందన్నారు. కేరళ స్టేట్ పబ్లిక్ సర్వీస్ కమిషన్ చైర్మన్ ప్రొఫెసర్ రాధాకృష్ణ చేతుల మీదుగా షకీనా గిడియాన ప్రశంస పత్రం అందు కున్నారని ప్రోగ్రాం ఆఫీసర్ మీరా తెలియజేసారు. గైట్ ఫార్మసీ ప్రిన్సిపాల్ డాయమ్.డి ధనరాజు, అధ్యాపకులు కె. షకీనా గిడియాన ను అభినందించారు.

## క్రైస్తవులపై దాడులు అరికట్టాలి

ప్రజాభూమి అమలాపురం



క్రైస్తవులు పై తరుచు జరుగుతున్న దాడులు అరికట్టాలని డిమాండ్ చేస్తు క్రైస్తవులు అమలాపురం లో మంగళవారం శాంతి ర్యాలి మిర్వహించారు.దేశంలో క్రైస్తవులు కు రక్షణ లేకుండా పోయిం దని క్రైస్తవులందరికి రక్షణకల్పించాలని డిమాండ్ చేసారు. అమలాపురం గడియారం స్తంభం సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు ఈ శాంతియాత ర్యాలి కొనసాగింది. ఈ కార్యక్రమంలోఅంబెద్కర్ కోనసీమ జిల్లాలోనివివిధ గ్రామాలనుండి క్రైస్తవసోదరులు పాల్గొన్నారు.క్రైస్తవులపై జరుగుతున్న వరుస దాడులను అరికట్టాలని మేము ఆరాధించే దైవం ఏసుక్రీస్తు ను, బైబిల్ పై అనుచిత వ్యాఖ్యలు చేస్తున్న మతోన్మాద శక్తులను వెంటనే శిక్షించాలని అమలాపురం గడియారం స్తంభం సెంటర్ నుండి జిల్లా కలెక్టర్ కార్యాలయం వరకు క్రైస్తవుల శాంతియాత ర్యాలీ చేపట్టారు..

## వంటమనిషి, హెల్పర్ ను విధుల నుండి తొలగింపు

ప్రజాభూమి అమలాపురం

అంబెద్కర్ కోనసీమ జిల్లా అమలాపురం సమీపంలోని చల్లపల్లి గ్రామంలో ని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో చదువుతున్న 26 మంది విద్యార్థిని విద్యార్థులు రాగిజావ త్రాగి అస్వస్థ తకు గురయ్యారని జిల్లా విద్యాశాఖ అధికారి షేక్ సలీం భాష తెలిపారు. పాఠశాల వంట మనిషి, హెల్పర్ ఇంట్లో శుభ కార్యం ఉందని మంగళవారం ఉదయమే రాగిజావను ఇంటి వద్ద తయారుచేసి పాఠశా లలకు తరలించడం జరిగిందన్నారు. పాఠశాలల్లో ఉపాధ్యాయులు ఉదయం 10:30 సమయంలో విద్యార్థులకు సరఫరా చేయగా విద్యార్థులు అశ్వస్థతకు గురయ్యారన్నారు. వెంటనే వారిని ఆసుపత్రికి ఉపాధ్యాయులు విద్యా కమిటీ సభ్యులు తల్లిదం డ్రులు గ్రామస్తులు అమలాపురం ప్రాంతీయ ఆసుపత్రికి తీసుకువెళ్లగా అక్కడ వైద్యులు వైద్య పరీక్షలు నిర్వహించగా ఏడుగురు పరిస్థితి బాగానే ఉందని తిరిగి పంపి వేయడం జరిగిందన్నారు మరో ఏడు గురు పరిస్థితి కూడా మంగళ వారం సాయంత్రానికి నిలకడగా ఉందని రాగి జావా ఫుడ్ పాయిజన్ అయ్యి ఉంటుందని జిల్లా కలెక్టర్, జాయింట్ కలెక్టర్ వారి దృష్టికి సమస్యను తీసుకుని వెళ్ళగా వెంటనే వంటమనిషిని, హెల్పర్ ను విధుల నుండి తొలగించాలని డీఈవో ని ఆదేశించడం జరిగిందన్నారు ఆ ఇద్దరిని విధుల నుండి తొలగించడం జరిగిందని డీ.ఈ.ఓ తెలిపారు

## ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబత్తులకు మద్దతుగా మాజి మంత్రి చిక్కాల ప్రచారం...!

ప్రజాభూమి,కాజులూరు.



జనసేన పార్టీ కాజులూరు మండల అధ్యక్షులు బొండా వెంకన్న ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, మాజీ మంత్రి చిక్కాల రామచంద్రరావు లు పలువురు కూటమి శ్రేణులతో కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మద్దతుగా ఎమ్మెల్సీ ఎన్నికల ప్రచారం నిర్వహించారు .కాజులూరు మండలం కోలంక గ్రామంలో పంచాయతీ కార్యాలయం, తో పాటు గ్రామంలో ప్రాథమిక పాఠశాలలు, హైస్కూల్, ప్రాథమిక సహకార సంఘం కార్యాలయం, ప్రైవేటు పాఠశాలలు , తదితర చోట్ల గ్రేడియుయేట్ ఓటర్లను కలిసి కరపత్రాలు అందజేశారు.అలాగే గ్రాడ్యుయేట్ ఓటర్లు ఇంటింటికీ వెళ్లి ఉమ్మడి పార్టీల అభ్యర్థి పెరబతుల రాజశేఖర్ కి మొదటి ప్రాధాన్యత ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో కోలంక,పల్లిపాలెం,పెదలంక , నామావనిపాల్లెం గ్రామాల ఎన్డీఏ కూటమికి చెందిన నాయకులు పలువురు పాల్గొన్నారు.



## పట్టభద్రులు నుండి కూటమి గట్టెక్కెనా..

ప్రజాభూమి అమలాపురం

ఉమ్మడి ఉభయ గోదావరి జిల్లాల లో పట్టభద్రులు ఎం ఎల్ సి నియోజకవర్గం నుండి పోటీ పడుతున్న కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ గట్టి పోటీనే ఎదుర్కొం టున్నారు. పోటీలో ఉన్న వారంతా ఉద్దండులే కావడంతో విజయవకాశాలుఎవరిని వరిస్తాయో వేచి చూడవ లసిందే. మొత్తం మూడు లక్షల పదునాలుగు వేల పట్ట భద్రుల ఓటర్లు ఉండగా పోటీలో 43మంది అభ్యర్థులు ఉన్నారు. వీరిలో చాలామంది గతంలో ప్రజా ప్రతినిధు లుగా పోటి చేసి ప్రజలలో మమేక మైనవారు కావడం ప్రజల సమస్యల పరిష్కారంలో పాల్గొనడం ద్వారా ప్రజలతో సన్నిహిత సంబందాలు కలిగి నవారే. మాకే దేవి ప్రసాద్ కాంగ్రేగుల నరసింహరావు బండారు రామ్మో హనరావు యాళ్ల దొరబాబు పేపకాయల రాజేంద్ర నీతి పూడి సత్యనారాయణ మెర్ల శాస్త్రులు జెటి రామా రావు మాజీ ఎంపి హార్షకుమార్ తనయుడు జి వి సుందర్ కట్టా వేణుగోపాల్వీరంతా ప్రజలత మమేకమైన వారే. గెలుపు ప్రక్కన పెడితే ఓట్లు చీల్చడంలో మాత్రం గట్టి పోటీ నేఇస్తారు. ప్రధాన పోటీ పిడిఎఫ్ అభ్యర్థి దిడ్ల వీర రాఘవులు కూటమి అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ మధ్య వుంటుందనుకున్నా స్వతంత్రులు చీల్చేఓట్లు ఇద్దరిలో ఎవరిని ఓటమి పాలు చేస్తాయో నన్న అను మానాలు తలెత్తడంతో కూటమి నాయకులు ఈ ఎన్ని కను ప్రతిష్టాత్మకంగా బావించి అన్ని నియోజక వర్గాల లోని ఎంఎల్ఏ లకు కూటమి అభ్యర్థికి విజయం చేకూర్చే బాధ్యతలు అప్పగించడంతో ఓటర్ల లిస్టుల ఆధారంగా పట్టభద్రులకు వల వేస్తున్నారు. ఓటు కలిగి దూర ప్రాంతాలలో ఉన్న వారిని రప్పించే భాద్యత లు కార్య కర్తలకు అప్పగించి అన్ని సౌకర్యాలు కల్పించే విధంగా ఏర్పాట్లు చేసారు. ఫోన్ నెంబర్లు ఆదారంగా నే ప్రచా రం సాగిపోతుంది. గతంలో గిఫ్ట్ రూపంలో తాయి లాలు ఆందజేసారు. పట్ట భద్రులుపలోభా లకు లొంగరనే అను మానాలూ కూడాఅధికార పార్టీని వెంటాడు తున్నాయి. కులాలను ప్రక్కన పెడితే బందుప్రీతిఎక్కువగా కనిపి స్తుంది. పట్టభద్రులు లో నిరుద్యోగ సమస్య ఎక్కువగా కనిపిస్తుంది. నిరుద్యోగులు అధికారపార్టీ పై వ్యతి రేకతతో వున్నందునవారంతాఎటు వైపు మొగ్గు చూపుతారోనన్నఅనుమానాలు అధికార పార్టీ ని వెంటాడు తున్నాయి. ఇదిలా వుండగా ఉద్యోగులు కూడా పిడి ఎఫ్ అభ్యర్థి వైపే మొగ్గు చూపడంతో స్వతంత్రులు చీల్చే ఓట్లఆధారంగానే విజయ వకాశాలుం టాయని విశ్లేషకులు చెబుతున్నారు. ఏది ఏమైనా విద్యా వంతుల ఆలోచనా సరళి ఏవిధంగా ఉంటుందో ఈ ఫలితాలు స్పష్టం చేస్తాయంటున్నారు పరిశీలకులు .

## కూటమి ఎమ్మెల్సీ అభ్యర్థి పేరాబత్తుల రాజశేఖర్ కు మొదటి ప్రాధాన్యత ఓటు ఇవ్వండి...!

### పట్టభద్రులైన ఓటర్లకు డాక్టర్ చప్పిడి విజ్ఞప్తి

ప్రజాభూమి,రామచంద్రపురం.

పట్టబదులైన ఓటర్లు విజ్ఞతతో ఎన్డీఏ కూటమి అభ్యర్థి పేరాబుత్తుల రాజశేఖర్ కు ఓటు చేయాలని రాష్ట్ర శెట్టిబలిజ వెల్ఫేర్ అండ్ డెవలప్మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్ డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. మండలం కేంద్రమైన కరప గ్రామంలో మండల అధ్యక్షులు దేవు వెంకన్న మండల మహిళా అధ్యక్షురాలు కోన వెంకటలక్ష్మి బిజెపి నాయకులు కోటికలపూడి దుర్గారావు జనసేన కార్యకర్తలు తదితరులతో కలిసి ఇంటింటా ప్రచారం నిర్వహించారు. ప్రభుత్వం మంచి పనులు అనేకం చేస్తుందని డీఎస్సీ త్వరలోనే పూర్తిస్థాయిలో ప్రకటిస్తారని అలాగే గుంతలు లేని రోడ్లు చేసిన మన మంచి కూటమి ప్రభుత్వం బలపరిచిన రాజశేఖర్ ను మనం గెలిపించుకోవాల్సిన బాధ్యత ఉందని మంచివాడు ఉదార స్వభావుడు మనందరికీ అందుబాటులో ఉండే వ్యక్తి శ్రీ రాజశేఖర్ కి పట్టభద్రులందరూ మంచి మెజార్టీతో గెలిపించాలని డాక్టర్ చప్పిడి ఈ సందర్భంగా తెలియజేశారు.

## వెల్ల రక్షిత మంచినీటి సరఫరాను పరిశీలించిన కౌన్సిల్ సభ్యులు.

ప్రజాభూమి, రామచంద్రాపురం



రామచంద్రపురం మున్సిపల్ చైర్ పర్సన్ గాదంశెట్టి శ్రీదేవి ఆధ్వర్యంలో మంగళ వారం కౌన్సిల్ సభ్యులందరూ వెల్ల గ్రామంలో వున్న రక్షిత మంచినీటి సరఫరా పథకాన్ని పరిశీలించారు. పట్టణ పరిధిలో కలుషిత నీరు వస్తోందని ప్రజలనుంచి వస్తున్న పిర్యాదుల మేరకు కౌన్సిల్ సభ్యులు అందరూ వెళ్ళి సమ్మర్ స్టోరేజ్ ట్యాంక్ ను, ప్లాంట్ లో శాన్డ్ బెడ్లు, క్లారిఫైలను, లో లిఫ్ట్ పెంపు, క్లీర్ వాటర్ పెంపు హౌస్, రోడ్డు, కొబ్బరి మొక్కలు, వివిధ రకాల ఫలాలకు చెందిన మొక్కలను పరిశీలించారు. పట్టణ ప్రజలకు పరిశుభ్రమైన రక్షిత మంచినీటిని అందించేందుకు అధికారులు నిరంతరం కృషి చేయాలని చైర్ పర్సన్ ఆదేశించారు. రంగు మారిన నీళ్ళు రావడం గమనించి, వెంటనే మరమ్మతులు చేయాల్సిందిగా ఆదేశించారు. రక్షిత మంచినీటి సరఫరా లో తలెత్తుతున్న సమస్యలు వాటి పరిష్కారానికి సాంకేతిక పరిజ్ఞానం కలిగిన ఇంజనీర్లను రప్పించి, సమస్య పరిష్కారానికి కృషి చేయాలని చైర్ పర్సన్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ అయ్యప్పనాయుడు, డి ఈ శ్రీకాంత్, వైస్ చైర్మన్ కోలమూరి శివాజీ, చీఫ్ విప్ సాయి ప్రసాద్ వాడ్రేవు, కౌన్సిలర్ లు అంకం శ్రీనివాస్, కేతా శ్రీను,నల్లా అంజమ్మ, తోట అమ్మాజీ, పెంటపాటి దేవి, పోతంశెట్టి శ్యామలత , బాసిన నాగమణి, కోటిపల్లి లక్ష్మీ శివాజీ, బావాలు మంగామణి, గాదె సీతామహాలక్ష్మి, షేక్ మస్తాన్, తదితరులు ఉన్నారు.



## కూటమి ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి కి మొదటి ప్రాధాన్యత

### ఓటును ఇవ్వండి ...!పాయకరావుపేట నియోజకవర్గం పరిశీలకులు డాక్టర్ చప్పిడి .

ప్రజాభూమి, కాజులూరు.



కూటమి బలపరిచిన ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి పాకలపాటి రఘువర్మ కి మొదటి ప్రాధాన్యత ఓటును వేయాలని పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు డాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు ఉపాధ్యాయులను కోరారు. మృదుస్వభావి మంచివాడు రఘువర్మ గెలిపిస్తే మీ అందరికీ అందుబాటులో ఉంటూ మీకు మంచి సేవలు అందిస్తారనిడాక్టర్ చప్పిడి వెంకటేశ్వరరావు కోరారు. కోట కొరట్ల మండలం కోట కొరట్ల గ్రామంలో ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అభ్యర్థి తరపున మండల అధ్యక్షులు జానకి శ్రీను ఉపాధ్యాయ నాయకులు జనసేన బిజెపి కార్యకర్తలతో కలసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ప్రతినెల 1వ తారీకు జీతాలతో పాటు మీ యొక్క న్యాయమైన కోరికలు ఏమైనా ఉంటే అవి ఖచ్చితంగా కూటమి ప్రభుత్వం తీరుస్తుందని అలాగే మన నియోజకవర్గ ఎమ్మెల్యే ,హెూంమంత్రి వంగలపూడి అనిత కూడా మీకు తోడుగా ఉంటారని ఈ సందర్భంగా డాక్టర్ చప్పిడి తెలియజేశారు .ఈనెల 27వ తారీఖున జరిగే ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికలలో ఉపాధ్యాయులందరూ మీ మొదటి ప్రాధాన్యత ఓటును ఇచ్చి వర్మ ని భారీ మెజార్టీతో గెలిపించాలని ఓటర్లకు డాక్టర్ చప్పిడి విజ్ఞప్తి చేశారు.



## మోడ్రన్లో స్ఫూర్తిదాయకంగా రుద్రయ్య చౌదరి వర్ధంతి

ప్రజాభూమి,రామచంద్రపురం .

ప్రముఖ విద్యావేత్త డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి వర్ధంతి కార్యక్రమం మంగళవారం మోడరన్ విద్యాసంస్థల ప్రాంగణంలో స్ఫూర్తిదాయకంగా జరిగింది. ఈ కార్యక్రమానికి రుద్రయ్య చౌదరి శిష్యుడు, ప్రముఖ విద్యావేత్త, ఆదిత్య యూనివర్సిటీ ఛాన్సలర్ నల్లమిల్లి శేషారెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. మోడరన్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపాల్ పి .వెంకటేశ్వర్లు సభాధ్యక్షులుగా వ్యవహరించారు. ప్రముఖ ప్రజా వైద్యులు డాక్టర్ చెలికాని స్టాలిన్, ప్రముఖ నాయకుడు గరికపాటి సూర్యనారాయణమూర్తి ప్రత్యేక అతిధులుగా హాజరయ్యారు. తొలుత గరికపాటి రుద్రయ్య చౌదరి చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం సభాధ్యక్షుడు పి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ప్రస్తుతం ఆర్ట్స్ గ్రూప్ యొక్క ప్రాధాన్యత తగ్గటం విద్య రంగానికి శ్రేయస్కరం కాదని ఆవేదన వ్యక్తం చేశారు. సైన్స్ గ్రూపులతో పాటు ఆర్ట్స్ గ్రూపులకు కూడా ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అప్పుడే విద్యా వ్యవస్థలో సమతుల్యత ఉంటుందని పేర్కొన్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి. వి.రావు రూపొందించిన డాక్టర్ గరిగిపాటి రుద్రయ్య చౌదరి.ఒక మరపురాని జ్ఞాపకం మని అన్నారు.విద్యా భారతి సేవలో విశిష్ట అంకం అనే కరపత్రాన్ని విడుదల చేశారు.ఈ సందర్భంగా గరికపాటి రుద్రయ్య చౌదరి గౌరవార్ధం మోడరన్ డిగ్రీ కాలేజీ ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. శిబిరంలో 25 మంది విద్యార్థులు రక్తదానం చేశారు. అనంతరం డాక్టర్ సి. స్టాలిన్ మాట్లాడుతూ తన భావజాలాన్ని విద్యార్థుల భవిష్యత్తుకు ఉపయోగించిన గొప్ప విద్యావేత్త రుద్రయ్య చౌదరి అని గుర్తు చేసారు. పి వెంకటేశ్వర్లు పేర్కొన్నట్లుగా ఆర్ట్స్ గ్రూప్ ప్రాధాన్యతను అందరు గుర్తించాలని కోరారు. ఈ సందర్భంగా మోడరన్ అధినేత జి. వి. రావు మాట్లాడుతూతమ మోడరన్ జూనియర్ కాలేజీ గరిగిపాటి రుద్రయ్య చౌదరి పేరు మీదగా నిర్వహించడం తమకు దక్కిన అదృష్టమని పేర్కొన్నారు. ప్రముఖ విద్యావేత్త శేషారెడ్డితో తనకు చిరకాల పరిచయం ఉందన్నారు. అనేక విషయాల్లో శేషారెడ్డి నేటి తరానికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తున్నట్లు పేర్కొన్నారు.అనంతరం పబ్లిక్ పరీక్షలలో టౌన్ పరిధిలో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థులకు రుద్రయ్య చౌదరి ఎండోమెంట్ ట్రస్ట్ తరఫున నగదు పురస్కారాలు అందజేశారు. మోడరన్ జూనియర్ కాలేజ్ విద్యార్థులైన పి. భారతి,కె. రమ్య, జి. చంద్రిక, అశ్వక్ తో పాటు మోడరన్ డిగ్రీ కాలేజీ విద్యార్థిని కె. ఆర్.మహాలక్ష్మి ఈ పురస్కారాలు దక్కించుకున్నారు. అనంతరం మోడరన్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ లయన్ జి.వి. రావు ఆధ్వర్యంలో ముఖ్య అతిథి నల్లమిల్లి శేషారెడ్డికి "ఆదిత్య మహారథి



కేరాఫ్ విద్యా వారధి" పురస్కారం అందజేశారు. ఈ సందర్భంగా శేషారెడ్డి మాట్లాడుతూ ఆదిత్య విద్యాసంస్థల యూనివర్సిటీగా రూపాంతరం చెందడంలో రుద్రయ్య చౌదరి భావజాలం తనకు ఉపకరించిందని పేర్కొన్నారు. ప్రస్తుత విద్యా వ్యవస్థలో ఉపాధితో కూడిన కోర్సులలో చేరడానికి విద్యార్థులు వారి తల్లిదండ్రులు ఆసక్తి చూపుతున్నారని అన్నారు. కాలానుగుణంగా విద్యా వ్యవస్థలో వస్తున్న మార్పులను స్వాగతించాలన్నారు.మోడరన్ జి. ఆర్. సి. కాలేజీ ప్రిన్సిపాల్ సి. హెచ్. రాజేష్ మాట్లాడుతూ గరిగిపాటి రుద్రయ్య చౌదరి పేరు మీద నడుస్తున్న తమ కళాశాలలో అత్యధిక మార్కులు ర్యాంకులు రావడం హర్షణీయమన్నారు.ఈ కార్యక్రమంలో ప్రముఖ విద్యావేత్త జె.దుర్గాప్రసాద్, డాక్టర్ సి. రామారావు తదితరులు పాల్గొన్నారు.





ప్రజాభూమి



# ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంటలు పండించాలి

ప్రజాభూమి పులివెందుల టౌన్




రైతులు ప్రకృతి వ్యవసాయ పద్ధతులు పాటిస్తూ పంటలు పండించాలి అని మండల వ్యవసాయ అధికారి నాగలక్ష్మి ప్రకృతి వ్యవసాయ మాస్టర్ ట్రైనర్ భాస్కర్ రెడ్డి లు అన్నారు. మంగళవారం వారు మండలంలోని చంటిమిరెడ్డి రవీంద్రారెడ్డి అనే రైతు అరటి పొలం లో పొలం పిలుస్తుంది కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ రైతుల తో వారు మాట్లాడుతూ అందరూ కూడా ప్రకృతి వ్యవసాయ పద్ధతులను పాటిస్తూ పంటలు పండించాలని, భూమి ఆరోగ్యం మన ఆరోగ్యం మన చేతుల్లోనే ఉందన్నారు.కచ్చితంగా ప్రతి ఒక రైతు ప్రకృతి వ్యవసాయం వైపు మొగ్గు చూపాలని తెలియజేశారు. గ్రామ రైతులు ఈ పొలం పిలుస్తోంది కార్యక్రమంలో సలహాలు సూచనలు అందించినందుకు అధికారులకు రైతులు కృతజ్ఞతలు తెలిపార అలాగే ద్రవజీవామృతం పంటకు పారించడం వల్ల పంట బలంగా ఉంటుందని వాటి గురించి తెలియజేశారుఈ కార్యక్రమం లో వీహెచ్ఏ హరి, యామినీ లత, సుభహాన్ భీ, నాగజ్యోతి , ఐ సి ఆర్ పి లు , రైతులు పాల్గొన్నారు.

# ఘనంగా ముందస్తు మహాశివరాత్రి వేడుకలు

ప్రజాభూమి, వేంపల్లె




స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలలో ముందస్తు మహాశివరాత్రి వేడుకలు ఘనంగా నిర్వహించారు. శివుని చిత్రాలు, పుష్పాలంకరణలతో పాఠశాల ప్రాంగణం అందంగా అలంకరించారు. విద్యార్థులు శివుడి వేషధారణతో పాల్గొని నృత్య ప్రదర్శనలు చేశారు. అనంతరం పాఠశాల కరస్పాండెంట్ బి.చక్రపాణిరెడ్డి మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం శివుని ఆరాధనకు అంకితం చేయబడిందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు ఆధ్యాత్మిక అభ్యున్నతికి దోహద పడుతాయన్నారు. విద్యార్థుల నృత్య ప్రదర్శనల పట్ల తల్లిదండ్రులు, పలువురు ప్రముఖులు హర్షం వ్యక్తం చేశారు. అలాగే విద్యార్థులను ప్రశంసించారు.

# సూపర్ సిక్స్, సాగునీటి రంగానికి ప్రాధాన్యత ఇవ్వాలి

## - ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి

ప్రజాభూమి, వేంపల్లె



కూటమి ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టే బడ్జెట్లో సూపర్ సిక్స్ హామీలు, సాగునీటి రంగానికి సముచిత ప్రాధాన్యత ఇవ్వాలని రాజ్య సభ మాజీ సభ్యులు, ఏపిసిసి ముఖ్య అధికార ప్రతినిధి డా.ఎన్ తులసిరెడ్డి డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ 2024–25 ఆర్థిక ఏడాదిలో ఈ రెండు రంగాలను కూటమి ప్రభుత్వం పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. కనీసం 2025–26 బడ్జెట్లో కేటాయింపులు చేయాలని కోరారు. రాష్ట్ర బడ్జెట్లో సాగునీటి రంగానికి 15 శాతం మేర, రూ.45 వేల కోట్లు, అలాగే సూపర్ సిక్స్ హామీల అమలుకు రూ. లక్ష,10 వేల కోట్లు కేటాయించాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు.

# నూతన భవన నిర్మాణం విద్యుత్ సరఫరాకు చందా రమేష్ రెడ్డి 35,600 విరాళం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం జగనన్న కాలనీ కి వెళ్లే 100 అడుగుల దారిలో నిర్మిస్తున్న స్నేహిత అమృత హస్తం సేవాసమితి నూతన భవన నిర్మాణం కొరకు నూతన విద్యుత్ కనెక్షన్ కోసం 35,600 అవసరం ఉన్న విషయం తెలుసుకున్న ఎలక్ట్రికల్ కాంట్రాక్టర్ చందా రమేష్ రెడ్డి స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు కి మంగళవారం విరాళం మొత్తాన్ని అందజేశారు.ఈ సందర్భంగా రమేష్ రెడ్డి మాట్లాడుతూ స్నేహిత అమృత హస్తం సేవాసమితి సేవలు విస్తృత వ్యాప్తి కొరకు భవనం అవసరం ఎంతైనా ఉందని, ప్రతి ఒక్కరు సేవా దృక్పథం తో నూతన భవన నిర్మాణం పూర్తి అయ్యేందుకు సహాయ సహకారాలు అందించాల ని, అందులో భాగంగా నే నావంతు బాధ్యత గా నూతన విద్యుత్ కనెక్షన్ కొరకు అవసరమైన 35,600 రూపాయలు విరాళం గా అందజేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ విరాళం అందజేసిన రమేష్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలిపారు. భవన నిర్మాణం లో భాగస్వాములు కాదలచిన వారు 9866727534 లేదా 9966509364 లకు సంప్రదించి సహాయ సహకారాలు అందించవచ్చున్నారు.

# నిత్య పూజ కోనలో ఏర్పాట్లు పరిశీలించిన ఆర్డీవో

ప్రజా భూమి ఒంటిమిట్ట:





శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో భాగంగా మంగళవారం నాడు నిత్య పూజ కోనలో ఏర్పాట్లు పరిశీలించిన కడప ఆర్డీఓ, జాన్ ఇర్విన్ ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పంచ లింగాల వద్ద నుండి నిత్య పూజ స్వామి కోన కు వెళ్లే మార్గం మూడు కిలోమీటర్లు శివరాత్రి రోజున రద్దీగా ఉంటుందని ప్రధానంగా కోనలోని మెట్ల మార్గం లో అధికారులు పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలవకూడదని అధికారులను సూచించారు ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ మండల తాసిల్దార్ మాధవి లత, రెవిన్యూ ఇన్స్పెక్టర్ ప్రసాద్, విఆర్ఓ ప్రభాకర్ రెడ్డి, శివ శంకర్ గ్రామ రెవెన్యూ సహాయకులు పాల్గొన్నారు.

# మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలకు పటిష్టమైన బందోబస్తు ఏర్పాటు ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు

ప్రజాభూమి ఒంటిమిట్ట:





మండల కేంద్రమైన సిద్దవటం పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో మంగళవారం మహాశివరాత్రి బ్రహ్మోత్సవాల పోలీసుల బందోబస్తు పై సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా ఒంటిమిట్ట సర్కిల్ ఇన్స్పెక్టర్ బాబు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు సమర్ధవంతంగా పనిచేసి విజయవంతం చేయాలని బ్రహ్మోత్సవాలకు ప్రొద్దుటూరు, మైదుకూరు, కడప, కమలాపురం, తదితర మండలాల నుంచి 178 మంది పోలీసులు బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా సన్నిధానంలో డిస్టిక్ స్పెషల్ పార్టీ పోలీసు లతో రోప్ పార్టీ మరియు బందోబస్తు ఏర్పాటు చేశామని, పంచలింగాల నుండి కాలినడకన వెళ్లే భక్తులు తగు జాగ్రత్తగా వెళ్లాలని మహాశివరాత్రి రోజున శివపార్వతుల ఊరేగింపు సమయంలో తమ పిల్లల పట్ల జాగ్రత్త వహించాలని భక్తులకు ఏమైనా సమస్య ఉంటే పోలీస్ కంట్రోల్ పాయింట్ వద్ద తెలియజేయాలని చెప్పినారు. ఈ బందోబస్తు నందు సర్కిల్ ఇన్స్పెక్టర్లు 5 మంది, సబ్ ఇన్స్పెక్టర్లు 9 మంది, అసిస్టెంట్ సబ్ ఇన్స్పెక్టర్, హెడ్ కానిస్టేబుల్స్, పోలీస్ కానిస్టేబుల్స్, మహిళా పోలీస్ కానిస్టేబుల్ లు 130 మంది, హెూంగార్డ్ 20, డిస్టిక్ స్పెషల్ పార్టీ 8 మంది, డిస్టిక్ ఆర్మ్డ్ గార్డ్స్ 5 మంది బందోబస్తు డ్యూటీలో ఉంటారని అన్నారు. ఈ కార్యక్రమంలో బందోబస్తు డ్యూటీ నిమిత్తము వచ్చిన వచ్చిన సిఐలు, ఎస్ఐలు, ఒంటిమిట్ట ఎస్సై సిద్ధవటం మండల మండల ఇంచార్జ్ ఎస్సై శివప్రసాద్, పోలీసు వారు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంతో రాష్ట్ర అభివృద్ధి :ప్రజాదర్బార్ లో బీటెక్ రవి

ప్రజాభూమి, పులివెందుల



రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే అది కూటమి ప్రభుత్వంతోనే సాధ్యమని పులివెందుల టిడిపి నియోజకవర్గ ఇన్చార్జ్, మాజీ ఎమ్మెల్సీ మా రెడ్డి రవీంద్రనాథ్ రెడ్డి (బీటెక్ రవి )అన్నారు. మంగళవా రం ఆయన స్థానిక టిడిపి కార్యాలయంలో ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భం గా ప్రజల సమస్యలను అడిగి తెలుసుకుని అర్జీలను స్వీకరించారు. సమస్యల పరిష్కారం కోసం అధికారులతో చరవాణి ద్వారా సమాచారం అందించి సమస్యలను వివరించారు. నల్లపరెడ్డి పల్లె గ్రామానికి చెందిన ఒక మహిళ తన పింఛన్ ను అధికారులు తీసివేశారని ఆయన దగ్గర మొర పెట్టుకోవడంతో అధికారులతో మాట్లాడి అంగవైక ల్యం ఉండి అర్హులైన వారిని గుర్తించి పింఛన్లు అందజేయాలని ఎంపీడీవోకు సూచించారు. అలాగే దర్గా కాలనీలో ఒక వ్యక్తి రోడ్డును ఆక్రమించు కొని గృహము నిర్మించుకోవడంతో లేఅవుట్ లోని ప్లాట్ల యజమానులు బీటెక్ రవికి దృష్టికి తీసుకెళ్లారు దీంతో ఆయన తహశీల్దార్ తో చర్చించి రోడ్డులో ఆక్రమణలు చేపట్టిన వారిపై చర్యలు తీసుకోవాల ని,ఆక్రమణలను తొలగించాలని ఆయన తహశీ సల్దార్ కు సూచించారు. ఈ సందర్భంగా బీటెక్ రవి మాట్లాడుతూ ఎల్లప్పుడూ ప్రజల అందుబాటులో ఉంటానని ప్రజల సమస్యల పరిష్కారాని కోసం కృషి చేస్తానని ఆయన తెలిపారు అలాగే ముఖ్య మంత్రి చంద్రబాబు నాయుడు ఇచ్చిన హామీలకు ఒక్కొక్కటిగా నెరవేరుస్తారని ఆయన అన్నారు రాష్ట్రం అభివృద్ధి చెందాలంటే కూటమి ప్రభుత్వం తోనే సాధ్యమన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి రాష్ట్రాన్ని భ్రష్టు పట్టించారని, జగన్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం నాయకులు రాఘవరెడ్డి, రమణారెడ్డి, పాల్గొన్నారు.

# ప్రజా సమస్యలపై గళం వినిపించడానికి ప్రతిపక్ష హెూదా

## జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా కల్పించాలి మాజీ ఎమ్మెల్సీ ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి

ప్రజాభూమి, పులివెందుల



ప్రజా సమస్యలపై గళం వినిపించడానికి అసెంబ్లీలో జగన్మోహన్ రెడ్డి ప్రతిపక్ష హెూదా కల్పించాలని, చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ లు ప్రజా ఆగ్రహంలో కొట్టుకొని పోయే రోజులు ఆసన్నమ య్యాయని, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా కల్పించాలని మాజీ ఎమ్మెల్సీ, వైయస్సార్సీపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఎస్ వి సతీష్ కుమార్ రెడ్డి అన్నారు .మంగళవారం జగన్ క్యాంపు కార్యాల యంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా కల్పించాలంటే భయపడుతున్నాడని, చంద్రబాబు నాయుడు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చకపోవడంతో విఫలమయ్యాడ ని, జగన్మోహన్ రెడ్డికి ప్రతిపక్ష హెూదా ఇస్తే చంద్ర బాబు నాయుడు పవన్ కళ్యాణ్ అవినీతి కడిగిపారేస్తాడు అన్నారు. దేశంలోనే వైఎస్ఆర్సిపి 175 అసెంబ్లీ, 25 పార్లమెంటు స్థానాలతో రెండో స్థానంలో ఉందన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి కి ప్రజలలో చరిష్మా తగ్గలేదన్నారు. మొన్న పవన్ కళ్యాణ్ రుయా ఆసుపత్రిలో ప్రసంగిస్తున్న సమయంలో అక్కడికి జగన్మోహన్ రెడ్డి వస్తే పరిస్థితి ఏ విధంగా తలకిందులైందో ఒకసారి గుర్తు చేసుకోవాలన్నారు. పవన్ కళ్యాణ్ నిన్ను చంద్రబాబు నాయుడు కరివేపాకు లాగా వాడుకుంటున్నాడని, ఆయన అన్నారు.

# ఉచిత కంటి అద్దాలు సద్వినియోగం చేసుకోవాలి

## మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు

ప్రజాభూమి, పులివెందుల



జాతీయ అంధత్వ నివారణ కార్యక్రమంలో భాగం గా జిల్లా అంధత్వ నివారణ సంస్థ ఆధ్వర్యంలో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రవణప్ప సత్రం, రవీంద్ర నాథ్ ఉన్నత పాఠశాలలు,బ్రాహ్మణ పల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ల విద్యార్థులకు గతంలో కంటి పరీక్షలు నిర్వహించి దృష్టి లోపం గల వారిని గుర్తించడం జరిగింది. అలా గుర్తించబడిన దృష్టి లోపం గల విద్యార్థిని లకు మంగళవారం జిల్లా అంధత్వ నివారణ సంస్థ వారి సహకారం తో నేత్ర వైద్యాధికారి సుధాకర్ రెడ్డి, మండల విద్యాశాఖ అధికారి చంద్రశేఖర్ రావు, ప్రధానోపాధ్యాయులు చిట్టిబాబు, రామచంద్ర రెడ్డి, స్నేహిత అమృత హస్తం సేవాసమితి అధ్యక్షులు రాజు ల చేతుల మీదుగా కంటి అద్దాలు పంపిణీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ఉచితంగా అందజేసే కంటి అద్దాలు విద్యార్థులు సద్వి నియోగం చేసు కోవాలి అలాగే దృష్టి లోపం నివారణ కొరకు ప్రతి ఒక్కరు పౌష్టికాహారం తీసుకుని ఆరోగ్యం గా ఉంటూ, విద్యలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని, తద్వారా తల్లిదండ్రులకు, గురువులకు పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని వారు పేర్కొన్నారు.ఈ కార్యక్ర మంలో ఆశా కార్యకర్త రమీజ , వైకాపా విద్యార్థి విభాగం నాయకులు రాఘవేంద్ర రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పంట పొలాలలోని విషపు మొక్కలు తిని 20, మేకలు మృతి

## కుప్పకూలిన రైతు మేకల కాపరి ఓబయ 2, లక్షల నష్టం

ప్రజా భూమి ఒంటిమిట్ట:



సిద్ధవటం మండలంలోని పెద్దపల్లి గ్రామపంచాయతీ మిట్టపల్లి గ్రామంలో ఓబయ్య అనే రైతు మంగళవారం తన జీవనోపాధి నిమిత్తం మేకలు తోలుకొని గ్రామ సమీపంలోని పంట తోలుకొని వెళ్లాడు మధ్యాహ్నం 12 గంటలకు రైతు ఓబయ్య ఇంటిదగ్గర మేకలు నీళ్లు తాగి 20 మేకలు మృతి చెందాయని రైతు ఆవేదన వ్యక్తం చేశారు మృతి చెందిన మేకల విలువ రెండు లక్షల రూపాయలు విలువ చేస్తాయని రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని అన్నారు మృతి చెందిన మేకలను పశు వైద్యాధికారి డాక్టర్ శివశంకర్ పరిశీలించి వైద్య పరీక్షల నిమిత్తం కడప వెటర్నరీ వైద్యశాల ల్యాబ్ కు పంపించి పరీక్షలు చేయించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో పంట పొలాల్లో ఉన్న విషపు మొక్కలు తిని మృతి చెందినట్లు ల్యాబ్ పరీక్షల్లో తేలిందని రైతుకు జరిగిన నష్టాన్ని ఉన్నతాధికారులకు తెలియజేస్తామని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వ కుతంత్రాలకు రాష్ట్ర ప్రజలు బలి: ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా

## వైఎస్ జగన్ కు ప్రజల వినతుల వెల్లువ జగన్ కు ఘన స్వాగతం పలికిన నాయకులు

ప్రజాభూమి, పులివెందుల





మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రెండు రోజుల పులివెందుల పర్యటనలో భాగంగా మంగళ వారం తాడేపల్లిగూడెం నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో పులివెందులకు చేరుకున్నారు. పట్టణంలోని భాకరాపురంలో ఉన్న హెలిపాడ్ వద్ద జననేతకు మాజీ రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి వర్యులు ఎస్.బి.అంజాద్ భాషా , కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి , కడప నగర మేయర్ కే సురేష్ బాబు,ఎమ్మెల్యేలు దాసరి సుధా, అమర్నా థ్ రెడ్డి , రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సతీష్ రెడ్డి లు ఘన స్వాగతం పలికారు. అనంతరం హెలి పాడ్ వద్ద నుంచి క్యాంపు కార్యాలయంలోకి చేరుకోగానే జననేతను కలిసేందుకు జనం పోటీపడ్డారు. వైయస్ జగన్ తో సెల్ఫీలు,ఫోటోలు తీసుకునేందు కు ఎగ బడ్డారు. జిల్లా నలుమూల నుంచే కాకుండా పక్క జిల్లాల నుంచి భారీగా జనం తరలివచ్చారు.దీంతో జగన్ కార్యా లయం సందడి వాతావరణం నెలకొంది అభిమానులను ఆప్యాయంగా పేరుపే రునా పలకరిస్తూ వారి వద్ద నుంచి వినతులను స్వీకరించారు. కూటమి కుతం త్రాలకు రాష్ట్ర ప్రజలు బలి అయ్యారని, చంద్రబాబు నాయుడు రాష్ట్ర ప్రజలను మోసం చేయడమే ధ్యేయంగా పని కట్టుకొని మోసం చేస్తూ వస్తున్నారన్నారని ఆయన తెలిపారు. 2029 లో వచ్చే ఎన్నికలలో వైకాపా అత్యధిక మెజార్టీ సాధిస్తుందని, రాష్ట్రంలో దాదాపు 30 సంవత్సరాలు వైకాపా ప్రభుత్వం పగ్గాలు చేపడుతుందని ఆయన అన్నారు ప్రజల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని ఆయన హామీ ఇచ్చారు. పట్టణంలోని ఎల్ వి ప్రసాద్, రాజారెడ్డి ఐ కంటి ఆసుపత్రిని బుధవారం మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రారంభించ నున్నారు. జగన్ కోసం వేచి ఉన్న ఒక చిన్న పిల్లవాడు జగన్ ను కలిసేందుకు ఉదయం ఐదు గంటల నుండి అక్కడే ఉన్నానని ఆయన దగ్గర బోరున ఏడ్చాడు, ఎందుకు ఏడుస్తున్నావ్ అని ఆ పిల్లవాడిని అడిగి పిల్లవాడిని కన్నీళ్లు జగన్మోహన్ రెడ్డి తుడిచారు. మీతో కరచాలనం చేసేందుకు ఉదయం నుంచి ఇక్కడే ఉండానని ఆ పిల్లవాడు ఆయనకు చెప్పారు. ఆ పిల్లవానితో జగన్ ఫోటో తీయించుకు ని ఆప్యాయంగా హత్తుకున్నాడు. సింహాద్రిపురం మండలం ఇన్చార్జి శ్రీకాంత్ రెడ్డి మాతృమూర్తి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న జగన్ ఆయన కుటుంబ సభ్యులను పరామర్శించారు. అనంతరం అక్కడే ఉన్న సారాయి పల్లె గ్రామానికి చెందిన కీర్తి శేషులు మూర్తి రెడ్డి, కుమారుడు గజ్జల రవీంద్రనాథ్ రెడ్డి, అనురాధ ల కుమార్తె సాయిలహరి , లిఖిత్ రెడ్డి ల ను వారి నివాసం చేరుకొని వధూవరులను ఆశీర్వదిం చారు. జగన్ క్యాంప్ కార్యాలయం వద్ద ఎలాంటి ఇబ్బం దులు కలగకుండా పోలీసులు ప్రత్యేక దృష్టి సారించారు.

# రంజాన్ సందర్భంగా మసీదులలో మౌలిక వసతులు కల్పించాలి

## - కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కో ఆర్డినేటర్ ఇర్ఫాన్ భాషా

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:



ఎంతో పవిత్రమైన రంజాన్ మాసం ప్రారంభం సందర్భంగా ఈనెల 28 నుండి మార్చి 28 వరకు ముస్లిం సోదరులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా మసీదులలో మరియు పరిసర ప్రాంతాలలో తగిన మౌలిక వసతులు కల్పించాలని కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ కోఆర్డినేటర్ శికిలిగిరి ఇర్ఫాన్ బాష కోరారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో కమిషనర్ మల్లికార్జునను కలిసి ఆయన వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ముస్లిం సోదరులకు ఇబ్బందులు లేకుండా ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని అన్ని మసీదులలో తగిన సౌకర్యాలు ఏర్పాటు చేయాలని కోరారు. ప్రధానంగా నీటి వసతి, మసీదు పరిసర ప్రాంతాలలో పారిశుధ్యాన్ని మెరుగుపరచి ముస్లిం సోదరులు ప్రార్థనలు చేసుకునేందుకు ఎలాంటి అసపర్యానికి గురికాకుండా చర్యలు తీసుకోవాలని ఆయన అలాగే రంజాన్ పర్వదినం సందర్భంగా కొర్రపాడు రోడ్డులో గల ఈద్గా మైదానంలో నమాజ్ కొరకు ముస్లింలు అతిపెద్ద ఎత్తున రానున్నారని, ఈ నేపథ్యంలో వజు కొరకు నీటి వసతి, తాగునీటి వసతి, చలువ పందిర్లు కూలర్లు, మైక్ సెట్టింగ్ అలాగే మైదానాన్ని శుభ్రపరిచి అవసరమైన సౌకర్యాలు కల్పించవలసినదిగా కమిషనర్ కు విజ్ఞప్తి చేశారు.

# వివిధ స్కూళ్లలో పదవ తరగతి విద్యార్థులకు ప్యాడ్లు,పెన్నులు, పంపిణీ చేసిన బొంతల




ప్రజాభూమి మార్కాపురం

మార్కాపురం మండల లోని రాయవరం.గ్రామంలోనిజడ్.పి.హెచ్.ఎస్ స్కూల్,అంబేద్కర్ గురుకులం పాఠశాల,కస్తూర్బా బాలికల పాఠశాలలో ఆదియోగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు, భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా ప్రకాశం జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ వారి ధర్మపత్ని కుసుమాంబ, కుమారుడు దీపక్ ఆధ్వర్యంలో పదవ తరగతి చదువుతున్న 500 మంది విద్యార్థినీ, విద్యార్థులకు, ఫ్యాడ్లు,పెన్నులు పండ్లు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు బొంతల కృష్ణ మాట్లాడుతూ పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులు పరీక్షలు చక్కగా రాసి మంచి మార్కులు సాధించి తల్లిదం డ్రులకు, పాఠశాల ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులకు మంచి పేరును తేవాలని ఆకాంక్షించారు. ఇలాంటి సేవా కార్యక్రమాలు తన తల్లిదండ్రుల యొక్క జ్ఞాపకార్థంగా గత 30 సంవత్సరాలనుండిప్రతిసంవత్సరం కూడా నిర్వహిస్తున్నామని తెలిపారు.అనంతరం పాఠశాలల తరఫున బొంతల కృష్ణ వారి ధర్మపత్నిని దృశ్యాలువలతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో రజక సేవా సంఘం నాయకులు దేవలుటి శంకర్,సుబ్బారావు,జెడ్పీహెచ్ఎస్ స్కూల్ హెడ్మాస్టర్టి రామకృష్ణ,బిఎస్ రామారావు, బిఎస్శ్రీనివాసులు, పిఈటిజ్యోతిరెడ్డి, బాలచందర్,అనంత ఆచారి,శ్రీదేవి, పద్మావతి,డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ గురుకులం పాఠశాల రాయవరం హెడ్ మాస్టర్ టిఏ ఆశలత,పివి రమణమ్మ,ఎం.మేరీ తెరీసా,అన్నపూర్ణమ్మ,రజియా సుల్తానా,కస్తూరిబాయి గాంధీ బాలికల విద్యాలయం హెడ్ మాస్టర్ జి విజయలక్ష్మి,జె ఎస్తేరు రాణి,కే విజయలక్ష్మి పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు

# రెండు దశాబ్దాలుగా రోడ్లు లేని కాలనీ.రోడ్లు కోసం పడి కాపులు కాస్తున్న కాలనీ వాసులు

ప్రజాభూమి మార్కాపురం



మార్కాపురం పట్టణ భగత్ సింగ్ కాలనీఎంతమంది పాలకులు వచ్చినా.అనేకసార్లు నాయకులకు మొరపెట్టుకున్న వారి కాలనీ కి రోడ్లు వేసే వారే కరువయ్యారువారికి ఓపిక నశించింది. రెండు దశాబ్దాలుగా తమ కాలనీకి రోడ్లు వేసే నాథుడే లేరు అని వాపోయారు. సుమారు 6, 7 బజార్లు దాకా రోడ్లు దుస్థితి మార్చాలంటూ ప్రాధేపడుతున్నారు. ఈసందర్భంగాకాలనీ వాసులు మాట్లాడుతూ మార్కాపురం పట్టణ భగత్ సింగ్ కాలనీలో ణి తమ కాలనీ కీ దశాబ్దాలుగా రోడ్లు లేవని.వర్షాలు పడితే తమ కాలనీకి చెత్త ఆటోలు సైతం రావని. పిల్లలు స్కూల్ కి వెళ్లలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బైక్ సైకిల్ పై వెళ్లేవారు దారి సరిగా లేక పోవడం వలన పడిపోతున్నారు. దీనికి ప్రధాన కార ణం రోడ్లు సరిగా లేకపోవడం. మా భవిష్యత్తు మారాలంటే మాకు రోడ్లు కావాలి. అతి త్వరలో రోడ్ల పనులు ప్రారంభిస్తారని కాలనీవాసులు వేయి కనులతో ఎదురుచూస్తూ ఉన్నారు..ప్రాధే పడుతున్నారు,

# న్యాయ సేవా సంఘం ఆదేశాలతోడోర్ టు డోర్ కార్యక్రమం లోక్ అదాలత్ సూపర్డెంట్ శ్రీమన్నారాయణ

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం లోని 16, 17 వార్డులలో ఆంధ్రప్రదేశ్ న్యాయ సేవా సంఘం ఆదేశాల మేరకు మండల న్యాయ సేవ సంఘం ఆధ్వర్యంలో డోర్ టు డోర్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్ర మంలో లోక్ అదాలత్ సూపర్డెంట్ శ్రీమన్నారాయణ న్యాయ సేవా సహాయకులు భాష ఆది నారాయణ, కమిటీ సభ్యులు ఇంటింటికి వెళ్లి 18 సంవత్సరాలు కలిగిన మూగ చెవిటి కుంటి వికలాంగుల వివరాలను తెలుసుకొని ప్రభుత్వం వారికి కల్పిస్తున్న సౌకర్యాలు మరియు పథకాల గురించి అవగాహన కల్పించారు. అదేవిధంగా చిన్నతనంలో బాలికలకు బాల్య వివాహాలు చేయడం వల్ల జరిగే అనర్థాలను వివరించి అలా చేయడం చట్టరీత్యా నేరమని ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. పేద ప్రజలకు ఉచితంగా న్యాయ సహాయం కావాలంటే మండల న్యాయ సేవా సంఘం వారిని సంప్రదించాలని కోరారు. ఈ కార్యక్రమంలో 16, 17 సచివాలయ ఉద్యోగులు కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలి

ప్రజాభూమి, ప్రొద్దుటూరు:

మసీదుల వద్ద పారిశుధ్య సమస్యలు లేకుండా చూడాలని అంజుమన్ అహలే ఇస్లాం ప్రొద్దుటూరు కమిటీ అధ్యక్షుడు మహబూబ్ బాషా కోరారు. మంగళవారం ఆయన ఈ విషయమై ఎమ్మెల్యే నంద్యాల వరదరాజులరెడ్డి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మార్చి నెల ప్రారంభం నుండి పవిత్ర రంజాన్ మాసం ప్రారంభమవుతున్న సందర్భంగా పట్టణంలోని అన్ని మసీదుల వద్ద క్లీనింగ్, సానిటైజరింగ్, వీధి లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా కోరుచున్నాము. ముఖ్యముగా మంచినీటి వసతి కల్పించాలని ఎమ్మెల్యే ను కోరామన్నారు.

# పంట కాలవ పూడికను తీయించిన పోరుమామిళ్ల మేజర్ సర్పంచ్ యనమల సుధాకర్ నాయుడు

ప్రజాభూమి పోరుమామిళ్ల:



పోరుమామిళ్ల చెరువుకట్ట పంట కాలువ నుండి పంట కాలువ సరిగా లేక రైతులు చాలా ఇబ్బందికరంగా వుండి పంటలకు నీరు సరిగా అందడంలేదని ప్రజలు మంగళవారం పోరుమామిళ్ల మేజర్ పంచాయతీ సర్పంచ్ యనమల సుధాకర్ కి విన్నపించగా సుధాకర్ వెంటనే స్పందించి జేసీబీని వెంటనే పిలిపించి తన సొంత నిధులతో రైతుల సమస్యను వెంటనే పరిష్కరించారు. రైతులు, ప్రజలు సుధాకర్ కి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయకట్టుచైర్మన్ తోట వెంకటయ్య, యాసం సుబ్బారాయుడు, పిన్నం గురుస్వామి, పిన్నం శ్రీను తదితరులు పాల్గొన్నారు.

# బయో ఏషియా సదస్సుకు హాజరైన ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ సంస్థ ఎండీ డాక్టర్ ఏలూరి

ప్రజాభూమి మార్కాపురం




మార్కాపురం ఆసియాలోనే అతిపెద్ద గ్లోబల్ లైఫ్ సైన్సెస్, హెల్త్ కేర్ సదస్సుగా బయో ఏషియా సదస్సుకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉంది. ప్రతి ఏడాది ప్రతిష్టాత్మకంగా బయో ఏషియా సదస్సు నిర్వహిస్తోంది తెలంగాణ ప్రభుత్వం. ఈ ఏడాది కూడా మాదాపూర్ లోని హైదరాబాద్ ఇంటర్నేషనల్ కన్వెన్షన్ సెంటర్ లో 22వ ఎడిషన్ సదస్సు మంగళవారం ప్రారంభం అయింది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు.. ఈ సదస్సుకు ఎస్సార్సీ ల్యాబొరేటరీస్ సంస్థ ప్రతినిధులు కూడా హాజరయ్యారు. ఈ సందర్భంగా సంస్థ ఎండీ డాక్టర్ ఏలూరి రామచంద్రారెడ్డి మాట్లాడుతూ.. లైఫ్ సైన్సెస్ రంగంలో వస్తున్న అధునాతన మార్పులు, శాస్త్ర పురోగతి గురించి సదస్సులో మాట్లాడినట్టు చెప్పారు. తమ సంస్థ డిజిటల్ హెల్త్, వైద్య పరికరాలు, అధునాతన చికిత్స విధానాల విషయంలో ముందజలో ఉందని తెలిపారు. ఎస్సార్సీ గ్రూప్ ఆధ్వర్యంలో పీపీఈ కిట్స్, డిస్పోసిబుల్ డ్రాప్స్ , ఆపరేషన్ కిట్స్, అలాగే వైద్యులకు, పేషంట్లకు అవసరమయ్యే అధునాతన గౌన్స్ మరియు సర్జికల్ గ్లోవ్స్ తయారు చేస్తున్నట్టు వెల్లడించారు. ఇక ఈ సదస్సులో ఏఐతో వచ్చిన మార్పులు, లైఫ్ సైన్సెస్ భవిష్యత్తును నిర్దేశించే కొత్త ఆవిష్కరణలు, గ్లోబల్ బయో ఎకానమీని బలోపేతం చేయడానికి అనుసరించాల్సిన వ్యూహాలపై అభిప్రాయాలు వెల్లడించినట్టు చెప్పారు. అలాగే ఫార్మా రంగంలో ప్రస్తుతం ఎదుర్కొంటున్న సవాళ్లపై రాష్ట్ర ప్రభుత్వం దృష్టి సారిస్తే ఈ రంగానికి మరింత ఊతం ఉంటుందన్నారు. కాగా రెండు రోజుల పాటు జరగనున్న ఈ సదస్సుకు ప్రపంచం నలుమూలల దాదాపు 50 దేశాల నుంచి ప్రతినిధులు రాగా. రాష్ట్ర మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు, మరియు పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు.

# అంగరంగ వైభవముగా శ్రీ కళ్యాణవెంకటేశ్వర స్వామి రథోత్సవం..!

## భక్తి శ్రద్ధలతో రథాన్ని లాగిన భక్తులు..

ప్రజా భూమి,చంద్రగిరి:




శ్రీనివాసమంగాపురం శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి బ్రహ్మోత్సవాల్లో ఎనిమిదో రోజైన మంగళవారం ఉదయం శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ కల్యాణ వేంకటేశ్వరస్వామి వారు రథాన్ని అధిరోహించి భక్తులకు దర్శనమిచ్చారు.ఉదయం 8.40 నుండి 9.40 గంటల వరకు శ్రీ భూ సమేత కల్యాణ వేంకటేశ్వరస్వామి వారి రథోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారి రథాన్ని లాగారు. భక్తజన బృందాలు చెక్కభజనలు, కోలాటాలతో స్వామివారిని కీర్తిస్తుండగా, మంగళవాయిద్యాల నడుమ స్వామివారి ఉత్సవం కోలాహలంగా జరిగింది. భక్తులు కర్పూర హారతులు సమర్పించి స్వామివారిని దర్శించుకున్నారు.శ్రీవారి రథాన్ని దర్శించిన వారికి జన్మాదిదుఃఖాలు నశించి, మోక్షం లభిస్తుంది. రథస్థుడైన మాధవుడిని దర్శిస్తే పునర్జన్మ ఉండదని అర్చకులు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆలయ ప్రత్యేక శ్రేణి డెప్యూటీ ఈవో వరలక్ష్మి,ఎస్ఇ మనోహరం, ఇఇ జగన్మోహ్మన్ రెడ్డి, విజివో సదాలక్ష్మీ, ఏఈవో గోపినాథ్, వైఖానస ఆగమ సలహాదారులు మోహన రంగాచార్యులు, సూపరింటెండెంట్ రాజ్‌కుమార్, ఆలయ అర్చకులు బాలాజీ రంగాచార్యులు, టెంపుల్ ఇన్‌స్పెక్టర్లు మునికుమార్, ధన శేఖర్, ఇతర అధికారులు, విశేష సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం16 వ వార్షికోత్సవం..!

ప్రజాభూమి ,చంద్రగిరి:





చంద్రగిరి పరిధిలోని తొండవాడపంచాయతీలో ప్రతిష్టించబడి ఉన్నశ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిపీఠం 16వవార్షికోత్సవం సందర్భంగా మంగళవారం ఉదయం శ్రీ ఉగ్ర ప్రత్యంగిరా కాళిఅమ్మవారికి మరియు శ్రీ ఆంజనేయ స్వామి వారికిసుగంధ ద్రవ్యాలతో అభిషేకం నిర్వహించారు. అమ్మవారికి పట్టు వస్త్రాల కట్టి బంగారం ఆభరణములు,సువాసనలు గొలిపేపుష్పాలతో అలంకరించి, ధూప, దీప, నైవేద్య, కర్పూర హారతులు ఇచ్చి,ప్రాతః కాలార్చననిర్వహించిరి.అనంతరంపూజారి సూరి స్వామి ఆధ్వర్యంలో వేద పండితులు జి.సీతా రామ శర్మ బృందం వారిచేప్రత్యంగిరామూల మంత్రహోమములు ,శరభేశ్వర హోమము నిర్వహించి,లక్ష కుంకుమార్చనప్రారంభించిసాయంత్రం 5 గం"లకులక్ష కుంకుమార్చన పూర్తి చేసారు.అనంతరం ప్రదోషకాల పూజ,నైవేద్యం హారతి ఇచ్చి,పూజారి శివశంకర్ ప్రసాద్ ,వడ్డీ కాసుల రామమూర్తి నాయుడు తీర్థ ప్రసాదాలను పంపిణి చేసారు.ఈ కార్యక్రమానికి ఉభయ దారులుగా ఎం. రవినాయుడు, ధర్మినేని జగదీష్ ప్రసాద్ ,ఎర్రకోటిజయకృష్ణ వ్యవహరించిరి.

# పోరుమామిళ్ల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ నూతన కమిటీ ఎన్నిక

ప్రజాభూమి పోరుమామిళ్ల:




పోరుమామిళ్లలోని సిఐటియు ఆఫీసు నందు సిఐటియు ఆధ్వర్యంలో పోరుమామిళ్ళ ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రిజిస్ట్రేషన్ 018/ 2011 రిజిస్ట్రేషన్ గల ప్రైవేట్ ఎలక్ట్రిషన్లు అధ్యక్ష కార్యదర్శులు నూతనంగా ఎన్నికైనారు అని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్.భైరవ ప్రసాద్ విలేకరుల సమావేశంలో తెలపడం జరిగింది ఈ సందర్భంగా అధ్యక్ష కార్యదర్శులు గాజులపల్లి సూర్యకుమార్ ,ప్రధాన కార్యదర్శి మాహాభూబ్ వళి, సంయుక్తంగా వారు మాట్లాడుతూ ముందుగా ఇక్కడికి వచ్చిన విలేకరుల మిత్రులకి హృదయపూర్వక అభినందనలు మరియు మా మీద నమ్మకం పెట్టుకొని మాకు సీఐటీయు అనుబంధమైన ప్రైవేట్ ఎలక్ట్రిషన్ రిజిస్ట్రేషన్ 018 /2011 యూనియన్ బాధ్యతలు అప్పగించినటువంటి సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు యన్ భైరవ ప్రసాద్ కి అదేవిధంగా సిఐటి జిల్లా కమిటీకి పోరుమామిళ్ల ప్రైవేట్ ఎలక్ట్రిషన్ సోదరులు అందరికీ, మిత్రులకు హృదయపూర్వక నమస్కారాలు తెలుపుతున్నాము ప్రైవేట్ ఎలక్ట్రిషన్లుగా అధ్యక్ష కార్యదర్శులుగా బాధ్యతలు చేపట్టిన మంగళవారం నుంచి పూర్తిగా సమస్యలు పరిష్కారం కొరకు ముందు సాగుతామని వారు సముచితంగా మాట్లాడారు ఎలక్ట్రిషన్ సమస్యల పైన, ప్రమాద బీమా పైన, ప్రభుత్వసంక్షేమ బోర్డు ఏర్పాటు పైన,ముందుగా ఏ సమస్య వచ్చినా ఆ సమస్యల పరిష్కారం వైపు ఉండి పరిష్కరిస్తామని ఈ సందర్భంగా తెలుపుతున్నాము అని వారన్నారు ప్రతి ఎలక్ట్రిషన్లు ప్రభుత్వ బీమా కార్డు కలిగి ఉండాలని, ప్రమాదంతో కూడినటువంటి ఈ వర్కర్లు కుసమస్యను ప్రభుత్వం గుర్తించి కార్మికులకి ప్రభుత్వం తోడ్పడాలని వారన్నారు, ప్రతి ఒక్కరికి తోడై నీడై అన్ని విధాలుగా సహకారంగా వారికి పని చేస్తామని వారన్నారు ఈ ప్రపంచంలో ప్రమాదంతో కూడినటువంటి ఈపనిమీద మనస్ఫూర్తితో పని చేస్తూ ఉన్నటువంటివారుఅనీ, స్వచ్ఛంద సేవలో కూడా భాగస్వామ్యమై ప్రజా సమస్యలు లోభాగమై పనిచేస్తామని వారు అన్నారు ఈ ప్రపంచమంతటా ప్రజలకు వెలుగునిచ్చేవారు ఎలక్ట్రిషన్లు అనీవారు వారు అన్నారుఈ నూతన కమిటీ 25 మందితో ఎన్నిక జరిగిందని వారన్నారు అధ్యక్షులుగా గాజుల పల్లె సూర్యకుమార్ ప్రధాన కార్యదర్శిగా షేక్ మహబూబ్ వలీ ఎన్నిక కావడం జరిగింది

# ఎస్సార్ఐటి కళాశాలలో ప్రాంగణ ఎంపికలలో 19 మందికి ఉద్యోగాలు

ప్రజాభూమి, ప్రొద్దుటూరు



స్థానికసాయి రాజేశ్వరి ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఇంజనీరింగ్ కళాశాలలో మంగళవారం బెంగళూరు కి చెందిన ప్రముఖ కంపెనీ ఆర్మ్ సాఫ్టెక్ ప్రైవేటు లిమిటెడ్ వారు ప్రాసెస్ అసోసియేట్ ఉద్యోగాల కొరకు బి. టెక్ ఫైనలియర్ అన్ని బ్రాంచుల వారికి నిర్వహించిన ప్రాంగణ ఎంపికలలో ఈసిఈ నందు జయ హర్షిత, భార్గవి, గీత, తేజస్విని, భవాని శంకర్ సిఎస్ఈ నందు శ్రీకన్య,లక్ష్మి శ్రావ్య,అది నారాయణ, శివానంద్, దీపిక, నఫిశ, తేజస్విని, సాయి శైలజ, అయేషా, నమ్రత డైసీ, దివ్యశ్రీ, అన్ను, లిఖిత ఈఈఈ నందు హరిత మొత్తం 19 మంది ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ పాండురంగన్ రవి తెలిపారు. ఎంపికైన వారికి ఏడాదికి 2.5 లక్షల వేతనము ఇవ్వబడుతుందని టీ.పి.ఓ సునీల్ తెలిపారు. ఈ సందర్భంగా ఎంపికైన వారిని చైర్మన్ బసిరెడ్డి రాజేశ్వర రెడ్డి, వైస్ చైర్మన్ వీరకుమార్ రెడ్డి, కరస్పాండెంట్ వీరకళ్యాణ్ రెడ్డి, వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.వేంకటేశ్వర రెడ్డి, హెచ్.ఓ.డిలు అభినందించారు.

# అంధులకు అన్నదానం

ప్రజాభూమి, పులివెందుల



పులివెందుల పట్టణం కచేరి రోడ్డు శ్రీ వీరనారాయ ణ అంధుల ఆశ్రమంలో కీర్తిశేషు లు చింతకుంట దస్తగిరి మొదటి వర్ధంతి సందర్భంగా ఆయన జ్ఞాపకార్థం మంగళవారం అన్నదాన కార్యక్రమాన్ని చింతకుంట బీబీ, చింతకుంట బాబు, చింతకుంట కుమార్, చింతకుంట నూర్జహాన్, లు ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మానవుని సేవ యే మాధవుని సేవ అని ప్రతి ఒక్కరూ సహాయం చేయాలి అని తెలిపారు. చింతకుంట దస్తగిరి జ్ఞాపకార్థం ప్రతి సంవత్సరం ఏదో ఒక కార్యక్రమాన్ని నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చింతకుంట కుసుమాన్ బి ఆశ్రమం నిర్వాహకులు అనిమెల రామమోహన్‌గా పాల్గొన్నారు.

# ఏనుగుల తొక్కిసలాటలో భక్తుల మృతి పై దాసరి రవిశంకర్ దిగ్భ్రాంతి

ప్రజాభూమి, వేంపల్లె



అన్నమయ్య జిల్లా గుండాల కోన అటవీ ప్రాంతంలో ఏనుగుల తొక్కిస లాటలో ముగ్గురు భక్తులు మృతి చెందిన సంఘటన బాధాకరమని జనసేన పార్టీ పులివెందుల నియోజకవర్గ సీనియర్ నేత డా దాసరి రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. మృతులకు రూ. 10 లక్షలు, క్షతగాత్రులకు రూ.5 లక్షల చొప్పున సాయానికి అటవీశాఖ అధికారులు, అన్నమయ్య జిల్లా అధికార యంత్రాంగం నుంచి ఆదేశాలు జారీ చేశారని తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అటవీ ప్రాంతంలో ఉన్న ఆలయాలను దర్శించుకొనే భక్తులకు తగిన భద్రత ఏర్పాట్లు చేయాలని సూచించారని తెలిపారు. మృతుల కుటుంబాలను, క్షతగాత్రులను పరామర్శించి భరోసా ఇవ్వాలని ప్రభుత్వ విప్, రైల్వే కోడూరు ఎమ్మెల్యే అరవ శ్రీధర్ దిశ నిర్దేశం చేరారని దాసరి రవిశంకర్ తెలిపారు.

# నిబంధనలకు విరుద్ధంగా నడిచే డయాగ్నస్టిక్స్,స్కానింగ్ సెంటర్ల పై చర్యలు తీసుకోవాలి - డివైఎఫ్ఐ

ప్రజాభూమి, ప్రొద్దుటూరు




పట్టణంలో ప్రభుత్వ నిభందనలకు విరుద్ధంగా నడుస్తున్న డయాగ్నస్టిక్ మరియు స్కానింగ్ సెంటర్ల పై వైద్య ఆరోగ్య శాఖ అధికారులు చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి వీరణాల శివకుమార్ తెలిపారు. మంగళవారం నాడు స్థానిక కార్యాలయం లో విలేఖరుల సమావేశం నిర్వహించారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న సెంటర్ల పై చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళనలు నిర్వహిస్తామని అన్నారు. సమావేశంలో ప్రొద్దుటూరు పట్టణ అధ్యక్ష, కార్యదర్శులు మేరీ కుమార్, విశ్వనాథ్ లు పాల్గొన్నారు.

Printed and Published and owned by A.RAMAMOHANREDDY, Printed at Mohaneeswar Publications, H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. and Published from H.No. 12/3/135, 5TH CROSS, SAINAGAR, ANANTAPURAMU-515001, Andhra Pradesh. Editor : K.PURUSHOTHAMA KUMAR. Cell :9110780469/ 9502116677